
7738

శ్రీ

హరిశ్చంద్రద్విపద

గౌరనమంత్రిప్రణీతము.



వేదము - వేంకటరాయశాస్త్రిచే

సటిప్పణముగా

స్వకీయ

జ్యోతిష్మతీ ముద్రాక్షరశాలలో

ముద్రితము.

1912.

దీనివెల [illegible]

హరిశ్చంద్ర ద్విపద.

ముద్రణాకర్తలు.

ఈ హరిశ్చంద్ర ద్విపదకావ్యమును రచించిన గౌరనమంత్రి సరస వి. ఆయాప్రకరణముల నాయారస ముప్పతిల్లునట్లు హృదయములు రంగునట్లును వ్రాసియున్నాఁడు. ఈ విషయము విమర్శనాచికం గని సమంచితముగా నుండఁదగిన యీప్రకరణమును పఠించినను విశద పడగును. కవి యిందు కొన్నిచోట్ల సంస్కృతభూయిష్ఠముగాను కొన్నిచోట్ల ఆంధ్రభూయిష్ఠముగాను విమర్శనోచితముగాను అమృతధారం బ్రవహింపించినాఁడు. ఇతఁడు వివేకి, లక్షణాభిమాని. ఇతని శైలి మృదు మధురము.

అతిహృద్యమయిన యీరీతిని యీ గ్రంథమందు కొన్ని తావుల గొప్ప పొరఁబాట్లు సంభవించినవి. ఎట్లనఁగా, గ్రంథారంభ ఘట్టంబు నందును ఉపసంహారమందును వసిష్ఠ విశ్వామిత్రులు నీచులవలె జగడ మాడుట, ఆదిలో నరమూర్తులుగాను, అంతములో పక్షిమూర్తులుగాను. ఈదోషమును హిందూమతద్వేషులు మిక్కిలి ప్రాకట్యమునకుం దెచ్చి తమ గ్రంథములందు విస్తరించి మన పెద్దలను తిరస్కరణీయులనుగాను పరిహాసనీయులనుగాను కావించుచున్నారు. ఇందు ఆదియందలి దుష్ట [illegible]ము కథకు ఆవశ్యక మయినందున దానిని అట్లే ముద్రించి, అంత మందలి పక్షియుద్ధభాగము కొన్ని పంక్తులే అగుటచేతను, ప్రక్షిప్తమని

ప్రసిద్ధమై యుండుటంబట్టియు, ముద్రింపక విడిచినాఁడ. పెక్కు భాగము లక్కడక్కడ ప్రక్షిప్తము లని యెన్నఁబడినను నిర్ధారకము మున నగుటచేతను, పలువురు పూర్వముద్రకులు ముద్రించినందునను, నేనును వానిని అన్నిటిని విడువక ముద్రించితిని.

శ్రమపడి యథామతి పాఠనిర్ణయములు చేసికొని మూలమును ముద్రించి ఎల్లవారికి సుబోధ మగునట్లు టిప్పణము చేర్చినాఁడ. లక్షణ సమ్మతములు గాని ప్రయోగములు కొన్ని అక్కడక్కడ కలవు గాని, అందు పెక్కులు కవికే అని నిర్ణయింపవలసి గాక, లేఖకాది ప్రమాదజనిత ములని తగియున్నవి. కొన్ని లేఖకాదుల వలనఁ దగినవి గాక యున్నవి. ఇందు మొదటి వానిని సవరించి మూలములో ముద్రించి, పూర్వపాఠ ములను పాదసూచికలో ప్రదర్శించితిని.

ఈతఁడు లఘ్వలఘు రేఫములకు మైత్రి చేయు టెందని నిశ్చిత ముగా చెప్ప వలను గాక యున్నది. అది లోనికి కాదేశము, ఇత్వసంధి కుపక్షికి ముందు ఈకారంబునకు నాగాగమంబు లేమి, ఇత్యాదుల అనుదుగా కలవు. విశ్వామిత్రి శబ్దమునకు స్వాగ వ్యంజన యతుల రెంటినిం బెట్టినాఁడు. చంద్రమతీ దేవి యని చంద్రమతి శబ్దమున ఈకారాంతముగా పలుమారు ప్రయోగించినాఁడు. ఏనమాది విశేష ములు కలవు.

ఈతని కవనంపు సొంపు చెలి ఈగ్రంథము చదివినచో నగులను సత్యమును స్త్రీలకు పాతివ్రత్యమును మహోముఖల తపస్సుకన్న మహ నీయము లని హృదయమున నాటును.

వేదము. వేంకటరాయశాస్త్రి

విషయసూచిక.

విషయము. | పుట.

విషయము.	పుట.
ఇష్టదేవతాస్తుతి.	1
[illegible]వంశము.	3
[illegible]	4
[illegible] మహేంద్రుండ్ల సంవాదము.	5
అయోధ్యాపురీ వర్ణనము.	6
హరిశ్చంద్ర వర్ణనము.	8
ఇంద్రసభ.	9
దేవేంద్రప్రశ్న.	12
వసిష్ఠమహాముని యుత్తరము.	,,
విశ్వామిత్రుని యాక్షేపము.	13
వసిష్ఠుని సమాధానము.	14
విశ్వామిత్రుని ప్రత్యాక్షేపము.	15
వసిష్ఠుని ప్రతి సమాధానము.	17
విశ్వామిత్రుని ప్రతిన.	18
వసిష్ఠుని శపథము.	,,
విశ్వామిత్రుని శపథము.	20
[illegible]మున హరిశ్చంద్రుని రాజసూయము.	21
విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని ధన మడుగుట.	22
[illegible] ఘాతుక జంతువులు చెప్పతిల్లుట.	24

విషయము.	పుట.
ప్రజలు హరిశ్చంద్రునితో మొఱ యిడుట.	25
హరిశ్చంద్రుఁడు ప్రజలకు అభయ మిచ్చుట.	26
రాత్రివర్ణనము.	27
సూర్యోదయము.	28
వేట.	,,
వసిష్ఠ సందర్శనము.	32
కౌశికుని మాహాత్మ్యము.	33
కౌశికుని యాశ్రమము.	36
హరిశ్చంద్రుని వేడుకలు.	41
మాతంగకన్యలు.	43
మాతంగకన్యలు వీణ వాయించుట.	46
మాతంగులు రాజును వలపింపఁ గడంగుట.	48
రాజు మాతంగులను దండింపఁ గడంగుట.	52
మాతంగుల కొండెములు.	55
కౌశికుఁడు రాజును తర్జించుట.	56
హరిశ్చంద్రుఁడు కౌశికునికి రాజ్యము నిచ్చుట.	69
హరిశ్చంద్రుఁడు రాజ్యభ్రష్టుఁడై తరలుట.	73
కౌశికుఁడు ఇల్లడము తంపుట.	,,
కౌశికుఁడు నక్షత్రకుని తగవు పెట్టుట.	76
కౌశికుఁడు రాజునకు దారిలో నాపదలం గల్పించుట.	78
మాయాముని.	83
రాత్రి.	87
మాయావసిష్ఠుఁడు.	,,
స్వప్నశకునాదులు.	92

విషయము.	పుట.
జేతాళకటము.	94
పిశాచములు.	96
బేతాళుడు.	,,
మహావృష్టి బాధ.	100
సర్పశాభాదిజంతువులు.	102
నానార్థ్యగనము.	104
దావాగ్ని.	,,
చంద్రమతిపాతివ్రత్యముచే దావాగ్ని చల్లారుట	111
చంద్రమతి మహిమను కౌశికుడు వెల్లడించుట.	113
నక్షత్రకుడు చంద్రమతికి దుర్బోధనలు చేయుట.	115
చంద్రమతి నక్షత్రకునికి బుద్ధి చెప్పుట.	117
కాశీప్రవేశము.	121
హరిశ్చంద్రుడు గంగాస్నానము చేయుట.	122
కాశీపురి.	123
కాశీక్షేత్రమహిమ.	124
విశ్వనాథాది దేవతా దర్శనము.	125
నక్షత్రకుడు రొక్కపుచ్చి చేయుట.	128
చంద్రమతి పతితో తన్నమ్మి ఋణము తీర్పుమనుట.	130
హరిశ్చంద్రుడు సతిని అమ్ముటకు తిరుగుట.	135
పురజనులు హరిశ్చంద్రుని వర్ణించుట.	136
పౌరస్త్రీలు చంద్రమతిని వర్ణించుట.	137
రాజు చంద్రమతిని అమ్మఁజూపుట.	139
పౌరవాక్యములు.	140
కాలకౌశికుడు.	143

విషయము.	పుట.
కాలకౌశికుఁడు చంద్రమతిని విలుచుట.	148
నక్షత్రకుఁడు లోహితాస్యుని గుఱించి తగవు తీర్చుట.	158
చంద్రమతి కాలకౌశికునితోఁ బోవుట.	161
కాలకౌశికునికి పెండ్లాముకలహం గలుగు పాట్లు.	168
చంద్రమతి వెలధనమును నక్షత్రకుఁ డపహరించుట.	178
నక్షత్రకుండు హరిశ్చంద్రుని నమ్మఁ జూపుట.	188
వీరబాహుఁడు హరిశ్చంద్రుని వెలకుగాఁ గొనుట.	184
హరిశ్చంద్రుఁడు వీరబాహుం గొలుచుట.	193
హరిశ్చంద్రుఁడు వీరదాసవేషమున వల్లకాటిం గాచుట.	195
చంద్రమతి హంసవాహ అను వేశ్య ఊడిగము సేయుట.	199
కాలకౌశికుఁడు లోహితాస్యుని అటవికి పంపుట.	200
లోహితాస్యుని తక్షకనాగుఁడు కఱచుట.	204
చంద్రమతి సుతుంగూర్చి విలపించుట.	206
కలహకంఠిక చంద్రమతిని ఆక్షేపించుట.	208
చంద్రమతి పోయి తనయునిం గనుట.	221
లోహితాస్యునికి అగ్నిసంస్కారప్రయత్నము.	215
చంద్రమతికడకు వీరదాసు వచ్చుట.	216
చంద్రమతి వీరదాసుల సంవాదము.	218
వీరదాసు హరిశ్చంద్రుఁడని చంద్రమతి యెఱుంగుట	222
చంద్రమతి మాడ పాతికలఁ దేఁ బోవుట.	225
కౌశికుఁడు చోరుని సృజించుట.	226
చోరుఁడు కాశిరాజు శిశువుం జంపి నగలం గొనుట.	,,
చోరుఁడు ఆనగలను చంద్రమతి కిచ్చుట.	227
రాజసుతునిమృతిని దాది రాజునకు తెల్పుట.	,,

విషయము.	పుట
రాజాజ్ఞచే తలారులు దొంగను వెదకుట.	227
దొంగ చంద్రమతిని పట్టి యిచ్చుట.	,,
తలారి చంద్రమతిం గాశిరాజప్రోలం జేర్చుట.	229
కాశిరాజు చంద్రమతికి శిరశ్ఛేదము విధించుట.	230
చంద్రమతిని వధ్యభూమికిం గొనిపోవుట.	231
చంద్రమతిని వధింప వీరదాసుని నియమించుట.	234
విశ్వామిత్రుఁడు ఎద సొచ్చుట,	238
కత్తి చంద్రమతి మెడను పూమాల యగుట.	240
విశ్వనాథాదులు ప్రత్యక్షమగుట.	241
శివాదులు వరము లిచ్చుట.	244
కాశిరాజు హరిశ్చంద్రునికి మరల రాజ్యము నిచ్చుట.	248
హరిశ్చంద్రుఁడు స్వరాజ్య మేఁగుట.	253
ఉపసంహారము.	257



శ్రీ

హరిశ్చంద్ర ద్విపద

పూర్వ భాగము.

ఇష్టదేవతా స్తుతి.

శ్రీగిరిజానాథు శ్రీగిరినాథు
నాగచర్మాంబరు నాగకేయూరు
భాగ్యవత్సులభుఁ బంచబాణాంతకు
వాగీశవినుతు గీర్వాణేశవంద్యు
గంధర్వకిన్నరగాంధర్వలోలుఁ
గంధరశ్యామలకంధరోదారు

గిరిజా=పార్వతియొక్క. శ్రీగిరి=శ్రీశైలముయొక్క. నా అంబరు=ఏనుఁగుతోలు వస్త్రముగాఁగలవానిని. నాగకేయూ హాములు అంగదములుగాఁ గలవానిని. భాగ్యవత్సులభుఁ=భాగ్యవంతులయందు అనుగ్రహము గలవానిని. పంచబాణ=మన్మథుని. వినుతు స్తుతింపఁబడినవానిని. గీర్వాణ ఈశ వంద్యుఁ=దేవతల దొరయగు ఇంద్రునికి వందనీయుని. గాంధర్వ లోలుఁ=సంగీతమునందు వానిని. కంధర=మేఘమువలె- శ్యామల=నలుపయిన- కంధర=మెడచేత- ఉదారుఁ=గొప్పవానిని-త్రాగిన నల్లని కాలకూటము గొన్నందున కంఠము నల్లగ నగుపడును.

రాము సాంఘ్రిక దక్ష దరీన ప్రతాపుఁ
జాను జాంబూనదశైల కోదండుఁ
గామిన్యజలధి నంగాఢను నభవు
శ్రీకా నందన శ్రీకాంతాంభోద   10
మల్లికా కర్ణ్యాని మాలికా ధారుని
మల్లికార్జునదేవు మహితప్రభావు
మహిపాల సేవిత్ము మస్తులు వేల్పుఁ
నాపాలఁ బాప నక్షిక్కఁ [illegible]ంచి;
[illegible] (ప్రహృద్భక్తి స్తుతుల
మెరిగి క్రీడించెడి మహావలేంద్రు.
[illegible] సొంపు గ్రమంగొనిదా మనోజ్ఞ శక్తిఁ
దడిచాక కార్యములు దడచేసినాఁ [illegible];
నాలుగా దేవి సమకట్టెల్ల [illegible]
పూలంబు కలకేఁ, [illegible] మంత్రాల   20
నేలంబు దాకేల, నాదిత్య మకుట
హింగంబు నెడఁ, గల్గు శేషాంబుఁ [illegible] శ్రీ;

అంఘ్రిక = అంఘ్రికాసురునియొక్క. దరీన = [illegible]టయుండ- [illegible]చరుఁ = వ్యాపారము గలవానిని. రాము = సుందరుఁడైన - జాం బూనదశైల = బంగారుకొండయైన మేరువే - కోదండుఁ = విల్లుగాఁ గలవానిని. జలధిఁ = సముద్రుని. అభవుఁ = పుట్టుక లేనివానిని. శ్రీకా [illegible]స్వతి. శ్రీకాంత అంభోద = శ్రీ[illegible]లగు మేఘము. మాలికా = [illegible]-పీనివంటి- ధారుణిఁ = [illegible]గలవానిని. పాప అక్షిఁ = పాప స[illegible]మును. నస్తులఁ = స్తోత్రములచే. కలకేలఁ = కుడిచేతి. [illegible]ంబు = మాదీఫలము. దాకేలఁ = ఎడమచేత. ఆదిత్య మకుటంబుఁ = సూర్యుని కిరీటమందలి వజ్రమణియును. ఎడఁ = [illegible]ము. [illegible]ంబుఁ = [illegible]శ్వరుని.

[illegible] వంశము.

వల్లకీమృదుపాణి నవనీలవేణిఁ
బల్లవారుణపాణిఁ బద్మకల్యాణిఁ
జానుహంసశ్రేణి సైకతశ్రోణి
వారిజాసనురాణి వాణిఁ బ్రార్థించి;
యాకాళిదాసాదులగు మహాకవులఁ
జేకొని యాశ్రితనికికిఁ దలఁచి;
చెలఁగి యుహ్యప్రతిష్ఠుఁడై జగతి
వెలయు హరిశ్చంద్రకథ ప్రఖ్యాదరితఁ
గవితామతల్లి

అను

బదరించి పీనులపంపువు నాఁగ
రచియింతు.—మత్కృతి క్రమ మెట్టి దనిన:—

— [illegible] వంశము. —

సింగన మాధవ క్షితిపాలునకు
మంగళమూర్తికి మంత్రి యై జగతిఁ
బొగడొందు వెన్నన హోతరాజానకుఁ
దగిన తమ్ముఁడు యశోధనుఁ డెల్లమంత్రి
చెట్టుఁ బట్టంగ నోచిన భాగ్యవతికిఁ
జాగ్రాలసూరికి సుందరీమణికి
ఘనుఁడు వల్లభమంత్రి గంగాంబ కోడ
కనిన సోచాంబకు గారాబుసుతుఁడ;
ధరణి నమాత్యరత్నంబు నాఁ బరఁగు
ధారణిమంత్రికిఁ గూర్మి తమ్ముఁడ ఘనుఁడ,

వల్లకీ=వీణియ. పల్లవ అరుణ పాణిక=చిగుళ్లవలె ఎఱ్ఱని చేత గలదానిని. సైకతశ్రోణిక=ఇసుకదిన్నెలవంటి పిఱుఁదులు గలదా[ని] వారిజాసను=బ్రహ్మకు. సురభికి = కామధేనువునకు.

భూతనాయక పాద పూజార్థితుఁడ,
గౌతమగోత్రుండ గౌరనాహ్వయుఁడ.
సకల సాహిత్య లక్షణ విచక్షణుఁడ.
నిరుపమవిఖ్యాతిచేఁ బెంపొందువాఁడ.
శ్రీకారంబుగ విరచింప నేఁ గోరు
నా కథాసూత్రాంత మది యెట్టి దనిన:— 50

— [illegible] —

గాఢతరోదార నఖాంకురముల వాఁడి
దురిత మత్తేభ సందోహంబు నొంచి
పొలుచు సన్ముని సింహములకు వసింప
నెల వైన యాద్రి ప్రతనములోఁ బ్రబలి
యెల్లకాలము నెంచె నెసఁగు మాల
పల్లవంబులు లసత్ప్రసవ మంజరులఁ
బరిపక్వఫలములఁ బారిజాతంపు
మరువున నెంతయు మీఁద మొలవించు
సహకార భూజంబు చల్లని నీడ
సహజన్ము లందఱు సత్ప్రీతి గొలువ 60

భూతనాయక=శివుని యొక్క. అర్థితుఁడన్ = ప్రార్థించువాఁడను. విచక్షణుఁడన్ = పండితుఁడను. నఖ అంకురములన్ = మొలకలవంటి (వాఁడి యైన యనుట) గోళ్లను. దురిత=పాపములనెడి - మత్తేభ = మదపుటేనుఁగుల యొక్క - సందోహంబున్ = సమూహమును. లసత్ ప్రసవ మంజరులన్ = ప్రకాశించుచున్న పూగుత్తులచేతను. పారిజాతంపు మరువునన్ = కల్పవృక్షము వంకమున. సహకారభూజంబు = తియ్య మామిడిచెట్టు. సహజన్ములు = తోఁబుట్టువులు.

అనఘవర్తనుఁ డైన యాధర్మరాజు
మునులసద్గోష్ఠి నిమ్ముల నున్నవేళఁ,

—ధర్మజ మార్కండేయ సంవాదము.—

గుఱువకెంజడలు బాగుగ నెత్తి చుట్టి
మెఱపడిగా భూతి మేయినిండ నలఁది
చారు రుద్రాక్ష భూషణములు దాల్చి
సారంగచర్మంబు జాఱుగాఁ గప్పి
సురుచిరస్ఫటికాక్షసూత్రంబుఁ బూన్చి
సరిదంబుపూరితోజ్జ్వల కమండలువుఁ
గరముల విలసిల్లఁ గణ్వవసిష్ఠాది
వరమునీశ్వరు లిరుగడలఁ గొలువఁ 7
జనుదెంచు దీప్తవైశ్వానరతేజు
ననఘు మార్కండేయుఁ డను మునిచంద్రుఁ
గొడగాంచి; తాను దమ్ములు నెదురేఁగి
ప్రమదముఁ జాఁగిలి మ్రొక్కి, పూజ లొనర్చి,
సమ్మదంబున సుఖాసనమున నునిచి,
యమ్మునీశ్వరు సేమ మంతయు నడిగి,
యుచితసద్గోష్ఠిమై నున్న యావేళ
సుచరిత్రుఁ డగుధర్మసూనుఁ డిట్లనియెఁ:—
'చిన్నటనాఁటఁ బొంపిరివోవుభక్తిఁ
బన్నగకంకణుఁ బరఁగ మెప్పించి 8
మెఱుఁగుఁ గోఱలకోఁడి మృత్యువునోరు
తెఱలక డాకాలఁ దన్ని వట్టించి

అనఘు=పాపరహితుఁడైన. సరిత్=నదియొక్క. వైశ్వానర=అగ్నియొక్క. పొంపిరివోవు=అతిశయించునట్టి. పన్నగ=పాములు.

మునులముత్తాతలై మూఁడులోకముల
వినుతి కెక్కిన తపోవృద్ధులు మీరు.
ముందు మీ రెఱిఁగిన భూతిలాధిపు
లందు రాజ్యంబు నేనాఁడి క్రమ్మఱను
భుజవిక్రమంబున భూచక్రమెల్ల
ప్రజలు సన్నుతి సేయఁ బాలించినట్టి
మనువంశతిలకుని మహీతలాధిపు
ననురాగ మెసఁగఁ జెప్పవలయును.' 90
అని విన్నవించిన యాధర్మపుత్రుఁ
గనుఁగొని పలికె మార్కండేయుఁ డెలమి:—
అనఘాత్మ, నీవు నన్నడిగిన మాట
కొనరు మద్భుతముగా నొకకథ వినుము:—

—అయోధ్యాపుర వర్ణనము.—

'శివుని కొండపలెఁ గాలఁగు జాహ్నవికి
సరకు సేయఁగఁ దగు నరయువు పొంత
ధరణిదేవికి ముఖదర్పణం బనఁగఁ
బరుల కసాధ్యమై పరఁగ నయోధ్య.
చెలువొందు నందునఁ జిగురుమావులును
గలయఁ బెం పెసఁగు చెంగల్వబావులును 100
సోమరిగాలిచే సుడియు తావులును
ప్రేమఁ గాముకులు చరించు తావులును
దనరు ప్రవాళ లతావితానములుఁ
బరిఖాంబు పూరస బహువిలాసములుఁ

జాహ్నవికి = గంగకు. సరకు = సాటి. దర్పణము = అద్దము.
మావు = మామిడిచెట్టు. సోమరి = మందమయిన. తావులు = చోట్లు.

జెన్నుమీఁచిన మంచి చెఱకుఁదోఁటలును
మిన్నులతో రాయు మేటికోటలును
కమనీయవజ్రసంగత కవాటములుఁ
గోమగారు ముత్యాల కొలువుఁగూటములు
రాజితం బగు గృహరాజి మేడలును
భూజనంబులు మెచ్చి పొగడువాడలును 110
వేడుక మది కొదవించు వీదులును
నీడలు దోఁచు మాణిక్యవేదులును
కనకచిత్రిత పతాకా వితానములుఁ
వెనుపొందు మాగధబృంద గానములు
బహువిధ దేవతాప్రాసాదములును
మహనీయ తూర్య సమ్మద † వాదములును;
బహుతత్త్వవిదు లైన బ్రాహ్మణోత్తములుఁ
బురుహూతుఁ బురుడించు భూపసత్తములు
నలకాధిపతికి జోడైన వర్తకులు
నలఘు నృత్యప్రౌఢి నలరు నర్తకులు; 120
మందారములు వోలు మను మహీజములు;
నెందుఁ బోఁ దలఁచిన నేఁగను నేరు
లవిరళ మదగంధు లగు వారణములుఁ
బ్రవిమల రత్న దర్పణ తోరణములుఁ

వీదులు=వీథులు. రాజితంబు=ప్రకాశించుచున్నది. మాగధ-వంశాగలిని పొగడువారియొక్క. తూర్య = వాద్యములు. పురుహూతుఁ=ఇంద్రుని. పురుడించు = పోలునట్టి. అలకాధిపతికి = కుబేరునికి. మందారములు = కల్పవృక్షములు. వారణములు = ఏనుఁగులు. దర్పణ=అద్దములుగల. తోరణములు=గృహద్వారములు.

రవళించి దాఁటు సాంబ్రాణి తేజీలుఁ
దివిరి కే లెత్తినఁ ద్రిప్పు గోదులును
పగఱ తూపుల గంట్ల బలు గాయ లోపలఁ
దగు ధూపనము లైన దంతవాయకులుఁ;
బిగువ మత్తేభముల్ దెమలించి తుండ
ముగలించి పైకొను నాఁడు మాస్టీలు; 130
సరుముగా కౌరును హయముఁ బల్లమును
దురమున వేటాటు తునియలు గాఁగ
వడిగొని యడిదాన వైచి కందానఁ
దుముదుము రౌతులుఁ; గత్తి ఝాంకెనఁ బొడిచి
పోటుగంట్లైన గూటి పోవు సద్భటులుఁ;
దాటించి కరి నైనఁ దఱుము వాఱ్లులును;

—హరిశ్చంద్ర వర్ణనము.—

గలుగ సప్తాంగ మేలు కమనీయమూర్తి
యలరు హరిశ్చంద్రుఁ డను చక్రవర్తి
పరఁగ నీయుగములు పదునాల్గు వరుస
జరుగునంతకు భువి నంతయు నేలె; 140
హరి హర బ్రహ్మాదు లచ్చెరు వొంద
జరిపె సన్నుతి కెక్క సత్యవ్రతంబు;

రవళించి=ధ్వనించి-సకిలించి. సాంబ్రాణి తేజీలు=ఉత్తమము లైన గుఱ్ఱములు. తూపుల=బాణముల - గంట్ల = గాయములయొక్క. తెమలించి = పట్టిలాగి. మాస్టీలుఁ=శూరులును. పల్లమును = జీనును. వేటు=కత్తియొక్క దెబ్బకు. అడిదానన్ = కత్తితో. కందానన్=తమ గుఱ్ఱపుమూఁపుమీఁద. ఝాంకెనన్=వంకరయూఁగుఁగల యీఁటెతో. గండమె=రం[illegible]దములలోనే. దాటించి = దాఁటి. [illegible] — [illegible].

నోజతో సమరముఖ్యులు పంపు సేయ
రాజసూయమహాధ్వరం బొనరించె;
వాజులఁ దన కెదు రై పేర్చుకనుల
వాజుల సుభటుల వడిఁ దునుమాడి
రాజుల నుదయమార్తాండ ప్రచండ
తేజులఁ బఱపి మట్టించి కష్టంబు
లేర్పడఁ గైకొని యెల్లదీవులను
దర్పించి నిజయశస్తంభముల్ నిలిపి 150
యన్నిక కెక్కె నీరేడులోకముల
వెన్నెలగతిఁ గీర్తి వెలిఁగించె. నట్టి
భానుకులాధిపుఁ బట్టపుదేవి
మానినీమణి చంద్రమతి యను లేమ.
కోర్కులు నిండించు కూరిమితనయుఁ
డర్కతేజుండు లోహితాస్యుఁ డన్వాఁడు.
వార్తకెక్కిన మంత్రివరులలో నెల్లఁ
గీర్తింపఁ దగు సత్యకీర్తి ప్రధాని.
యిట్టి ప్రతాపంబు నిట్టి వైభవము
నిట్టి భాగ్యమున బెం పెసఁగు నా రాజు 160
తల్లియుఁ దండ్రియు దాన యై ప్రజల
నెల్లఁ బ్రేమమున నిల యేలుచు నుండె.

—ఇంద్రసభ.—

భాను కోటి ప్రభా భాసురం బైన
యానాకలోకము నం దొక్కనాఁడు

ఓజ=వరుస. పంపు=(హవిర్భాగముల) పంపకము. ఆజులఁ=పోరులందు. మార్తాండ=సూర్యునివంటి. భాను=సూర్యు. ఈరేడు=పదునాలుగు. లేమ=స్త్రీ. అర్క=సూర్యునివంటి. పోషించుచు. నాక=[illegible]

పరమసమ్మదమునఁ బాకశాసనుఁడు
హరిచందనము మేన నలఁదిన నలఁది
సరి లేని రత్నభూషణములు దాల్చి
సరస మందారపుష్పంబులు ముడిచి
పొసఁగ దివ్యాంబరంబులు లీలఁ గట్టి
యనుపమానశృంగారమై యొప్పెఁ దీవి;— 17
తెరతెర మను నైఁడి తెలుపులు, మించు
నెలఁకాల తిన్నెలు, నీడలు వోఁము
నీలాలకంబాలు, నిర్మలస్ఫటిక
సాలభంజికలు, బచ్చలగవాక్షములుఁ,
బగడంపువాసాలుఁ, బద్మరాగముల
మొగడులు, వైడూర్యముల మందిరములు,
కలితశశికాంత చంద్రశాలలును,
వెలఁది ముత్యంబుల వెలయు వాకిళులు,
నవ పుష్యరాగ రత్నముల కుడ్యములుఁ,
ప్రవిమల వజ్రసోపాన మార్గములుఁ, 180
గలిగి, నానాపుష్ప గంధబంధురముఁ
బాలు పొందగు యవనికాభోగ భాసురముఁ
గర్పూర చందన కాశ్మీర మిళిత
దర్ప సారంబు సిక్త ప్రదేశంబు

పాకశాసనుఁడు = ఇంద్రుఁడు. నెలఁకాల = చంద్రకాంతశిలల. గవాక్షులు = కిటికీలు. సాలభంజికలు = బొమ్మలు. మొగడులు = ఇంటి నడికొప్పులు. శశి = చంద్ర. చంద్రశాలలును = పయిమేడలును. వెలఁది = నిర్మలమైన. బంధురము = దట్టమైనది. యవనికా = తెరలయొక్క. ఆభోగ = విరివిచే. కాశ్మీర = కుంకుమముతోన. దర్ప = కస్తూరిచేత.

నై, దిశావలిఁ బర్వ నతులితప్రభల
దేదీప్యమాన మై తిరముగా మెఱయు
నిరుపమ నిజ సభానిలయంబునందుఁ
బాగగు చింతామణిభద్రపీఠమునఁ
దనర నాసీనుఁ డై; - తగఁ బ్రియం బెసఁగ
సకల కృతాంతాదు లైన దిక్పతులుఁ 190
గిన్నర గంధర్వ కింపురుష యక్ష
పన్నగ సన్ముని ప్రకరముల్ గొలువ,
రవలి కింకిణీగణముల రవము చెలంగ
*సరస సప్తస్వర సంబాముల్ చెలఁగ,
నారద [illegible]
కారి మై తుంబురుగాన మింపెసఁగ,
వివిధ రంభాది నృత్యవిభ్రమగతులు
కనుఁగొన్నజనులకు వినోదంబు నెఱపఁ,
పారిజాతానోకహప్రసవమంజుల
సౌరభంబులు వెదచల్లుచుఁ బొలయు 200
బాలానిలంబుచేఁ బలుమాఱుఁ గదలు
నీలాలకంబులు నెఱిసి నటింప,
సకల విద్యాధర సన్నుతు లెసఁగ
నతులితం బైన మహావైభవమున
సురగణంగఁ గొలువున నుండి సన్మునుల
కనియెఁ బ్రసంగోక్తి నప్పు డొక్కమాట:—

దిశావలిక్ = దిక్కులసమూహము. అతులిత ప్రభలక్ = సాటి లేనికాంతులచే. సవరక్ = ఎక్కుఁగా. రవిత = శబ్దింపఁబడిన. సౌరభంబులు పరిమళములు. అనిలము = గాలి. అలకంబులు = కురులు.

* 'సరస' అను పాఠాంతరము [illegible].

—దేవేంద్రప్రశ్న.—

'మూఁడు లోకంబుల మునుమిడి మీఱు
మేదిని బుట్టి రాజులు మఱి లేరు,
వారక మును చన్నవారిలో నున్న
వారిలోఁ బుట్టెడివారిలోపలను 21
బలికి బొంకని మహీపాలుండుఁ గలఁడె?
తలపోసి చెప్పుఁ డిందఱు నట్టివాని.'
అని యిట్లు దేవేంద్రుఁ డాడినమాట
వినియును దివిజులు విస్మయం బంది
స్వకముఁ డూరక యుండె, నాఙ్గిరసుండు
నవ్వుకొన్నైను, నిల్లు నవురెఁ గశ్యపుఁడు,
వామదేవుఁడు నేల వ్రాసె, మరీచి
సోమరి గ్రొవ్వు నీఁడు సూచుచు నుండె,
గౌతముఁ డత్రికి గను సైఁగఁ జేసె, నతఁడు
గౌతమునివైపు నవ్వు గావించె,
వారిఁ డగస్త్యుని నల్లన సోఁకె,
వారిఁకు జమదగ్ని వడిపై హస్తమున.

—వసిష్ఠమహర్షి ప్రత్యుత్తరము—

నీవిధ నుత్తరం బీక కౌండిన్యుల
నీవు నీ వని చూపి నిఖిల సన్మునులు
గుజగుజలాడఁ; గన్గొని పక్కవారి
గజిబిజిఁ జేయుత్తి కలయ వారించి
నిరుపమవిజ్ఞాననిధి వసిష్ఠుండు
పురుహూతుతోడ నద్భుతము గాఁ బలికె:—

మును మిడి=ముందు పెట్టి. నవ్వుకొన్నైను=ఏమి తోఁపక ఉండె

విశ్వామిత్రుని యాక్షేపము.

'వినుము సురేంద్ర యీ విశ్వంబునందు
వినుతికెక్కిన మహావిక్రమోన్నతుఁడు
తనరు షోడశమహాదానవినోది
వినయభూషణుఁడు వివేకసంపన్నుఁ
డతులసత్కీర్తి మహాభాగ్యశాలి
వితత ధనుర్వేద విద్యాధికుండు
కరుణాపయోనిధి గాంభీర్యఘనుఁడు
దురితదూరుఁడు బుధస్తోత్రపాత్రుండు
సర్వశాస్త్రార్థ విచార కోవిదుఁడు
గర్విత రిపుగజ కంఠీరవుండు
వసుధ నాఖ్యాత చక్రవర్తులలోనఁ
దర మిడి మున్నెన్నఁదగు చక్రవర్తి
నిత్యప్రసన్నుండు నీతిపాలకుఁడు
సత్యసంధుండు త్రిశంకునందనుఁడు
నిరుపమ విజ్ఞాననిధి భానువంశ
శరధిచంద్రుఁడు హరిశ్చంద్రుఁ డెవ్వాఁడా.
వాఁడిమి మదిఁ దలపోసి చూచినను
వాఁడె పో బొంకనివాఁడు దేవేంద్ర.'

—విశ్వామిత్రుని యాక్షేపము.—

అనిన విశ్వామిత్రుఁ డంబుదధ్వనికిఁ
గనలి సింహము మాఱు గర్జించునట్లు

వినోది = క్రీడించువాఁడు. అతులసత్కీర్తి = సాటిలేని యశస్సు గలవాఁడు. రిపుగజ = శత్రువులనెడి యేనుఁగులకు - కంఠీరవ = సింహమైనవాఁడు. తరము ఇడి = తారతమ్య మేర్పఱచి. శరధి = సముద్రమునకు. అంబుద = మేఘము. కనలి = కోపించి.

లా వసిష్ఠునిఁ గోప మడర వీక్షించి
'యీవిధంబున మృషలేల వాక్రువ్వ! 250
నోజ దధ్యాజ్య శాల్యోదన మాంస
భోజనంబులు పరిపూర్తిగా మెసఁగి
మస్తులై వర్తిల్లు మానవేశ్వరులు
నస్తిగాఁ బొంకుట సత్య మెయ్యెడను.
జనపతు లే యాము సత్యమే యాము!
వినఁ గూడ దీమాట వినువుము చాలు.
నేడ హరిశ్చంద్రుఁ డెక్కడి సత్య!
మేడ సమ్మతి దిది? యినవంశజాలపు
హితవు పురాతన పురోహితుఁడవు గానఁ
శతముఖంబుల కేఁగి సమ్మతిఁ జేయు. 260
దక్షమతిం దింద్రున కైనఁ గానిమ్ము.
నక్షవారి కీమాట సమ్మతి గాదు.
రోషము వినఁగ నీ దుర్వాక్యములు విని,
రోషించి పలికె నరుంధతీవిభుఁడు:—

—వ సి ష్ఠ ని స మా ధా న ము.—

'అంతు గా నాఁబోతు అంత వేసినను
గంతులు దుప్పట్లే కంఠీరవంబు!
కల్లజంజాటంబు గాక, యిచటఁ
జెల్లదు మున్ను, వసిష్ఠుఁ డుండంగ.
నురగకంకణుతోడ నారజోగులను
కూడి చేసి యున్నిన చందాన నీవు 270

మృషలు=కల్లలు, ఓజ=కేముఁగా, దధి=పెరుఁగు -ఆజ్యము - శాల్యోదన=వరిబియ్యపుటన్నము. ఇన = సూర్య. కల్లజంజాటము = కట్టియాడంబరము. ఉరగ=సర్ప.

విశ్వామిత్రుని ప్రత్యుత్తరము.

నవులసత్యవ్రతుం డగుహరిశ్చంద్రు
సమముగా నృపవిశాదముల లెక్కింతువు!
నామహారాజేంద్రు నఖకాలిప్రాలు
భూమిపాలుర ఫాలముల నైనఁ గలదె!
సర్వనిగాఁ జూచి తినకరేశ్వరునిఁ,
ప్రావ్వి నూషించెదు కొలువు మధ్యమున?
నాపార్శ్వభాగము నిట్లాడిన నీకు
నాసి వచ్చెను వాని నన్నె యుడిగెనో?
యట్టి సత్యవ్రతు నారాజచంద్రు
నట్టి తేజోధను నా హరిశ్చంద్రుఁ 28
దిక్కి పల్లాటు నిందించెద వేని,
నీవుఁ డెలింగాదుఁ జూమా! చెప్పెడి దేమి?'
యనిన, విశ్వామిత్రు డలుక రెట్టించి
మనమునఁ జెనఁగొన మతిరాయ నిట్లనియె:—

—విశ్వామిత్రుని ప్రత్యుత్తరము.—

'వలదు వసిష్ఠ, యీ వట్టిజగ్గరల
కలుగునే లోకమఁ వల్మని కీర్తి?
దండడి ఓకోని తగరు దాఁకినను
కొండల మందునే కులపర్వతంబు?
సాలయక నినుఁ బుత్రి కోకాల్చి ముంచి
మలయాంగఁ జేయుట మఱచినే నేఁటి? 29
కొకరాజకీటంబు నొకదుర్గదాంగ
నొకని నాముందట నొకకొండఁ జేసి

కొలువు=సభ. జగ్గరలకున్=బెదరింపులకు. దండడిన్=బొమ్మగా తగరు=పొట్టేలు. కొండలము=కలఁత. సాలయక=వెనుదివియక. అబ్ధిన్=సముద్రమునందు. మలయాంగన్=తపించునట్లు.

పూని నీ వతనిపైఁ బూఁచుని పూఁత
లేనిసత్యంబు గల్పించి యెక్కించి
నలి రేఁగి వాని గుణంబులు గాఁగ
కలవి లేనివి కొన్ని కాఱులు సెప్పి,
యందంద నామది కతిచలం బెసఁగ
గంది చందమునఁ గైవారంబు సేసి
దంట మాటలు గొన్ని తడవాటు వన్ని
వెంటక నోరార్చి వెల్వఁ జూచెదవు. 300
అక్కజంబుగ సృష్టి నాపోశనముగఁ
గ్రుక్కగొన్నట్టి యాకుంభజుఁ డుండఁ,
జన్నగభమున శేష్వడ నఱకాలఁ
గన్ను చూపినయట్టి గౌతముఁ డుండ,
నలినవాభుని జగన్నాథు ముకుందు
నలిగి తన్నినయట్టి యాభృగుఁ డుండ,
సృష్టించి బ్రహ్మాదిదేవత లెఱుఁగ
సృష్టికిఁ బ్రతిసృష్టిఁ జేసినయట్టి
యే నుండఁ, దక్కిన యీమును లుండఁ,
బూని నీ వెంతయుఁ బ్రోడయుఁ బోలె 310
నాకేశుతోడ మున్నాడి పల్కితివి.
మాకంటె నొక తపోమహిమాధికుఁడె?
నర సురాసుర యక్ష నాగ గంధర్వ
వరులందు మఱియు దివ్యాలయందుఁ

కాఱులు = ప్రల్లదములు. అతి చలంబు = ఎక్కువమత్సరము. కైవారము = స్తోత్రము. దంట = నేర్పు. తడవాటు = అడ్డము. నోరు ఆర్చి = బూకరించి. అక్కజంబు = ఆశ్చర్యము. కుంభజుఁడు =

పొంకనివారలఁ బొడ గాన మేము,
శంకరువాన! ముజ్జగములయందు.

—వసిష్ఠుని ప్రతిసమాధానము.—

ననిన వసిష్ఠుఁ డి ట్లనియె నాతనికిః—
'జనదు గా కాత్మప్రశంసఁ గావింప,
నంభోరుహాక్షుండు, హరుఁడును, గమల
సంభవుండును, దగు సాక్షులు గాఁగఁ 320
బరఁగంగ మన తపో బలముల కొలఁదిఁ
బరమేష్ఠి నిర్ణయింపఁడె మొట్టమొదలఁ?
దడవినమాటకుఁ దగిన యుత్తరము
నుడువక ప్రాజ్ఞుండు మూఁ గెట్లుకొనునె?
యల రెండువేలజిహ్వలవాని కైనఁ,
గొలఁదె హరిశ్చంద్రు గుణములు వొగడఁ,
దను వెల్ల సత్యంబు, తలఁ పెల్లఁ గరుణ,
పను లెల్ల ధర్మంబు, పలు కెల్లఁ బ్రియము,
పొందు నాలుకకుఁ గేర్పాటు కానివావి.
యింక నిన్నియుఁ జెప్ప నేమి కారణము? 380
వారిజగర్భునిబ్రాఁత దప్పినను,
వారిజాప్తుఁడు తూర్పువంకఁ గ్రుంకినను,
మేరువు గ్రుంగిన, మిన్ను వ్రాలినను,
ధారుణీచక్రంబు తలక్రిందు పడిన,
వారిధు లింకిన, వజ్రాయుధంబు
ధార దప్పిన, మాట దప్పఁ డారాజు.'

అంభోరుహాక్షుఁడు=విష్ణుఁడు. ప్రశంస=స్తుతి. పరమేష్ఠి=బ్రహ్మ. నుడువక=చెప్పక. వారిజగర్భుని=బ్రహ్మయొక్క. వారిజాప్తుఁడు=కమలమిత్త్రుఁ డైన సూర్యుఁడు. వారిధులు=సముద్రములు.

నావుడు; నమ్ముని నాథునిశ్చయము
భావించి క్రమ్మఱం బలికెఁ గౌశికుఁడు:—

—విశ్వామిత్రుని పూనిక.—

'మేలు నీమాటలు మెచ్చితి నందఱును!
జాలుఁ, బురే! రిత్త సంవాద మేల? 340
విన్న మాటల మాకు విశ్వాస మొదవ
దన్న రేంద్రుని సత్య మరసినఁ గాని.
యేయుపాయముల నే నిటమీఁద వాని
మాయలఁ గుదియించి మాటల నొంచి
యెల్ల మంత గలంచి యూఁదమట్టుగను
గల్ల లాడించినఁ గలదె పన్నిదము?
నిక్కమింతకుఁ జాలి నిలిచెన నేను
ఒక్కఁగా మున్నె విచా[illegible] మే [illegible]నఁ
గలదేని వానికిఁ గఱపు నీ పూన్కి
తెలయఁ దిరంబు గావించి రమ్ము' ననఁ;— 350
జెఱునవ్వు నవ్వి వసిష్ఠుఁ డాగ్రహము
మెఱయఁ గౌశికసంయమికి నిట్టు లనియె:—

—వసిష్ఠుని శపథము.—

'సన్నుతం బగునట్టి సత్యవ్రతంబు
వెన్నతో విడిన దా విభునకు మున్నె.
కఱపెడి దేమి? యక్కమలాప్తకులుని
తెలఁ గాఱుంగక పూని దేవేంద్రుతోడ
నతిముతి వేమించ వాదంగ నేమి?
చిఱుతవై యుఁక నిన్ని చెప్ప నేమిటికి?

బురే = బళి. ఊఁదమట్టుగన్ = నిశ్శేషముగా. కఱపి = నేర్పి.
అతిముతిన్ = సంభ్రమముతో.

నీ వొకండవె కావు నీవంటి మునులు
వేవురు గూడి వేవేలచందముల 360
మాయలు వన్నిన, మరులు గొల్పినను,
బాయని యిడుములపాలు సేసినను,
జనసుతుం డగు హరిశ్చంద్రభూవిభుఁడు
మనసున వాక్కున మఱి చేఁతలందుఁ
గలలోన నైనను గలవరింతలను
నలఁకువ వచ్చిన నవ్వుల కైనఁ,
గులసతిఁ బాసినఁ, గొడుకు పోయినను,
దలమీఁద వచ్చినఁ, దాలిమి జాఱి
మఱచి తా నాడినమాట బొంకినను,
మఱి నీవు నవ్య బ్రాహ్మ్యమునకుఁ గోఁగి, 370
తపమును వేద శాస్త్రములును మఱచి,
యుపవీతసూత్రంబు లాగిఁ బుచ్చి వైచి,
జపమును సంధ్యాదిసత్క్రియ లుడిగి,
వపన మై, యధ్యాత్మవాసన మాని,
విపులవల్కలములు విడిచి, నెన్నుదుట
నపవిత్ర మైనట్టి యంకంబుఁ దాల్చి,
ఘనగార్దభము నెక్కి, కష్టమానవుని
పురుకలో మద్యంబుఁ బోసి త్రాగుమను,
జను లెల్ల నేవగించఁగఁ, దల వాంచి
కొని, దక్షిణాభిముఖుండ వై చనుడు.' 380

మరులు = వలపు. నలఁకువ = రోగము. బ్రాహ్మ్యమునకుఁ = బ్రాహ్మణత్వమునకు. ఉపవీత సూత్రంబులు = జందెములు. సంధ్యా = సంధ్యావందనము. ఒగిఁ = క్రమముగా. వపనము = క్షౌరము. కష్ట = పాప. ఏవగించఁగఁ = రోఁతపడునట్లుగా.

అని వసిష్ఠుఁడు పల్కు నతుల ప్రతిజ్ఞ
విని కౌశికుఁడు క్రోధ వివశుఁడై పలికె:—

—విశ్వామిత్రుని గర్వము.—

'అనిమిషవల్లభుఁ డాదిగా సురలు
మునివరు లింక నాపూనిక వినుఁడు.—
సాధించి యీ హరిశ్చంద్రభూవిభుని
క్రోధకాళికి బారిగొలితుగాఁ జేసి,
పలుకుపంతము చెల్లుబడి గాఁగ నతనిఁ
వలపట్టి బొంకింపఁ జాలక యున్న,
సిద్ధ చారణ ముని సేవితం బైన
సిద్ధాశ్రమంబున శివుని నేఁ గూర్చి 39
గాలి యాహారంబు గాఁ గ్రోలి యొక్క
కా లూఁది యూర్ధ్వముఖంబుగా నిలిచి
రెండుచేతుల నెత్తి రెప్పలు విచ్చి
చండాంశుపై దృష్టి చక్కఁగా నిలిపి
యున్నంగ నెక్కు వేలేండ్లు తపంబు
మున్ను చేసినయట్టి పుణ్యంబులోన
సగ మిచ్చి, భువన ప్రశస్తంబు గాఁగ
యుగములు నాలుగు నొగిఁ బదునాల్గు
వరుసలు వర్తింప వసుధ నేలింతు.
మఱి చతుర్దశమహామన్వంతరమున 400
నింద్రుని సరిగద్దె నీ స్వర్గమందుఁ
చంద్రతారావళి సాక్షిగా మనుతు.'

అనిమిషవల్లభుఁడు = దేవేంద్రుఁడు. క్రోధ కాళికిఁ=కోపము అనెడి కాళికాదేవికి. బారిగొలితు=బలికొఱకైనగొఱ్ఱె. వలపట్టి=వలఁబహించి. చండాంశు=సూర్యుని. భువన=లోకములందు.

వని భయంకరముగా, నమ్మహామునులు
చెనఁటిప్రతిజ్ఞలు సేసిన బెదరి
పన్నగేంద్రుని వేయి. పడగలుఁ గ్రుంగ,
మిన్ను బిట్టదర, నిమ్మేదిని దిరిగ,
జలధులు గలఁగ, నక్షత్రముల్ రాలఁ,
గులగిరు లగలె, దిక్కులు ప్రక్క లయ్యెఁ,
బెల్లుగాఁ గావిరి పెరసి యద్దంపు
బిల్లపోలిక రవి బింబంబు దోఁచె, 410
గుండె జల్లనఁ జేతి కులిశంబు వైచి
పండెఁ బొమ్మని దేవపతి కొల్వు విచ్చె,
జొన్ను రేఁచినరీతి సుర లెల్ల బెదరి
కన్న వారేఁగిరి కన్నత్రోవలకు,
మదరి తాపసు లెల్ల నొండొరుఁ గడవఁ
'బద పదం డిదె మహాప్రళయంబు వచ్చెఁ!
జిటిమి వసిష్ఠ కౌశికుల కోపాగ్ని
లుఱక లోకంబు లాహుతి గాను.' ననుచు
జడలు వీడఁగఁ గౌశాసములు విదిల్చి
మడిచి చంకల నిడి, మఱలి చూచుచును 420
జనిరి దిగ్గన నిజాశ్రమములఁ. గట్టు
చనిరి వసిష్ఠ విశ్వామిత్రు. లంతఁ

—.వసంతమున హరిశ్చంద్రుని రాజసూయము.—

దొలఁగ హిమంబు, చంద్రుఁడు పొఱుఁ దక్కి
వెలిఁగఁ, దియ్యనివిల్లు వాస నెక్కువెట్టి

బిట్టు=మిక్కిలి. మేదిని=భూమి. అగలెన్=పగిలెను. కావిరి=నలుపు. పెరసి=వ్యాపించి. రవి=సూర్య. కులిశంబు=వజ్రాయుధము. జొన్ను=తేనెపట్టును. చిటిమి=చెలరేఁగి. కౌశాసములు=అజినములు.

మెలఁగెఁ గంతుఁడు, మబ్బు విరుల నల్లడలఁ
జెలరేఁగి కోయిలల్ చెలఁగె, జుమ్మనుచు
మ్రోగెఁ దుమ్మెదలు, గుంపులు గట్టి ఝంఝు
చేసె రాచిలుకలు, చెలు వగ్గలముగఁ
గ్రాలె జక్కవలు, చెంగల్వదీర్ఘికల
వ్రాలె నంచలు, ముద్దుగ గ్రొత్తననలు 480
తోఁచెఁ, బొన్నలఁ దఱితోఁ, నట మున్న
పూచె మోదుఁగువృక్షములు, విఱ్ఱీఁగఁ
గాచెఁ జూతంబులు, కమ్మనై మలసి
వీచె సోమరిగాలి, విరహులు బెదరఁ.
కాలము నమ్మధుమాసమున నొక్క క్రతువు
వెలయ హరిశ్చంద్రవిభుఁ డొనరించి,
భూరి దక్షిణవార్తి బోసన మ్రోయఁ
గ్రూరచిత్తుఁడు కౌశికుఁడు విని యీర్ష్య,
‘ కలిగెఁ బో సందు నా కడఁగిన పనికి, !
కలుషు సత్యవ్రతుఁ డగు హరిశ్చంద్రుఁ 440
దలము దప్పిన యట్టి ధనరాశి వేఁడి,
కలఁచి శోధించెదఁ గాక' ని పోయి

—విశ్వామిత్రుండు హరిశ్చంద్రుని ధన మడుగుట.—

మేదినీవిభుఁ గాంచి, మేల్మి యతుతలు
వేదమంత్రముల దీవించి యిచ్చుటయు,

కంతుఁడు = మన్మథుఁడు. ఝంఝు = కలకలధ్వని. అగ్గలముగఁ = మిక్కుటముగా. దీర్ఘికలఁ = నడబావులయందు. ననలు = పూవులు. తఱితోఁ = కాలమున. క్రతువు = యజ్ఞము. తలము తప్పిన =

నమ్మునిచంద్రున కర్ఘ్యపాద్యమ్ము
లిమ్ములఁ గావించి, యిలఁ జాఁగి మ్రొక్కి,
'ఘనతపోవైభవ, గాధేయ, నీవు
ననుఁ బ్రీతి మన్నించి, నాయాగమునకు
శ్రీ విలసిల్ల వేంచేసితి గాన
భావింప నీయాగఫల మిచ్చె నాకుఁ. 450
పంపు మేపని కైనఁ బరఁగఁ గావింతు,
నింపార మీకు నభీష్ట మెయ్యదియొ?'
అనిన, విశ్వామిత్రుఁ డా రాజుఁ జూచి—
'జనభర్త, నీ కసాధ్యంబు లే పనులు?
కల్పవృక్షము కాయక్రియ మగ్గినట్లు
లల్పదానం బొకం డడుగ వచ్చితిని.
అది చెప్పెదను విను, మధ్వరం బిపుడు
నిరతంబుగాఁ జేయ జేసెక పుణ్యుఁ.
బలిమిఁ డేనుఁగు నెక్కి పాదవు గా నిక్కి
నాకాశ మెగసి పో వైచిన పాదవు 460
ధనము రాశిగఁ బోసి దాన మిచ్చినను
జననాథ కొదవ లేక సాగి, నాయజ్ఞ
మ' నినఁ, 'గృతార్థుండ నైతి, నీయిష్ట
ధనమిత్తుఁ గొ మ్మ' న్నఁ, దల యూఁచి యప్పు
డాముపు దప్పినయట్ల యురగంబ పోలెఁ
దడయక వచ్చిన తనపూన్కిఁ దప్పి
'మనుకేశతిలక, నీమన సొత్తి మాడ
కిన విస్మయంబుగా వేఁడితిఁ గాక,

ఇమ్ములఁ = చక్కఁగా.

నీవంటి పుణ్యకర్తృనిధి మాకుఁ గలుగ,
నేవేళ ఘనదాసు లేమిటఁ గాదుర? 470
యింకె మా కులస్త్రం బిచ్చిన, నీవు
శంకించు వాన, త్రిశంకుని గూన.
పోయి వచ్చెద. నింక భూపాలచంద్ర,
యాయురారోగ్యంబు లయ్యెడి నీకు.'
ననుచుఁ గా లూఁదక యప్పోటు వాసి
చనియె నమ్ముని నిజాశ్రమమున. కంత
నాహరిశ్చంద్రుండు నంతరంగమున
నూహించి, 'యిటువీఁడ నొప్పమి వృత్తి.
తెనఁ బాముఁ జంపి పై వేసినరీతి,
ముసలక పోయె, నమ్మలఁకల తపసి. 480
యాఁప నెవ్వరితరి? మమ్మహామహుఁడు
శాపించె నేని ముజ్జగములుఁ గాలుఁ.
బోయినఁ గడంబ పోవ నీ. మ్మనము
నాయతశక్తి రాజ్యము సేయువాఁడ.'

—వింత ఘాతుక జంతువులు ఉప్పతిల్లుట.—

నట నంత నొక యుపాయంబు చింతించి,
కుటిలవిచారదక్షుఁడు గాధిసుతుఁడు,
చిత్రవర్ణంబులు చిత్రరూపములు
చిత్రలంఘనములు చిత్రసత్త్వములు
గల మహామృగముల ఘనపక్షితతుల
బలువడిఁ బుట్టించి, పంచిన, నవియు 490

మలఁకల=కపటపు నడతల. కుటిల = కపట. గాధిసుతుఁడు = విశ్వామిత్రుఁడు. లంఘనములు = దాఁటులు. సత్త్వములు = దేహబలములు. బలువడిన్ = అతివేగముగా.

ప్రజలు హాహాకారములు [illegible] నాశము ననుట.

కొండ కొండంత గుమ్ము [illegible]
పండిన చేలన్ని [illegible]
కొమ్ములఁ గట్టులఁ గ్రుచ్చి [illegible]
చిప్ప తటాకముల్ చెడ నవియించి,
నేటికాల్వల మిట్టమోసగా గ్రక్కి,
కోటల బీటలు [illegible]
మహిమునఁ గ్రేల దిగి మందలఁ బాడి
మొదవులఁ దిని, వృషముల బెట్టు నెతచి,
పల్లెల మనుజులఁ బట్టి చెండాడె.—
హల్లకల్లోలమై యఖిలధరాజనము 500
లవిరి మాయము వచ్చి యా హరిశ్చంద్రుఁ
జూచి గాంచి, యాచించి ఘోషఁ జాఁగి మ్రొక్కి,

—ప్రజలు హరిశ్చంద్రునికి మొఱ యిడుట.—

'భూనాథ, నీ రాజ్యమున నేఁటికాక
యేమార్గమున నెగ్గు లెఱుఁగ మెన్నండు,
నిల నవగ్రహదోష మెన్నఁడు లేక
కలసిన యప్పుడె వానలు గురియు,
మున్ను రాలిన ధాన్యములు మఱి మొలచి
పన్నుగా దున్నక పండు సస్యములు,
గోవులు పిదుకక పిదియుచు నుండు
నేవేళ నైనఁ బాలేఱులు గాఁగ, 510

కదుపులై=గుంపులై. ఉరవడిన్=వేగముగా. అవియించి=తెగఁగొట్టి. తుత్తుమురు = మిక్కిలిచిన్న తునుకలు. మొదవులన్=ఆవులను. బెట్టు=మిక్కిలి. చెండాడెన్=ఖండింపఁగా. హల్లకల్లోలము = తాఱుమాఱు. ఎగ్గులు=చెఱుపులు. అవగ్రహము=కఱవు.

జార చోరులు నసోచారులు లేరు,
మారి సంకటములు మఱణములు లేవు,
పిఱిసంగు తిరిపంబు వెలుపును లేవు.
మఱి యిప్పు డొదవిన మాపాటు వినుఁడీ;
యిన్ని చెప్పఁగ నేల! యిప్పు డొకలాగు
కన్నుల పులుఁగులు వార్త్రకంబులును
వీక్షింప వెలుపును వెలుఁగును గాఁగ
లక్షలు రంపేసి లక్షలుఁ గూడి,
మడి తోఁట కళ్లంబు మందపట్టెసడి
యడియాసఁ బోకార్చి, యంతటఁ బోక 520
మసలి పల్లెలఁ జొచ్చి, మనుజులఁ బట్టి
మెసఁగఁ జొచ్చిన, నింక మొసలంగ వెఱచి,
వెసఁ గాఁపురంబులు విడిచి వచ్చితిమి.
వసుధేశ, రక్షింపవలయు నీ వ్రాసినఁ.
అనుకావృతము చిక్కు- కపింగటి మాపుఁ
బాఁగ వారలమాఁట బాఁగించి పలికె.

— హరిశ్చంద్రుఁడు ప్రజలకు నభయ మిచ్చుట. —

'నీపాటిపనికిఁ గా నేల భీతిల్లి!
రేపు మాన్పెద నింత ప్రేఁగును మీకు.'
యని మహాప్రజ నెల్ల నాదరం బెసఁగఁ
జనుఁ డని వీడ్కొల్పె జననాథుఁ. డంత 530

మారి=మసూరికారోగము. తిరిపంబు=ఓచ్చెము. వార్త్రకంబులు=ఉడిపిపందులు. అడియాసఁ = ప్రత్యాశను. పోకార్చి = పోఁగొట్టి. పరఁగించి = నిగిడించి. ప్రేఁగుడు=కష్టమును.

—రాత్రివర్ణనము.—

శివచండతాండవ భ్రమిగా వేగమున
దివినుండి పడిన యంబరమణియుఁ బోలెఁ
గిరణజాలంబు గుఱు కెంపు సొంపు మెఱఁగ
నరుణబింబము పశ్చిమాంబుధిఁ గ్రుంకెఁ.
కోమలతను వర్ధమాను కౌలనిర్లోప సిరియు
మొనుక జాలఁ గడాగునఁ జొక్కు తెరఁగ.
సురుచిర లీలన్ సురరాజదేవి
శ్రీయుతము కర్ణపాళి తాటంక మనఁగ
వెల్లని వన లొత్తు మించులఁ బొదలి
యుల్లసిల్లెడు నల చంద్రుఁడు పొడిచె. 540
మనసిజాంకుఁడు మెఱుమాయ నొంది
ఘనులై మంత్రించి నల్లిన యట్లె
మోహానలదీప్తంబు ముమ్మరమై విరహి
దాహకమై పర్వెఁ జొక్కు వెన్నెలయుఁ.
ఒకపడి యుడురాజునై దినవాఘుఁ
డెదె వచ్చె నని చెప్ప నరుడెంచుకీర్తి

శివ=శివునియొక్క. చండ=ఉద్భటమైన. దివి = ఆకాశము. కెంపు = ఎఱుపుయొక్క. అరుణ = సూర్య. కోమలతను = అందము మీఱుచున్న. సురుచిర లీలన్ = మిక్కిలిసొగసైన విలాసముతో. సురరాజదేవి = ఇంద్రభార్య యగు శచీదేవి. తాటంకము = కమ్మ. వనలు ఒత్తు = మొలకెత్తుచున్న. మించులన్ = కాంతులతో. పొదలి = వర్ధిల్లి. మనసిజాంకు = మన్మథుఁడు. మోహానలదీప్తంబు = చొక్కుపొడి. విరహిదాహకము = విరహులను కాల్చునది. పర్వెన్ = వ్యాపించెను. ఉడురాజు = చంద్రుని.

లేగవాఁడునుబోలె లేగయుండాక్రి
గాగ గాఁ [illegible] బలపల లేగ.

—సూర్యోదయము.—

జలిఁ దమ్ము బడెను జానపునిఁ [illegible]
జలశాయి ద్రేకిన చక్రమో యనఁగ 550
గలపలు మూడు నక్షత్రము [illegible]
[illegible] జము [illegible] ఉత్సాహించఁ
[illegible]
[illegible]

—వేఁట.—

[illegible]
[illegible]
పాటించి కన్నులపండువు గాఁగ
వేఁట [illegible] వెలయఁ [illegible],
[illegible]
[illegible] 560
చోటాపిరాసలును [illegible]
[illegible]
[illegible] కన్నులును
[illegible] చిల్లకోలలును
మొల నీలికాసెలు మోటకత్తులును
దలముల్లు [illegible]

జలశాయి = విష్ణువు. చోటాపిరాసలు = చోట్లచేఁ పవిరాసములవంటి పిరాసలు. బరడు = గలుకున్గైన. సెగల = రేఖలుగల. చిల్లకోలలును = బాణములును. మోటకత్తులు = మద్దుకత్తులు. తలముల్లు = వేఁటకానిసాధన విశేషము. గడనిక = [illegible] మొలచెగు మారుధి.

కలిగి, ఛాయాంకిత కాలకింకరుల
పోలుపున గర్వము పొలపల్లు గలసి,
కోడముసింగముఁ బోలు కుక్కలఁ దెచ్చి
సుడియించి బంగారుగొలుసులఁ బట్టి, 570
'కడఁగి సింహము నేఁడు గవిసిన నయిన
సహజము దీనికి గండడు లపిత మోఁదమదము.
పులి నైనఁ జెఁ బడి పొక్కె ఊటించెను
బలిమి నైనఁ [illegible]ంచి పట్టి తే యాస్త్ర.
మానసి మిన్నులఁ బ్రాకువిల్లుల నయిన
గిరిసి [illegible]ంగఁ బట్టి నేలకు వైతు.'
మని [illegible] కొల్వఁ,
[illegible]
భల్లాతకీ పారిభద్ర మధూక
వల్లకీ సూరక సాల హింతాల 580
కుటజ కుశాంకన కుంభీ పలాశ
నట పీలు పాటలీ వల్లి ఖర్జూర
ఖదిర శమీ బిల్వ కపిథ భూశ్వక్తి
బదరి తిందుక శింశుపా నక్తమాల

కాల=నల్లని. పొలపల్లు=గాడిపోటిఁగినవారు. సుడియించి=మరలించి. భల్లాతకీ=జీడి - పారిభద్ర=దేవదారువు - మధూక=ఇప్ప-వల్లకీ=అందుగ - సూరక=గోరంట - సాల=మద్ది - హింతాల=గిజకతాడు - కుటజ=కొండమల్లె - కుశాంకన=[illegible] - కుంభీ=పెనగుమ్ముడు-పలాశ=మోదుగ - నట=మల్లె-పీలు=గోంగు - పాటలీ=కలికొట్టుపుఁజెట్టు-వల్లి=అకుజెముడు - ఖర్జూర=పేరీఁత-ఖదిర=చండ్ర-శమీ=జమ్మి-బిల్వ=మారేడు - కపిథ=వెలగమ్రాను - అశ్వకర్ణ=ఇనుమద్ది - బదరి=రేఁగు - తిందుక=తుమికి - శింశుపా=ఇరుగుడు - నక్తమాల=కానుగు -

పాటలా తింత్రిణీ ప్రముఖవృక్షముల
గాటమౌ నవవులఁ గలసి రాఁ బ్రబలి,
మొల్లతీఁగెల నంటి ముడివడి యునికిఁ
జల్లిన రాలక చల్లగాఁ బ్రబలు
వాకఁజప్పరములయం దినరశ్మి
లేక చీఁకటు లగ్గలించుము నెఱయఁ, 590
* వారుగాన నరిగిన పాలపరి దిక్కు
..ను లెఱుంగని యొకపాటి కాఱడవి
నఱవడిఁ జొచ్చి, బి ట్టుతిమనస్థితి
మునువుగ సంజని బ్రోయించి విభుఁడు,
పిడుగులకంటెను బెడిదంబు లైన
వెడఁదవాతులు గల్గు వివిధభాగముల
మెఱుఁగులఁ గన్నులు మిఱుమిట్లు గొనఁగఁ
గతి గతిఁ గఱన సొక్కుట సేయుటయును;
బగులుభేరుండముల్ పదుశరభములఁ
దొగుసింగములు ... దిరుగు సేనఁగులఁ 600
మూలుగండకములఁ దునియు ...లుఁ
గూలు నెల్గులఁ దన్ను కొను మహీపములఁ

పాటలా=కలిగొట్టు- తింత్రిణీ=చింత-ప్రముఖ=మొదలయిన. గాటము=దట్టము. చప్పరములయందుక్=పందిరులయందు. ఇనరశ్మి=సూర్యకిరణము. అగ్గలించుమక్=అతిశయించుమను. సంజనిక్ = అల్లెత్రాటిని. బెడిదంబులు=ఘోరములు. వెడఁద వాతులు=విశాలము లైన ముఖములు. గతి = ఒకయలుగు చొక్కు. కఱవక = రగులునట్లు. శరభములు=ఎనిమిదికాళ్ల మృగములు.

తొలుదుప్పులు గూళి ...ంగునిఱ్ఱులును
తెరలుసూకరములుఁ గ్రేళ్లు పెట్టంగ
తొలఁగుచుఁ జేకలును బిట్టొఱలు మన్నిళ్లు
మలుఁగుగవయములు మఱియు నేఁదులును
నడఁగుజంబుకములు నై, యట్ట పొట్ట
నొడ మెడ బరి కాలు తోరంపుఁ జెవులు
గొరిసె వాలము మోర కొమ్ము లెమ్ములును
చెక్కించి నాడె నేర్పులుపడఁగ నొక 610
కస్తులపన్నిడి గాఁ జేసినట్లు
కుస్తుము ... లాపు నోఁపక కలసి
వెస్తురు ముకుఁగుల నెట్టిఁ దేలి చూడ;
న...ంత్రి గోఁతియు నలసట వొడిను,
వేఁటఁ జాలించి యా విపులాక్షపుంను
వేఁటకాఁడ్రను జేరఁ బిలిచిన; వార్పి
వలలోనఁ బడెఁ గాప్పి తడి వర్తియించి
కలుగు ఖండించియుఁ గాఁడి నేసియును,
లోనలు వెడలక లోఁగిన వాని
లోనక చొచ్చి లోలోనఁ గ్రుమ్మియును, 620
సుసుఁగఁగఁ నకుగులచొప్పునఁ దగిలి
యనవడిఁ గుక్కల నుసికొల్పి కొల్పి
సందు గొందులఁ దప్పి చను మెకంబులను
బందిపోటులఁ బాటు పఱిచియు; మఱియు

తెరలు = పలాయితములగు. క్రేళ్లు = కూలు. బిట్టు ఒరలు = మిక్కిలి కూలు. అట్ట = మొండెము. బరి = ప్రక్క. తోరంపు = పెద్ద. కాఁడక = వాటునట్లు. లోనక = వెనుదిరియక. సుసుఁగఁగ = కనఁబడక పోఁగా. బందిపోటులఁ = దారియడ్డగించుటలచేత.

బాలె పగల మంచిజాతివజ్రంబులను
సారవంతంబుల మించి జలకట్టినాలను
పెద్దసాణముల పెట్టుగా పిడిచి
గ్రక్క యీలూరింపు కాకింపు కొంచు
కొక్కు పెద్దయు కొంగ రావులుంగ
కక్కుర గోరంచెలు కన్నియ లేడి   630
వెలిదె లావుక గౌరి వేట్వాలుబాలి
పులుగులు నన్నింటిం బోషించి; తనిసి
వేటం బాలించి, యుత్కృష్టఘనుని
పాటిపంతములును మేటిబల్లెములు
గిరి సింహ జవహాక్షికములు గట్టాడ
పాంగ నిచ్చినం జనభూమిని కిచ్చి,
పనివడి వారికిం బసదనం బొసంగి;
సాంగంబుగాం జిన సచివునిం జూచి

—— [illegible] ——

'యాటి దైన యీమహాశ్యసనం . కతనం
దీ మిడి యింతయు దివ్య నచ్చితిమి.   640
యిది బాహ్యవీనది; యీపెంటిం దిపము
నదలక యొనరించు నాతిపోషనుని
గాయని వసిష్ఠునిం గోరి దక్కించి
మాలి పోదము గాక మనపురంబునకు.'
అనుచు న్యనాథుండు మంత్రివరుని
యనుమతితోం గూడి యప్పటి కేంగి,

జల్లులును= చామరములను. పసదనము=ఇనాము. సచివునిక్= మంత్రిని. ఠగము ఇడి=మితి విహితి.

యమ్మునివరుఁ గాంచి యడుగుల కెఱఁగి
సమ్మదంబునఁ గన్నజలములఁ మునిగి
యున్న; నా రాజేంద్రు నుచితసత్కృతుల
మన్నించి మునిశిఖామణి యిట్టు లనియె ౬౫౦
'అనఘాత్మ, పలికితి వ్యసనంబు లేదు.
మనువంశమునఁ బుట్టి మఱతువే నీకు?
క్రూర మృగ వ్యాళ ఘోర నిశాట
ఘోరసంఘ సంచార భీకరం బైన
గహనభూములఁ గలకాంతయు నీవు
విహరించు టిది యవివేక మంతయును.
ఇది యేల? మీ కొక్కబుద్ధిఁ జెప్పెదను:
చేరువ నున్నది గాధిసుతు తపోవనము.
జడియక యచ్చట వృథా శాంతి యాతనికి.
నడుగక మునుపన నుండఁగ నోపఁడు.' ౬౬౦

—కౌశికుని మాయామృగము.—

నడుచు వీరోత్తములు.—విశ్వామిత్రుఁ డెఱిఁగి
మనుకేతు వలయించు మార్గ మూహించి,
తన తపోమహిమచేఁ దత్క్షణంబునను
మునిశిఖామణి జగంబుల లేనిదాని
ముత్తెంపుఁ జిప్పల మురిపించు మోము
క్రొత్తనీలపురంగు గులుకుకన్దోయి
పగడంపు మనుఁగెంపుఁ బవరించు చెవులు
ధగధగ మను పైఁడితళుకులమేను

వ్యాళ=పాములయు. నిశాట=రాక్షసులయు. గాధిసుతు = విశ్వామిత్రునియొక్క. అలయించు = శ్రమ పెట్టు. మురిపించు = తిరస్కరించు. పవరించు = ప్రసరింపఁజేయు.

దళుచుచక్రములతోఁ దడఁబడుతొడలు
మెఱుఁగుఁబన్నులడాలు మిగులఁగొనిసెసఁగ 670
నొఱపువెన్నెలఁ గాయ నుదంచితగతిగ,
వెలిచిన గతి గిరుల్ వీక్షించికొనఁగఁ,
తెలువును బలుపును జిగియును బిగియు
చలమును జలమును బటులంఘనములుఁ
దర్పమును మేనితఱుచును జెఱుప
నుగ్రమునణఁచి నోర్వెదిపాడఁగ
మురువును బరువును ముదమును మదము
మురిపెంబు నొఱపును ముద్దును గాత్ర
ఖచరంబు నచరంబు గబ్బును నుబ్బుఁ
బచరింప, వెన్నెల మైఁడి మృగంబు 680
నలవడఁ బట్టించి, 'యాహరిశ్చంద్రు
నెలయించి పయ్యెన నిందుఁ డే. మ్మనమఁ
బంచిన; నిజదేహ భాసుప్రభలు
ముంచి దిక్కులఁ బర్వ మురియుచు నేఁగి
యాచిత్రమృగరత్న మమ్మహారాజు
లోచనోత్సవము గా లోలత నిలిచె.
నిలిచినఁ గనుఁగొని నివ్వెఱ వొంది
తల యూఁచి మెచ్చులు దలకొన, విభుఁడు

డాలు=కాంతి. జిగి=కాంతి. చలము=పట్టు. పటులంఘనము లు=పెద్దదాఁటులు. మురువు=ఒప్పము. పరువు=పరుగెత్తుటయు. ముదము=ఉబ్బు. మురిపెంబు=ఒయ్యారము. ఒఱపు=సొంపు. ఖచరంబు=ఆకాశగతి. అచరంబు=చలింపకుండుట. గబ్బు=గర్వము. ఉబ్బు=ఉత్సాహము. ఎలయించి=ఆకర్షించి. మురియుచున్=కులుకుచు. లోలతన్=ఆసక్తిన్.

'నీయొప్పు మించెదీని నిటు చూచి చూచి
యేరూపు బూనఁగఁ జేతు రేగతి వాఁడు!   690
వేయుఁ దెఱంగుల వెదకొని పట్టి
యీయిత్త్రి నిచ్చెద నీకొమారునకు.'
ననుచు సారథిఁ జూచి 'యాపైఁడి మృగము
మనసు లోఁబడునట్టె మఱియుఁ జింతించి,
క్రిందట గాలిగాఁ గేడించి రథము
నందుఁ పాటునకుఁ దోలు.' మనుచుఁ దోలించి
కదియఁగఁ బోవుటయు; నక్కపటమృగంబు
వదరి పట్టీక తప్పించి బిట్టేగసి,
చౌలాను, జిరకొట్టుఁ, జెలఁగి పేరంబు
దిరుగుఁ, బర్విడుఁ దీగెఁ దీసినరీతి,   700
గిరగిర మై త్రిప్పుఁ, గెరలు నల్గడల,
ఖురముల గొరిజలఁ గోకి కేడించు,
పరువెత్తుఁ దను పంక్తిగో నాదయు,
మరిగిన గతిఁ జేరి మలయు నంతంత,
సొచ్చెఁ గల్వరేకులు తెఱపినపోల్కి—
వెఱపున దనసేవ వీక్షించి దాఁటుఁ,
గుఱుచవాలముఁ ద్రిప్పుఁ, గొమ్ముల బరులు
చిఱిమి చిత్రములు గాఁ జెప్పు. నీరీతి
నెపపక నారాజు నెలయించికొనుచు
నడిఁ గౌశికుని తపోవనము సొత్తెంచి   710

కేడించి=తొలఁగించి. జిఱకొట్టుక=జట్టునఁ దిరుగుచు. పేరము=పరుగు. ఖురములక=గొరిజలతో. ఔదలక=నెత్తిని. బరుల=ప్రక్కల. వాలము=తోఁక. సొత్తెంచి=ప్రవేశించి. మోసపుచ్చి.

కనుఁబ్రామి పోఁ జూచు కపటమృగంబు
మనుకేశుఁ డలుక నెమ్మనమునఁ గదిసి,
కొదమవాగముఁ బోని కోల మిగ్గాలుఁ
సకరంబుఁ దొనఁ దీసి శింజినిఁ దొడిగి
తెగ నిండఁ దనఁ బాపి దృష్టి సంధించి
తెగ సేయుటయు; దానఁ దెగక యామృగము
వడి నెత్తుటను దోఁగి వడఁకుచు గాధి
కొడుకు ముందటి కేఁగి గొబ్బున వడఁకె.
అప్పార్థివేంద్రుండు నమ్మాయమృగము
త్రిప్పుల నడవులఁ ద్రిమ్మరి యలసి, 720
వదనపద్మంబు గైవ్రాలంగ, దప్పి
గదిరి, చల్లనినీటికంచును వెదకి,

—కౌశికుని యాశ్రమము.—

చని చని, ముందటఁ జంపకంబులను
ఘనసార నిమ్మలఁ బాటలంబులను
సురగన్నె మారేళ్లఁ జూతపోతములఁ
గురువకంబులఁ గేదఁగుల నశోకములఁ
బొగడలఁ బొన్నలఁ బోఁకమ్రాఁకులను
బాగ నొందు ఖర్జూరగములఁ జందనములఁ
గల్లమామిళ్లఁ గర్పూరభూజముల
నల్లనియరఁటుల నారికేళములఁ 730
గమ్మరేఁగులను ద్రేంకణముల నలరుఁ
గొమ్మలఁ జెనఁగొన్న కొదమద్రాక్ష

కనుఁబ్రామి = మాపుచు. కోలన్ = బాణమును. తెగ = ఆకర్షణము. దోఁగి = తడిసి. కైవ్రాలంగన్ = సోలఁగా. గాధికొడుకు = విశ్వామిత్రుని. చూతపోతములన్ = మామిడిగున్నలచేత. అలరు = పూవు. కొదమ = లేఁత.

తీఁగల గురివెందతీఁగల జాజి
తీఁగల మిరియంపుఁదీఁగల నాగ
వల్లిల తైలాలవం గాది లతల
మల్లికాలతల సంపద లొప్పు పొదలఁ
జల్లని నీడల జాతివైరంబు
వెల్లను విడిచి పేరెలమితోఁ బొదలి,
కొదమ సింగములను గోరి కుండముల
ముదమున నొయ్యనఁ బుడుకు వేమఁగులు, 740
వాని చెక్కుల తీట వక్ర నఖాళిఁ
బూని గీఁకుచు నున్న పులులును, వాని
కూనలకును జన్నుఁ గుడిపెడు లేళ్లు,
వానితోఁ జెలులాడ వచ్చు లేఁచులును,
వానితోఁ గ్రీడించి వఱలు ముంగిసలు,
వానితోఁ బ్రాఁకెడు వర్ణపన్నగములు,
వానికి నీడగా వ్రాలు నెమళ్లు,
వాని వీఁపుల మీఁద వచ్చు పిల్లులును,
వాని ప్రక్కలఁ గూర్కెడు వర మూషికములు,
వీనుల కింతయు విన నింపు గాఁగ 750
* సామగానంబులు సలుపు కోయిలలుఁ,
గామించి మినుకులఁ గఱపు చిల్కలును,
గలయఁ గమ్మని యాజ్యగంధముల్ మీన
నొలయంగ వెదచల్లు హోమధూమములుఁ;
గలుగు విశ్వామిత్రు ఘనతపోవనము

పొదలన్ = పొదలయందు. మినుకులన్ = వేదములను. కఱపుచు = నేర్పుచు. కలయన్ = అంతటను. ఒలయంగన్ = వ్యాపించునట్లు.

---

* 'సామము లలవడఁ జదువు కోవెలలు' అని పూర్వపాఠము.

తల నొప్పఁ జొచ్చి; యా వనమధ్యమునను
గమనీయ విలసిత కమల కహ్లార
కుముద నీలోత్పల కుసుమ సుగంధ
మధుకర మిథున సమ్మదకర మృదుల
మధుతర సంగీత మహిత తరంగ 760
లలిత డోలాకేళి లాలస చక్ర
కలహంస బక బిసకంఠికా క్రౌంచ
సరసటిట్టిభ మదసారస ప్రముఖ
వర జలఖగ కుల స్వనము లింపెసఁగ,
సార లామజ్జక జలద కర్పూర
సౌరభ వాసిత సలిలమై చైత్ర
దర్పిత వనదేవతా కర స్ఫటిక
దర్పణంబును బోలెఁ దనరారుచున్న,
కొలను గనుంగొని; కువలయేశ్వరుఁడు
లలనయుఁ దాను నల్లనఁ దేరు డిగ్గి, 770
కరతలంబున మంత్రి కర మూఁదుకొనుచు
సరసిలోపలఁ జొచ్చి, జలములు గ్రోలి,
యవగాహ మొనరించి, యాతీరభూమి,

కల్హార=ఎఱుపు తెలుపు కలిసిన కలువలు. కుముద=తెల్లగలువలు. త్పల=కలువలు. మధుకరమిథున = తేఁటిదంపతులయొక్క. మధు ర=తేనెను మించిన. డోలా=ఉయ్యెల. లాలస=ఆసక్తమైన. చక్ర= క్రవాకములు. బక=కొంగలు. బిసకంఠికా = పెంటికొక్కెరలు. ట్టిభ=లకుముకులు. సారస=బెగ్గురు. ఖగ=పక్షులయొక్క. స్వనము =ధ్వనులు. లామజ్జక=వట్టివేళ్లు. జలద=ముస్తలు. దర్పిత=గర్విం న. దర్పణ=అద్దము. కరతలంబునన్=అఱచేతితో. సరసి = చెఱు . గ్రోలి=త్రాగి. అవగాహము = స్నానము.

నవకంపుఁ బొన్నల ననుముఁ జెన్నారు
సురుఁగులతోఁ బ్రాఁకి మట్టు రాఁ బ్రబలి
పస నైన గురివెంద పందిటి క్రింద,
నొఱ పైన చిగురాకు లొనరించి తీర్చి
పఱచిన మృదు వైన పానుపుమీఁదఁ,
దిలకించి చంద్రమతీదేవి తొడలు
తలగడ గాఁగను దగ విశ్రమించి; 780
మురువంపుఁ గొనల నమర్చినయట్టి
సురఁటి వట్రువ గాలి సుడియంగఁ ద్రిప్ప
తన మంత్రితనయు మోముఁ దప్పక చూచి,
'కనుఁగొంటివే యిందుఁ గల విశేషములు?
వెలఁగును వెఱపును వేడ్కఁ జేయుఁ జెలిచి
నలులు; నేముని తపోవన మొకో?' యనుచు
ననఁగఁ; బంఢ్లము గోయు నచ్చోటి కొక్క
మునికుమారుఁడు వచ్చి మునిసింహుఁ డైన
యా గాధినందను నాశ్రమం బనిన;
వేగంబు వదనంబు వెలవెలఁ బాఱి, 790
'యొడ వన్నెలమృగం! బెక్కడి వేఁట!
యీడకు వచ్చితి! మిది మోస మయ్యె!
* గురుఁడు వసిష్ఠుండు గురుమతి నాకుఁ
బరఁగంగఁ దెలుకకు బలె బుద్ధిఁ జెప్పి
పొమ్మన్న, నూరికిఁ బో నేర నైతి
మిమ్ముల? విధి దాఁట నెవ్వరివశము?

సురుగులతోఁ గా = సురిగితీఁగలతో. పసపు = విరివి. ౨, అపు = అందము.
తిలకించి = చూచి. సురఁటి = వట్రువవిసనకఱ్ఱయొక్క

* 'గురుమతి నాకుఁ గురు వసిష్ఠుండు' అని పూర్వపాఠము.

కల్గును లేటికి? మహాప్రళయంబు వచ్చెఁ!
దలఁగ మైత్రిమి కేఁటితమకంబు కతన!
నేమి సేయుదు! నింక నేది విధాన!
మా మహామునివరుఁ దలుగక మున్నె 800
పాదగాంచి మ్రొక్కఁగఁ బోదమో? లేక,
వెడలి పోదము కడు వేగమె పురికి?'
నని యిట్లు చింతింప నా సత్యకీర్తి
తన నేర్పు మెఱసి భూధవున కిట్లనియె:—
‘ నేల యీ తలపోఁత లివనిలాధీశ?
పాలించి చూడుమీ బుద్ధిఁ గార్యంబు.
మనసులు చల్లనై, మదమత్సరములు
మునుపడ దిగఁజాడి, మోహంబు విడిచి,
పొగడినఁ దెగడిన ముదమఁ దాపంబు
నిగుడక, కడవుల నిలిచి రియం లేని 810
కూరలు గాయలుఁ గూడుగాఁ గుడిచి
వారక తపసులై, వర్తించునట్టి
వారికి మనతోడ వైరంబుఁ బూని
పోరాడ నేధనంబులు పొత్తు వోపు?
సంతాప మంద విశ్వామిత్రుఁ డకట!
యింతకు మున్న మీ కెగ్గేమి సేసెఁ?
జన భక్తజనుఁ ద్రిశంకు భూపాలు
ననుపఁడే బొందితో నమరేంద్రు పురికి?
వలదు మీ కిది లేని కట్టిదుశ్చింత;
దలఁకక రాజ్యంత తడవు నిద్రింపు.' 820

తమకంబు=ఆసక్తి. తలఁగము=తొలఁగము. మునుపడగా=ముం డుగా. పొత్తులు పోవు=ప్రాణము పోవు. తలఁకక=భయపడక.

మని కార్య మేర్పడ నాడిన మంత్రి
వినుత వాక్యంబులు విని సంతసిల్లి,
కలఁగిన చిత్త మొక్కటిగా సమర్చి,
యెలమి కర మోడ్చి యొక్కింతయుఁ గూర్కి;

—. హ రి శ్చం ద్రు ని చె డు క ల. —

చెప్పు మాఁకొన వినఁ జింతింపఁ జాల
నొప్పని కలఁ గాంచి, యులుకుచు లేచి,
విన్నవై దిక్కులు వెదకి వీక్షించి,
కన్నీరు దొరఁగ నంగము గంప మొంద
మానక వడఁకు నమ్మనుజేంద్రుఁ; జూచి,
మానినీమణి చంద్రమతి సంభ్రమమునఁ 830
దరుణ పల్లవ కాంతి దలుకొత్తు ముద్దుఁ
గరమునఁ జెలు వొందఁగా వీఁపుఁ జఱచి,
నూత్న మయూఖ మనోహరం బైన
రత్నకంకణ మూడ్చి రక్షగాఁ గట్టి,
'యిది యేమి! నాథ, నీ వెన్నఁ డెఱుంగ!
వదిరి మేల్కాని వెఱఁ గందవ విట్టు!
లంతకుం డఱ ద్రొక్కి యదిమినయట్టి
జంతువు నైనను సత్కృపఁ గాచు
పరహిత గతుఁడవు, భాస్కరవంశ
శరనిధి పూర్ణిమా చంద్రుండవు, వసుమ 840
దుర్వార బల గర్వ దుష్టవిరోధి
పర్వత వజ్రి వై బాహుదర్పమున

తరుణపల్లవ= లేఁతచిగురుటాకు. నూత్నమయూఖ= క్రొత్తకిరణములచే. అంతకుండు= యముఁడు. అఱ= మెడను. భాస్కర= సూర్య శరనిధి = సముద్రమునకు. వజ్రివి = వజ్రాయుధముగల యింద్రుండవు.

సర్వసర్వంసహా చక్ర మంతయును
నిర్వక్రముగ నేలు నీ కేల వెఱవ?'
నని తన్నుఁ దలిపెడి యా పువ్వుఁబోఁడిఁ
గనుఁగొని యా రాజకంఠీరవుండు
'కలకంఠి కొఱ గాని కల గంటి నిపుడు.
తెలియఁ జెప్పెదఁ దాని తెఱఁ గెల్లః నేను
గొమ క్రొప్పఁగాఁ బెద్ద కొలువుఁ గూటమున
రమణులు వింజామరంబులు వీవఁ 850
గొలువున్నతఱిఁ, గోప ఘూర్ణిత నేత్రుఁ
డలఘు తేజో ధనుఁ డొగి విప్రుఁ డొకఁడు
తడయక వచ్చి నా తల కిరీటంబు
పుడమిపైఁ బడఁ గోపమున వ్రేటు దన్నెఁ;
దన్ని యంతటఁ బోక తలఁ బట్టి యీడ్చి
నన్ను నుద్ధతిఁ ద్రోచె నగరంబు వెడల.
నది యాది గా దైన్య మడరి యందంద
పొదువు నాపదలచేఁ బొక్కి క్రమ్మఱను
నిటలాక్షు కరుణ ననేక కాలంబు
పటుతర రాజ్యవైభవ మందఁ గంటి.' 860
నని యిట్లు దుస్స్వప్న మధిపతి చెప్ప,
విని చాల వెఱచియు వెఱవని రీతి,
"నివ్వను జింతింప నేటికి మీకుఁ!
తెఱ్ఱరఁ గల విప్పి చెప్పెద, వినుఁడి.

సర్వంసహా=భూ. ఘూర్ణిత=సుడిగడుచున్న. వ్రేటు= మిక్కిలి.
ఉద్ధతిఁ=గర్వముతో. అడరి=కలిగి. పొక్కి=దుఃఖించి. నిటలాక్షు

యాలుకన్నై వచ్చిన యా విప్రవరుఁడు
తిలపోయఁగా గాధి తనయుఁ; డాతండె
మఱి నేలఁ బడఁ దన్ని మకుటంబుఁ గాఁగ
జెఱిచి యాతఁడు మనసిరిఁ దొలఁగించు;
నది కారణంబుగా నలజడి నొంది
పదపడి మనరాజ్య పదవి నొందెదము. 870
గావున నెటువంటి ఘనులకు నైన
భావింప నిత్యసంపద లెట్లు గలుగు?
'ధర్మ మెయ్యెడ నైనఁ దనుఁ గాచు' ననెడి
నిర్మల వాక్యంబు నీ బుద్ధి నిలిపి,
సత్యంబు దప్పక చరియింపు; మనిన
నిత్యంబు లగు గాదె నిఖిల సంపదలు.''
అని చంద్రమతి తన యాత్మజు చింత
ననునయించుచు నుండె నచ్చట. నంత

— మాతంగకన్యలు —

మఱియుఁ గౌశికుఁ డొక్క మతముఁ జింతించి,
నెఱి నందమై నల్లు నెఱసిన కురులుఁ, 880
గొఱనెలయొఱపుఁ గై కొన్న ఫాలములు,
జెఱకు సింగిణి వింట్లఁ జెనకెడు బొమలు,
జేడిస తళుకుల బెడఁగౌఁ గన్నులును,
దాడిమీ బీజ సుందర దంతములును,
నిరుపమ తిలపువ్వు నిభ నాసికలును,
సురుచిర బింబ విస్ఫురితాధరములు,

అలజడి=కష్టము. అనునయించుచున్ = ఊఱడించుచు. నెఱసిన = నిండిన. కొఱనెలయొఱపు = అర్ధచంద్రునియందమును. బెడఁగు= అందము. బింబ=దొండపండువలె.

మించు టద్దములతో మెఱయు చెక్కిళ్లు,
మంచి వెన్నెల వంటి మందహాసములు,
సలలిత శ్రీకార సదృశ కర్ణములు,
నలరు శంఖముల బాగలవడు మెడలు, 890
బిసకాండములఁ దలఁపించు బాహువులుఁ,
కిసలయంబుల పెంపు గెలుచు హస్తములుఁ,
కరి కుంభముల చెన్ను గల చన్నుఁగవలు,
నరుదారఁ బిడికిట నడఁగు మధ్యములు,
సుడులకుఁ దెరువులు సూత్రు నాభులును,
గడఁగి సైకతములఁ గడచు పిఱుందు,
లనఁటి కంబముల గయ్యాళించు తొడలు,
ననవిల్తు శరధుల నగెడు జంఘలును,
బయలుఁదామరలఁ గీడ్పఱచు పాదములు,
నయమారఁ గల్గి క్రొన్నన విలుకాని 900
మురగించు మోహన మంత్రదేవతల
మురువునఁ ద్రైలోక్య మోహినులైన
తరళలోచనల మతంగకన్యకల
నిరువురఁ బుట్టించి; యిట్లని పలికె:—
'మీరు విభ్రమములు మెఱయంగ నేఁగి,
సారవర్తను హరిశ్చంద్రునిఁ గాంచి,

శ్రీకార = శ్రీయను నక్షరమునకు. బాగు అలవడు = సొంపు గల. బిసకాండముల = తామరతూండ్లయొక్క. కిసలయంబుల = చిగుళ్ల యొక్క. కరి = ఏనుఁగు. సైకతములన్ = ఇసుకదిన్నెలను. కడచు = అతిక్రమించు. ననవిల్తు శరధులన్ = మన్మథుని యమ్ములపొదులను. క్రొన్ననవిలుకానిన్ = మన్మథుని. మురగించు = అసగొల్పునట్టి. తరళ = బెళుకుగల. మతంగ = మాల. విభ్రమములు = విలాసములు.

యాటలఁ బాటల నమృతంబు లొలుకు
మాటలఁ జేటల మఱపి మెప్పించి,
యీరాని వస్తువు లే మైన వేఁడి,
కారించి, తాలిమిఁ గలఁచి, బొంకించి, 910
చనుదెందు.' వారును; సంభ్రమం బెసఁగఁ
బనిఁ బూని, కౌశికు పదముల కెఱఁగి,
కలికి రాచిల్కలో, కాయజు నల్ల
గలువ పూఁదూపులో, కవ గూడి మెలఁగు
నీలంపు బొమ్మలో, సేఁత లై మించు
లాలిత తాపింఛ లతికలో, యనఁగ,
మదహంస గతులను మఱపించు నడలఁ
గదలు మట్టెలు తాళ గతులకుఁ దాఁక,
రతి నాయకుని యాజ్ఞ ఱంతుగాఁ జాటు
గతి నందియలు గల్లు గల్లన మ్రోయ, 920
మొలనూళ్ల గజ్జెల మ్రోఁతకు దత్త
కలిత కంకణములు గమకంబు మాప,
దంత ఖండంబుల తళుకులు మెఱసి
వింతగాఁ జెక్కుల వెన్నెల గాయ,
రాజిల్లు నునుఁ బట్టు ఱవికల మీఁదఁ
దేజమై వాలె *ముత్తెపుఁ జేరు లమరఁ,
దెలి మోము లర దోఁచుఁ దిగిచిన కావి
జిలుఁగు ముసుంగులోఁ జెంగల్వ రేకు

మఱపి = మఱగించి. కారించి = బాధించి. తాపింఛ = చీఁకటి మాని. ఱంతుగాఁ = బిగ్గరగా. అర = సగము. తోఁచుఁ = కనఁబడ.

* 'ముత్యపు' అని పూర్వముద్రణముల పాఠము.

వాసపరిగా దోఁపి యున్న కల్హార
కుసుమ గంధంబులు గుబ్బుగా నొలయ, 930
మృదుల గోరోచన మృగనాభి సంకు
మద విమిశ్రిత పత్త్రి మలయజ తిలక
నవ ఘుసృణ కణముల నఖరాంకురముల
నివురుచు, సాంజన నేత్రాంచలముల
సొలపుఁ జూపుచు, సోలి యంతంత
నిలుచుచుఁ, జనుదెంచి, నృపవరుఁ గాంచి;
'రాజ, హరిశ్చంద్ర, రాజ దేవేంద్ర,
రాజీవహిత కులార్ణవ పూర్ణచంద్ర,
దిక్కులవా రెల్ల దేవ నీ కీర్తి
పెక్కుసంగతిఁ జెప్ప విని, చూడఁ గోరి, 940
పనివిని నేఁడు మా భాగ్యంబు కతనఁ
గనుఁగొంటి మిటు ధన్యకల్యాణమూర్తి.

— మాతంగకన్యలు వీణ వాయించుట. —

దివిరి నీకృప నేర్చితిమి వీణ మీట.
నవధారు నృప; చిత్త, మవధారు దేవ.'
యని సన్నుతించుచు, నా కళావేది
మనసు వేడుక గని, మాతంగ సతులు

గుబ్బుగాఁ = అధికముగా. ఒలయఁగా = వీచఁగా. మృగనాభి = కస్తూరితోను. సంకుమద = జవ్వాజితోను. మలయజ తిలక = చందనపుఁబొట్టుయొక్క. సాంజన = కాటుకతోఁగూడిన - నేత్ర = కనుల యొక్క - అంచలముల = కొలుకులయొక్క - సొలపునఁ = పారవశ్యముతో. రాజీవహితకుల = సూర్యవంశ మనెడి. పనివిని = వచ్చి. అవధారు = చిత్తగింపుము. కళావేది = సంగీతాదివిద్యలు తెలిసిన వానియొక్క.

పవడంపుఁ గల మంచి పసిడి కీలితముల
గవుసెనల్ వెడలించి, కాంతి రాఁ దుడిచి,
బాగుగాఁ గుసిములపై మోపి, తగిన
రాగసంగతులకు రా సారె లొత్తి, 950
తుదగోటికొనలఁ దంత్రులు గూడ మీటి,
ముఖమున జీవాళి మెఱయఁ బట్టించి,
నవరత్నకాంతులు నను లొత్తు క్రొత్త
రవల కంకణముల రవళి యెసఁగ
నలువు నంగుళుల నల్లార్చుచు, పిదప
వెలయ వాయించి ప్రవీణతఁ జూపి;
మఱి మయూరాదులు మహి నెలుఁగింపఁ
బఱఁగు షడ్జాది సప్త స్వరంబులను,
గ్రామత్రయంబును, మూర్ఛనలు ముయ్యేను,
నా ముప్పదియు రెండు నైన రాగములు, 960
వాని మిశ్రంబులు వాని భేదములు
వానికి వేళలు నయమొప్పఁ దెలిసి,
తగ మంద్ర మధ్యమ తార మానముల
మొగిదయు గాయక దోషములు దొలఁగించి
యాలాపములు చేసి, యారాజుమీఁది
సుగ్రాను లింపులు సొగయఁ బాడుటయు;
నా నవ్య మైన గీతామృత లహరి
నూని మహైశ్వర్య మొదవఁగ నవ్వేళ,
మెఱయు వీణాదండమున జిగు రొత్తె,
నిరుపమ హారం మాణిక్యముల్ గఱఁగ, 970

సారెలు=మెట్లు. జీవాళి=జీవాళము. మయూర=నెమళ్లు. సా
యక=చౌక్కనట్లు. నవ్యము=అపూర్వము. లహరి=ప్రవాహమునకు.

పలఁకుల వ్రాసిన వన్నె చిత్రములు
దలలు గదల్పఁ * జైతన్యముం బొంది;
క్షోణీవిభుండును శుభదీతినట్లు
రాణించుటకు సమరాగంబు నొంది,
వేయు భంగుల రసావేశంబు దాల్చి,
'మాయురే!' యని పలుమాఱును మెచ్చి,
మరకత నీల నిర్మ్మల పుష్యరాగ
వరవజ్ర విద్రుమ వైడూర్య లలిత
నను వొంద నునిచి దైన్యము నొందకున్నఁ.— 2160

—సైరిభాదిజంతుసృష్టి.—

దతి కోపి చెలుపంగఁ దలఁచి కౌశికుఁడు
కరుణ లేక సృజింపఁ, కలగొన వేఁగి,
నలి రుంకు మూఁడును వాఙ్గు వాలములు
గల సృష్టికములును — గ్రసనమున సతియౌ
నిమిసదియను నూఱు నిన్నూఱు తలఁల
బొఁగు పన్నగములఁ — బది నూఱు కేల
వాఁడిగోరులు గల సన్యసృగములఁ,—
బోఁడిమి బహుకోట్లఁ బుట్టించి పెక్కు—
భూతగణంబులఁ బోనంప, నవియు,—
భూతలాధీశు సంపూర్ణ ప్రతాప 2170
నతిమూతి మెయి ముట్టి యందంద గుట్టి
కఱచి కాటులను గక్తముఁ గ్రమ్మఁ జేసి
కొలిపించుచును బహువిధముల నొంప;—
నరభసోద్వృత్తి జగ్ఝరితాంగుఁ డగుచు

అతుల=సాటిలేని. కలగొనఁగ = వ్యాపించునట్లుగా. నరభస ోద్వృత్తిగా=నడితోడి యుద్ధతితో. జగ్ఝరిత అంగుఁడు=నలిగిన యవ యవములుగలవాఁడు.

భుజగకంకణముఁ దలపోసి మహోగ్ర
భుజగవృశ్చికముల స్ఫూర్తి వాటించి,
శరభదేవునిఁ గోరి సన్నుతిఁ జేసి
శరభాది మృగముల సంరంభ మడఁచి,
భూత నాయకు పాదములు సంస్మరించి
భూత సంఘముల యుబ్బులు జబ్బు సేసి, 2180
పసుపుఁ జెల్లెలిఁ గ్రాఁగి, వేగ యాకీతి
దెసఁగు లోకపు మాయ లెల్లను గడచి,
బలిసిన నీహారపటలంబుఁ బాసి
వెలుఁగు బాలార్కుని విధమున వెలుఁగ—
మనుజవాసనా శైత్యసహితుఁ గాఢ
తనయుండు వెఱఁగంది తనలోనఁ గుంది,—
‘ పలుఁగాకి నాపన్న మాయ లన్నియును
గొలుపవు వీనికి, గ్రొవ్విన నే నకట!
ఘోరప్రతిజ్ఞఁ జేకొని చేల నైతి!
నేరమిఁ జెడిపోయె నేఁడు నాతపము. 2190
ప్రల్లదంబున నిట్టి భంగంబు నొందెఁ.
జెల్లఁగ నా కింక వసిష్ఠుని పూని.’
యని తన నేరమి కాత్మలో నగచి,
మనమునఁ దెలివి గ్రమ్మఱ నాలుకొలిపి,
‘ మోస మెక్కడ యుందు మొలకదు? మిగులఁ
జేసిన పని కింతఁ జింతింప నేల?

శరభ = ఎనిమిదికాళ్ల మృగము. శరభ దేవుఁడు = శివుఁడు. భూత నాయకుఁడు = శివుఁడు. క్రాఁగి = వేఁగి. నీహార = మంచు. పలుఁగాకి = చెడుదియుక. నేరమి = తెలివిచాలమిచేత.

ఘనుసు ద్రిప్పక పెక్కు ఘాతముల వీని
వెను వెంట నంటి యేవిధమున నైన
బొంకు నంటించు మట్లి పోరుదుఁ గాక,
నింక నే నైనఁ బో నీ.' నను నంతఁ; — 2200

—సూర్యోదయము.—

గలువల పగవాఁడు గాముల రేఁడు
జలజంబులకుఁ బొంపు చక్కవ విందు
మూఁడుమూర్తుల నిట్ట మొక్కల గట్టి
వేఁడివేలుపు ప్రభవించెఁ దూర్పునను.
పటుబుద్ధి నప్పు డాపాపి వైశ్యుఁడు
కటమూల మట్టు వాసి వలనొప్పఁ జనుచు,
ముందట నళి బృందములు క్రమియింపఁ
గొందమ్మికొలను వీక్షించి వారించి
వెస నొప్పు సంధ్యాదివిధు లంటఁ దీర్చి,
పరువడి నాయూరు పల్లెల నడిగి 2210
భిక్షాశనముఁ దెచ్చి ప్రేమతోఁ దొలుత
నక్షత్రకుఁడుఁ బూర్ణంబుగా నొసఁగి,
శేషాన్నము దానుఁ గొంతయు సుతుఁడు
వెడపక ప్రతిదినం బిట్లు భుజించి;
పురములు దేశముల్ పుణ్యతీర్థములు
నగణితం బగు నాళ్లు నాళ్లును గడచి,
చనుచున్న;— నారాజుఁ జలపట్టి చెఱుప

— దావాగ్ని. —

వనమునఁ దలపోసి నతిరయఁ గౌశికుఁడు

గాముల = గ్రహముల. నిట్ట = స్థానము. అళి బృందములు = తుమ్మెదల గుంపులు. చల పట్టి = చలము వహించి.

నమిత తపశ్శక్తి నయ్యగ్ని దేవు
నగుర వాశక్షించి యతఁడో ననెమె.— 2220
‘ నో పావకుఁడ, నీ మహోగ్రప్రతాప
మేపారఁ జుట్టి రా పోగిలి ముట్టి
సుడలిపోఁ గూడ నీక్షోణీతలేశుఁ
బ్రిదిలి పోఁగ నీక పేర్చి దహింపు.
అనిలుని నీకు సహాయుఁ డై యొసఁగఁ
బనుపుదుఁ, జను.’ అన్న;— బావూని పేర్చి
యొఱఁడి విసరు మహోగ్రవాయువు।
గగన మొరయు శాఖలు గాఁక వృషమి
నెరయఁ గాలిఁ, జెలువిప్పక యొలసి
పొంచఁ బోఁ గారాకుఁ బ్రోవులు పొగసి 2280
సెలుగుంటల చెంగోఁ యున్నకసవు
చుఱుచుఱఁ గమంగ, సురసుర పుట్టి,
దరికొని పొదఁబొల్లు దళముగా నిండి,
తనుపంక్తులకు నెక్కి, దళములు మాడఁగఁ,
గమచు పువ్వులు ప్రమందఁగాఁ జివ్వ రమమఁ,
చిమిడి కాయలు నేలఁ జిటపాట రాల,
నను ధూము తతుల నీ ట్రాఁదర లిడఁ
పనుసునఁ దొఱటలఁ బాములు నడియఁ,

ఏపు అగన్ = పెంపు ఒప్పునట్లుగా. ఎరగలి=కార్చిచ్చు. ప్రిదిలి =తప్పి. పేర్చి=విజృంభించి. అనిలునిన్ = వాయువును. నెరయన్= నిండుగా. ఒలసి=వ్యాపించి. కారాకు = ఎండాకు. పొగసి=రాఁజి. సురసుర=సుడిగాలి. దరికొని = నిప్పంటుకొని. దళములు=ఆకులు. చిమిడి=మాఁడి. పనుసునన్= విధముగా.

పృథులశాఖలు గాలి వెళవెళ విఱిగి
పృథివిపై మ్రాఁకులు పెల్లుగాఁ గూలఁ, 2240
పులుఁగులు బిట్టు వాపోవుచు నెగసి
వెలుఁద ఱెక్కలు మాఁడి పెటపెటఁ బ్రేలఁ,
గజసింహశరభాది ఘనమృగపంక్తి
యురవడి జ్వాలల నొరలుచుఁ బడియు,
జలవార్ధిజలము చుంయనఁ గొంకఁ గ్రాఁగి
బలసి లోకము లెల్ల భస్మీకరింప
నవరిసూ బడబాగ్ని యనఁ జుట్టు ముట్టి
పుడమియు దిశలు నభోమండలంబుఁ
గప్పి యంతయు నచ్చు కార్చిచ్చు గాక
తప్పక వీక్షించి; ధరణీశ్వరుండు 2250
జాలి నెక్కొనఁగ, నక్కజంబునఁ జింతఁ
గూలుచుఁ, దన దేవితోడ నిట్లనియె.—
'నీకన నిన్నింటి కే విధిఁ గడచి
పోవచ్చుఁ? జానక పోరాదు సుదతి.
యంకించి మునితోడ నాడిన మాట
బొంకు గాకుండ నాపూనిన వాటి
మితికి ఋణంబెల్లఁ మేలుగాఁ దీర్చ
మృతిఁ బొంద నే నైతి, మృగనేత్ర. వినుము;
వావిరిఁ బుట్టిన వారికి నెల్లఁ
జావక పోరాదు చెప్పంచి చూడ. 2260

పృథుల = పెద్ద. ప్రేలన్ = పేలఁగా. ఉరవడిన్ = వేగముగా. ఒరలుచున్ = బోలుచు. నభోమండలము = ఆకాశముయొక్క వికిని. అక్కజంబునన్ = ఆశ్చర్యముచేతను. అంకించి = గుర్తించి.

ధరణీశునకు నాకు దగ్వ మేర్పడఁగ
బరబలంబులు సొచ్చి బలువిడి నడిచి
వెస సుగన్ధస్థలిఁ గాఁడి పీఁపుఁ వెడలు
నిశితాస్త్రములఁ జచ్చి వెతి నందు నందు
వినుతి కెక్కుకొట మాని, విన నైఁప రాని
ననగహ్నిఁ గాలంగ గలసి నీకీతి.
నాతి, నా దుర్మార్గమునకు నగన,
ప్రాఁతి మైనట్టి, యీ పట్టికి నగన,
గాంధక్తి మేకొని ఘోరాటవులకు
నెడదెంచి నటతోడ నలబడిఁ బొంది 2270
కపట కేఁడిట్లుకాలాగ్ని చేత
సుడిన ము నితనూజానకు నే నగతు.
నీ మహాపాతకం బేమిటఁ బాయుఁ?
గామి. నా కింక గతి యొండు లేదు.
కన్నుల నీ పాతకము గనంగా నక
ముక్కి యిప్పుడఁ బ్రాణముల నహ్న. కనుము,
నుఁనులో తపు నల్పి నంటుకు వెదుకు
ననుచున్న యా హరిశ్చంద్రుఁ జూచి;—
నిగుడు శోకము మది నిల్పి ధైర్యమున
దిగులమైఁ జంద్రమతీదేవి గలిగె,— 2280
‘ దేవ, విభూ ! కల్లల ధృతి మాలి పలుక,
భావింప నసమాన భాగ్యసంపదల

కాఁడి=దుప్పి. నిశిత=వాఁడి. ఇందుక=ఇహమున. అందుక= పరమున. ప్రాఁతి=గారాబు. మేకొని=సమ్మతించి. తనూజానకు= కుమారునకు.

లలిత మాంగళ్యసూత్ర లక్ష్మి నిక్కుగని
దలఁచెదుచో నాకు దైవ మెంతయును
బగ గొని యిటు నగుఁబాటు గావింప?
నగల నొక్కించుక నడి నన్నుఁ బాసి
కడులోల వై యుండఁ గా నెట్టు లోర్తు?
జడియక పదివేల జన్మంబులందుఁ
బతి నీవ కాఁ గోరి పడి నమ్మిఁ గాలి
స్మృతిఁ బొంది పొందుదు మీఁద నీ పొందు. 2290
సమ్మద మార నీవు వచ్చి నన్నుఁ
బొమ్మని యూరడిఁ తి. పోదు వే వేగ.'
అనుచు భూపాలుఁడు దహనుఁ డో కాగ్ని
వసుసుతు కన్ని నమస్కరించుచు —
'జలజాక్షి, నీ కీర్తి సాహసకృత్య
కలనిమే నూపు వే! యక్కటా! నీవు
తోడఁబడఁ బచ్చినతో ననే వెడి
విడనాడఁ బ్రాణముల్ విడుచు నీకువు.
సుతుఁడు నీవును జాఁరఁ జూచి ప్రాణం
ధృతి నిల్పి యిట్లు వర్తింపఁగ నమ్ము? 2300
నమ్ము నే నీ రాడి వాక్రుచ్చి నిన్నుఁ
నమ్మెలోఁ బడు నని చెలఁగి వీడ్కొలుపఁ?
గాని మాలిఁ బట్టి కతివాన్నుఁ డైన
నానిఁ బక్కనీతి నయ మేది నన్నుఁ
బలికితి పలు?' కని బాష్పపూరంబు
వెలమి రెప్పల నిల్పి యోఁగుదు నున్న

నిక్కుగని = (ఐదవతనము) స్థిరము. లోలత = చపలురాలవు.

ననుఁ జేరు నదె చంద్రగతి సాగి మ్రొక్కి,
గొను మైన ధృతిఁ గరములు మొగిచి,
నలినాప్తకులనాథ, నాకున్న దింక
పలుకవే యొకటి నా భావింప గలదు, 2310
దిటముగా నలుదెసల్ దఱికొని యుండఁ
జలిచీమ కొఱవిపైఁ జనుదెంచినట్లు,
కలయఁగాఁ గండి నమ్ము దావాగ్ని
కులికి రొందును వెళ్ల నుతికి పో రాక
సుడి నడి నన్నలోనఁ జొచ్చి, వాతెఱలు
దనువుమ నన్న యీ తపసికిమాకుఁ
నొంకక వెస నెత్తుకొని వేగ పైఁ
నంకగా నీ నహ్న కలయుంగ గనెవు.
నీవు గల్గినఁ దీఱు నీ మునిబుద్ధము,
నీవు గల్గినఁ గల్గు నెలఁతలపొందు, 2320
నీవు గల్గినఁ బుత్రనిగ్రహంబు గలుగు,
నీవు గల్గినఁ గల్గు నిత్య సౌఖ్యములు,
నీవు గల్గినఁ గల్గు నిత్య ధర్మములు,
నీవు గల్గినఁ గల్గు నిఖిల భోగములు,
నీవు గల్గినఁ గల్గు నిత్యసంపదలు,
నీవు గల్గినఁ గల్గు నిఖిల రాజ్యములు.
ఎవ రేదు భావింప, నిదె చేర వచ్చె
మిదుఁగురు లెసరంగ మిన్నంది నహ్ని.
తెగువ తే కున్నను దెగుట నిక్కంబు.
సుగుణాఢ్య, తొలుత నేఁ జొచ్చిన పిదప 2330

కొఱవిపైన=కొఱవిలో కాలకయున్న భాగమునందికి. చను దెంచినట్లు-'చొచ్చి' (2315) కి విశేషణము. ...

భగవంతుఁ డోనందనుండు పద్ధతి బలుగఁ
దగవు మీఱఁగఁ దెంపు దయ సేయుఁ.' యనుచు
వేఁడినఁ;—దల వ్రేల వ్రేసి, నిట్టూర్పు
వేఁడి మై, నృపతి నివ్వెఱ నూరకున్న;—
వసుధేశు నతిభక్తి వలగొని మ్రొక్కి,
యసలక తన చంద్రమతి వెంటఁ - దగిలి -
'యమ్మమ్మ నీ విపు డగ్నిలో నుఱుక
నమ్మదం బొదవంగఁ జనియెద వేని,
వత్తు నేనును, నన్ను వదలక తిరిగి
యెత్తిపోవ' మ్మనుచుఁ బెల్లైన దైన్యమునఁ 2840
గదుకుచుఁ జిన్నికంగేలఁ గైకొంగుఁ
గదియించి - బుడిబుడి కన్నీరు దెచ్చి -
మోహ మేర్పడఁ గుచంబుల మోము రాచు
లోహితాస్యునిఁ - జూచి, లోనన పొక్కి,
యక్కునఁ గదియించి, యాదల నివిరి,
చెక్కిలి నొక్కి, యా చిన్నారిబొజ్జఁ
బుడికి, చక్కిలిగింత పుచ్చి, కన్నీరు
దుడిచి, ముద్దుల చుంచు దువ్వి, మూర్కొనుచు,—
'నా యన్న, నా కూన, నా ముద్దుపట్టి,
మా యయ్య, యీ పెన్పుమంటఁ జల్లార్చి 2850
వత్తు నే వేగ; రా వలదు నా తోడఁ;
జిత్తమారఁగ నీకుఁ జేకూఱు శుభము.'
అని యెట్టకేలకు నా లోహితాస్యు
మనుజేశు కడ నిల్పి, మతి యొందు తలఁపు

బుడిబుడి=అల్పమైన. తెచ్చి = తెచ్చుకొని. గదుకుచుఁ = కోరికతో మూల్గుచు. అక్కునఁ=రొమ్మున. చుంచు=పిల్లజుట్టు.

మది శోక నిల్పి, యా మృగాక్ష ప్రాణేశుఁ
బడలంబు గా మనఃపద్మంబునందు
ధృతి నిల్పి, చంద్రమతీదేవి భక్తిఁ
బ్రతిముఖంబై, యాగ్ని భట్టారకునకుఁ
దరుణ ప్రవాళ సుందర కాంతిఁ దనరు
కరపల్లవంబులు గర మొప్ప మొగిచి, 2860
వరద, వైశ్వానర, వర దయా లోల,
దురిత సముత్కర తూల వాతూల,
మదిలోన వాక్కున మతి చేఁతలందు
వదలక పతిభక్తి వఱలుదు నేని,
నర లోక నుతుఁ డైన నా మూర్తి విభుఁడు
పరమ సత్యంబు దప్పక మను నేని,
పరమ శీతలుఁడ వై ప్రాణదానంబుఁ
గరుణమైఁ దొలుక నతుఁ డ్రువ లోఁగి,
మునినాథు ఋణమున మునిఁగి పోకుండ
మనుజేశుఁ గొడుకును మతి కావు మనుచు;— 2870
చెప్పిన రాయంచ చెంగల్వకొలనిఁ
జొచ్చినగతిఁ జిచ్చుఁ జొచ్చి, యానడుమఁ

—. చంద్రమతిపాతివ్రత్యముచే దావాగ్ని చల్లారుట.—

గలయఁ బూచిన కింశుకంబులలోనఁ
చెలువారు చున్న రాచిలుక చందమునఁ-

భట్టారకునకు = దేవునికి. తరుణ ప్రవాళ = లేఁత చిగుళ్లవంటి. వరద = వరములిచ్చువాఁడా. వైశ్వానర = విశ్వానరఋషియొక్క కుమారుఁడా. దురిత = పాపముల - సముత్కర = మొత్తమనెడి - తూల = దూదికి - వాతూల = గాలిసమూహమా. కింశుకంబుల = మోదుగులు.

ప్రబల సంధ్యా రాగ పటలంబునందు
సొబగొందు క్రొమ్మించుల సోగబాగునను—
మలసి మండెడు చెనుమంటలలోన
నిలిచి, స్వర్ణాంగకాంతికి వన్నె నిగుడ,
దీపించు దాని పాతివ్రత్య మహిమ—
చేపట్టి వెలుఁగంగ, నెల్ల దేవతలుఁ 2880
జూచి చూచి నుతియించి పుష్పాలవాన
గురిసి. రప్పుడు వహ్ని నొల్లున నడఁగె,
నిగుడుకీలలు మానె. నివురులు మైఁ గప్పె
పొగయుట యుడిగె నిప్పుకలు సల్లారె.
వాపిధంబున నను దావాగ్ని సల్లారి
పోవుటయును; — మహోద్భుతముగా మెఱసి
తలపువ్వు వాడక తరుణీలలామ
తులవర్ణ్య మీర కాంతి నెప్పటి యట్ల
లలరఁ;—కేలు ఱల్లాస్యము నెనఁగ
నలరి యానందనృత్యముఁ జూపుమన్న 2890
యాలోహితాస్యుని నక్కునఁ జేర్చి,
పాలు దన్నులఁ జేఁపి పయ్యెద దడియ,
జడిగొను హర్షాశ్రుజలముల మేనిఁ
దడిపి, ముద్దాడుచు; ధవునకు నద్ది
నిలఁ జాఁగి మ్రొక్కినఁ;—'నింతి, నీ యట్టి
కులసతి నాకుఁ గల్గుటఁ గాదె యిట్టి
యాపద లెడఁ బాసి యలరంగఁ గలిగె?
నీ పుణ్యవర్తన నెఱిఁగెడి, లోకముల

సొబగు = అందము. క్రొమ్మించుల సోగబాగునను = లేఁత మెఱపుఁదీఁగెయొక్క సొంపున. తరుణీలలామ = యువతీతిలకము.

నే గట్టుఁ బెట్టు నా కెసఁగక యుండ
బోరన మునిపుత్త్రిఁ బ్రోచితి గాన. 2400
నీ నిమిత్తంబున నెలఁత నా కింకఁ
బూని కౌశికు ఋణంబును దీర్పఁ గలుగు.'
అని యుచితోక్తుల న మ్మహీవిభుఁడు
తన దేవిఁ బ్రియమారఁ దగ గారవింప;—

—చంద్రమతి మహిమకు కౌశికుఁడు వెఱఁగుపడుట—

నప్పు డా కౌశికుం డవ్విధం బెల్లఁ
దప్పక వీక్షించి తద్దయు నలిగి,
'కాలాగ్నిఁ బోని యీ కార్చిచ్చుచేతఁ
గాలి వేధస్సుఁడు గాక తా నిలిచి,
పతియును దాను నెప్పటియట్ల కలసి,
సుతుని ముద్దాడుచు, సురలు నుతింప 2410
నున్నది; కల్యాణి కొక్కింత యైనఁ
జెన్నఱి యుండదు సీమంతవీథి,
యలికంబు సెమరింప, దలకలు గమర,
వెలనవ్వు గడివోవ, దెసఁగదు దప్పి,
చిలుకమ కన్నీరు, జిగి దప్పి మేను
సొలయదు, దేమియుఁ బొగమారదు వలువ,
పసిమి దప్పదు కప్పుఁ బసుపు లేఁబూఁత,
కసుగంద వడుగులుఁ, గమలవుఁ జేతు;
లీ తగ వీ తెంపు నీ పెంపు సొంపు
లీ సౌరుం గీ మేర లీ దిట్టతనము 2420

గట్టు=నింద. చెన్ను అఱి=సొంపు చెడి. సీమంతవీథి=పాపట రేఖ. అలికంబు=నుదురు. కడివోవను=తఱుఁగను. వలువ=వస్త్రము.

లెందు మహైశ్వర్య! మే మన నమ్ము!
నిందుశేఖరా ధరుం డెఱుఁగ నాశ్రుసుఁడు!
బాపురే! నా తపో బలమునకంటె
దీపించు దీని పాతివ్రత్య మహిమ!
పతిభక్తి సతులకుఁ బరమశీలంబు,
పతిభక్తి సతులకు భాగ్యమూలంబు,
పతిభక్తి సతులకుఁ బరమభూషణము,
పతిభక్తి సతులకు భాగ్యపోషణము,
పతిభక్తి సతులకు ధర్మనివాసము,
పతిభక్తి నిఖిలశోభనకారణంబు, 2430
పతిభక్తి నింతికిఁ బడయంగ రాని
యతులితపుణ్యంబు లవి యొండుఁ గలవు!
వెలిపింపఁ బోయి నా వెలిదివపట్టి
తెలుఁ గయ్యె! నింక నే తెలుఁ గిట వీడఁద!'
నని తలపోసి, హా! యని, వెచ్చ నూర్చి,
కనుగవఁ జలముఁ గ్రమ్మఁగ నాలుకొల్పి,

—. [illegible] —

యాదరమున శివరూప మన్య లెవ్వరికిఁ
బాపఁ గాన రాకుండఁ బొందుగాఁ గదిసి,
వక్షంబు మోము వెలుఁగఁ గౌఁగిలించి
వత్సతకనకుఁ దివ్యఁగ నిట్టు లనియె.— 2440
•' నై యున బహువేదశాస్త్రపారీణు
లై యున్న నా శిష్యు లందఱిలోన

సై అఁశ=శీఘ్రముగా. ఇందుశేఖరుఁడు=శివుఁడు. నూలు కొల్పి = మూత్రపఱిచి.

• 'నయ్యున...లయ్యున్న...' అని వ్రా. ను.

వెలయు నష్టాదశ విద్యలయందు
బలశాంతుఁ గావించి పాటింతు నిన్ను.
నే చందమున నైన నీ శఘామణికి
నీ చక్రవర్తికై వెసఁగిన కూర్మి
వీడి పోవఁగఁ బల్కు విరిపోటు సేసి
నోడుఁ బాపుము; దాన సురస మై జగముఁ
నైకొని నాసేయుకపటకృత్యములు;
చేకొన్నఁ గాన సాఁగ లేవు నిక్కమును. 2450
చేయు మీ పని; కార్యసిద్ధి నా కౌదవు.
పోయి వచ్చెద.' నని పోయె నక్షత్రి.

—నక్షత్రకుఁడు చంద్రమతికి దుర్బోధనలు సేయుట.—

అంత నక్షత్రకుం డామహారాజ
కాంతా శిరోమణిఁ గాంచి దీవించి,
'దేవి, నీ దైన పాతివ్రత్య మహిమ
వేవేల తెఱఁగుల వినుతింప వశమె.
యనలకీలావళి కాహుతి నైన
తనుఁ బ్రాణములు గాచి నయమునఁ బ్రోచి.
త్రిక్షితిలో నీకు నీడుగా మొదలి
పతి మెచ్చఁగ లోపాముద్ర వెన్ని, 2460
యా యరుంధతిఁ జెప్పి, యనసూయఁ బొగడి,
స్త్రీ యలరార శచీదేవిఁ దలఁచి,
యలవడఁ గొనియాడ నగుఁ గాక; యున్న
పొలఁతులు నీతోడఁ బురుడింపఁ గలరె!

అష్టాదశ=పదునెనిమిది. విరిపోటు=భేదము. సురసము=సులువు. లోపాముద్ర=అగస్త్యభార్య. అరుంధతి=వసిష్ఠభార్య. అనసూయ=అత్రిభార్య. శచి=ఇంద్రునిభార్య. పురుడింపఁగ = సరిపోల.

కమనీయమై నీ యుపకారంబు నాకుఁ
బరఁగఁ జేసిన నీకుఁ బ్రత్యుపకార
మొనరఁ గావించెద; నొక మాట వినుము.
ఘనవృత్తిఁ గౌశిక సంయమి చేసి,
క్రమ్మఱ నాకుఁ గాఁ గైకొని రాజ్య,
మిమ్ముల నీ కిచ్చి, యీ లోహితాస్యుఁ   2470
బట్టంబు గట్టింతుఁ బాయక. నీ మ్రొక్కి
పట్టిఁ దోడ్తెమ్ము నీ పట్టణంబునకు
నమ్ము; నీ కిది పొందు; నా పలుకు వలను
నమ్ముము, మృష గాదు నా మాట యరసి.
ఎలమి నైనను గాక యీ రాజు వెంట
నలయక [illegible]ంప నాశించె దేని,
ఘన హుతాశన శిఖా జ్వాలా కరాళ
ఘనతర విస్ఫులింగముల సంగములు
గాఢక పోదుమ్ము గాక, కల్పాంత
ఘనఘూర్ణ ఘుమఘుమ ధ్వన స్ఫుటిత   2480
పటుతర బ్రహ్మాండ భాండ ఖండీక
చటుల రౌద్రాకృతి దనకోపఁ దొప్పు
కుటిల కౌశిక తీవ్ర కోపాగ్ని శిఖలఁ
జిటచిటఁ బ్రేలక ప్రిదిలి పోఁ గలవె!
అటుయును గాక నేఁ డాదిగా నింకఁ
బదిదినంబులు పెక్కుఁ బలికిన నిటికి.
మునినాథు ధన మిల్లు ముందఱఁ జెల్లు!
వెనుకఁ జెల్లిన దయిదీసంబు లేవ.

హుతాశన=నిప్పుయొక్క. కరాళ=భయంకరములైన. ఘుమఘుమ=ఘుమ
ఘుమ మను శబ్దముయొక్క. స్ఫుటిత=పగిలిన. భాండ=భాండములు.

లే దుపాయం బింక లేశమాత్రంబు
మేదినీపతి కిట మీఁద నూహింప. 2490
నొదవు లేదాఁకట నుదరి హా ప్రాణముఁ
గతియుం జెప్పలివారిఁ గౌశికుఁ డలిగి
తడయక వచ్చి మూధనముఁ దె ప్రాసము
నడిగి యట్లాని చొ ట్టదలించె నేని,
కనునడి గర్భంబు గదలి కంపించి
సుడిసడి నిన్ను నీ సుతుని నక్కఱకుఁ
బోయి వంతకు నమ్మ పుమ్ము భూమిభుఁడు.
నోయజాసన నాకుఁ దోఁచినబుద్ధి.

— చంద్రమతి నక్షత్రకునకు బుద్ధి సెప్పుట. —

నావుడుఁ; — జలునవ్వు నవ్వ యారాజ
దేవి నక్షత్రకు దెసఁ జూచి పలికె.— 2500
'సతి కేడుగడయును జప్పింపఁ బతియు;
పతియు మా దైవ మెబ్భంగుల సతికి.
బలవంత మగునట్టి ప్రాణేశుఁ బాప
నలవంతఁ జెందిన వర వధూమణికి
భారంబు హారంబు, భాసుర గంధ
సారం బసారంబు, సార కాసార
తీరంబు దూరంబు, తీవ్రసల్లాప
కీరంబు క్రూరంబు, కిన్నర మంజు
నాదంబు ఖేదంబు, నవ చంద్రకాంత
వేదులు సూదులు, వికసితోద్యాన 2510

ఉదరి=ఉంకించి. అట్టు అలి=మోడ పట్టి. ఏడుగడ=రక్షకుఁడు. వల వంతన్=మదనవ్యథను. గంధసారంబు=చందనము. వేదులు=తిన్నెలు.

వాతంబు ఘాతంబు, సురభి కస్తూరి
పూఁతలు గోఁతలు, పూర్ణచంద్రికల
నెఱపులు కొఱపులు, మెత్తని దూది
పఱుపులు మఱుపులు, పరభృతసమితి
కూఁతలు ఘాతలు, గాదముకుస్త్రైవల
మ్రోఁతలు ప్రేఁతలు, ముద్దురాయంచ
ముడుపులు పడుపులు, వాహంపుఁ జెంగల
సరసముల్ విరసముల్, చందనానిలపు
వెలఁకొఁగ యలఁకున, మేల్మిచెంగావి
జిలుఁగులు పిలుఁగులు, చివ్వుఁగజప్పరపుఁ
పొంతలు చింతలు, పూఁబొదరిండ్ల
క్రంతలు వంతలు, కమనీయ వాసి
వాసములు గాసములు, పృథు మకరంద
రసములు విసములు, రమ్య హేమంబు
పూసంబు గాదు, కష్టాంగణంబు సేఁదు
తీరుంకు మారుఁ,—ఈవిధమునఁ గాక
ముక్తమునఁ గులశీలములు మఱిఁ గోరి
బ్రదుకు పతివ్రతా ధర్మంబు గలదను
పతి లేని రాజ్యసంపద లవి యేల?
పతి లేని సుతు లేల? బంధువు లేల?
పతి లేని హితు లేల? ప్రాణంబు లేల?
మతిఁ దలపోయ, నీ మానవేశ్వరుఁడు

(2520, 2530 — line numbers in margin)

సురభి = తావి. పరభృత సమితి = కోకిల పిండుయొక్క. అలఁకున = ఆయాసము. జిలుగులు = సన్న వస్త్రములు. పిలుగులు = ఉపద్రవములు. పొంతలు = చెంతలు. క్రంతలు = దవ్వులు. వంతలు = దుఃఖములు. గాసములు = కష్టములు. పృథు = గొప్ప. ఈవిధమున = ఈ పైఁ జెప్పినకష్టములుమాత్రమే.

నా కూర్మి నిలుకడ, నా తోడునీడ,
నా కన్న పెన్నిధి, నా నోము ఫలము,
నా మేలి చెలికాఁడు, నా పట్టుంగొమ్మ,
నా మెచ్చు నలరాజు, న న్నేలు రాజు.
చిక్కునే కాశకు చిక్కులం దగిలి?
వెక్కసమవదుగ, యీ వెడమాట లుడుగు.
నీవు నీ గురుండును నిఖిల నిర్జరులు
వేవేల తెఱంగుల వినుతులు సేయ, 2540
ఒగి పెంపుగాఁగ హరిశ్చంద్ర భూవిభుఁడు
వెలుగు సత్య వ్రత నియతిఁ బేరం పొంది
వెలయు నష్టాదశ ద్వీప సంపదలు
నెలమి మైఁ గ్రమ్మఱ నేలు నిక్కముగ.' —
ననుటయు;— 'నిది తథ్య' మని వినువీధి
నను వొందఁ భాషించె నశరీర వాణి.
యది విని మదిలోన నాశ్చర్య మంది,
కొంకుచు నక్షత్రకుం డూర కుండె. 2548

ప్రథమభాగము సమాప్తము.

కొంకుము = సంకోచించుము.

హరిశ్చంద్రద్విపద

ఉత్తరభాగము.

—కాశీప్రయాణము.—

ధరణీశుఁ డంత నమ్మగువ వీక్షించి,
‘ వినవె నేఁ డిచ్చోట నుసలుట దగదు,
ముందట నున్నది ముయ్యేఱునేల.
అందున్న జనులు మహాజనులు. లలన;
వనిత యిట్లనుఁ బ్రాణవల్లభుఁ జూచి —
మనము పొందు నప్పురి పే రేమి దేవ!
ఒనరంగ నేలెడి యొడయఁ డెవ్వాఁడు!
మన కెవ్వ రందు సంబంధిబాంధవులు,
మన యప్పు తెగటార్ప మది వేఁడువారు?
వినిపింపు వారల విన నాత్మ.' యనినఁ; 10
చందనగంధి కా జననాథుఁ డనియె.—
‘ ఇందుకళాధరుం డేలు నప్పురము.
నా విశ్వనాథుఁడే యాత్మబాంధవుఁడు,
దైవంబుఁ ద్రాతయు దాతయు మనకు.

నుసలుట=తడయుట. ముయ్యేఱునేల=స్వర్గ భూ పాతాళము లందు మూఁడు ప్రవాహములుగా నున్న గంగయొక్క చోటు. ఒడయఁడు =ఏలిక. త్రాత=రక్షకుఁడు.

నగలక మునివాక్య నవ్యాజ కౌశిక్కు
తెగ సేయఁ గలము నా కేవి, యుక్తైన.'
నని కుమారునిఁ దన యంస మెక్కించు
కొని, యాలు పోవుచోఁ, గొంత దవ్వులను;—

—హరిశ్చంద్రుఁడు గంగాస్నానము సేయుట.—

నరుణారవిందంబు లడుగులు గాఁగఁ,
దనల గ్రమ్మున నదంతావళముల 20
యనువొందు తుండంబు లూరులు గాఁగ,
పరగ సైకత సీమ జఘనంబు గాఁగ,
సునుపారు నొక మేటి సుడి నాభి గాఁగఁ,
గనఁ బొల్పు చిఱుతరఁగలు వళుల్ గాఁగ,
మునుఁదీఁగ నాఁచు తే నూఁగారు గాఁగ,
నెనయు జక్కవలు పాలిండ్లు గాఁగఁ,
తెలుఁగొంపు బిసములు చేతులు గాఁగ,
వెలిదమ్మి కనవారవిందమ్ము గాఁగఁ,
గలికి జెడిసలు వాల్గన్నులు గాఁగ,
నెలకొన్న జలవేణి నెఱివేణి గాఁగ, 30
సరవిఁ జెల్లెసఁగెడు జలకణ పంక్తు
లను దామ మౌక్తిక హారముల్ గాఁగ,
* నలలఁ గ్రీడించు రాయంచలరవము

అగలక = భంగమొందక. అంసము = భుజము. అరుణ అరవిందములు = ఎఱ్ఱదామరలు. దంతావళములు = ఏనుఁగులయొక్క. ఊరులు = తొడలు. సైకతపీఠము = ఇసుకదిన్నె ప్రదేశము. జఘనము = కటి. తరఁగలు = అలలు. వళుల్ = కడుపుమీఁదిముడుఁతలు. జలవేణి = నీటిజాలు. హేమనూపుర = బంగరుటందెలయొక్క.

* 'అడలక,...నక...' వ్రా. ప్ర.

నలి హేమసూత్రనాదంబు గాఁగఁ,
బెను పొంద కెరసిన ఫేనంబు దెలుపు
దనరారు చున్న చందనచర్చ గాఁగఁ,
గూలావనీరుహ కుసుమ పరాగ
జాలంబు చిత్రవస్త్రంబు గా మెఱయ;
జన లోక పావని జాహ్నవి గంగఁ
గనుఁగొని, హస్తపంకజములు మొగిచి, 40
నుదుటఁ గీలించి, సన్నుతు లొప్ప భక్తిఁ
గదిసి, నందనుఁడును గాంతయుఁ దాను
నా పుణ్యవాహినియం దవగాహ
మోపికఁ గావించి, యుచితాహ్నికములఁ
గ్రమమునఁ దీర్చి, యక్కడఁ గొంత సేపు
శ్రమము దీరఁగ నిల్చి, జననాథతిలకుఁ

—. కాశీ ప్రశ. —

పటుఁ జని;—ముందట నా వేల్పుటేటి
తటమున, మనుతర ద్వారకవాట
వాపీ తటాకోపవన సముత్తుంగ
గోపుర ధ్వజ మణి కుడ్య విచిత్ర 50
తోరణ ప్రాసాద తురగ మదాంధ
వారణ రథ భట వ్రాత సామగ్రిఁ

ఫేనంబు=నురుఁగు. కూల = గట్టునందలి - అవనీరుహ = చెట్ల యొక్క - కుసుమ పరాగ = పుప్పొడియొక్క - జాలంబు = సమూహము. చిత్ర = పలువన్నెల. జాహ్నవిన్ = జహ్నుమునికూఁతును. వాహినియందున్ = నదియందు. అవగాహము = స్నానము. వేల్పుటేటితటమునన్ = దేవనదియొడ్డున. సముత్తుంగ = పొడవైన. తోరణ = ముఖద్వారములును. ప్రాసాద = మేడలును.

కైమ్ముందు చున్న కాశీపురిఁ జేరి,
కన్నులు విలసిల్లఁగా, మహీవిభుఁడు

—కాశీక్షేత్రమహిమ.—

ముదమునఁ దనదేవి మోము వీక్షించి,
మదిరాక్షి యిందుల మహిమ వర్ణింపఁ
బదినాలు ముఖములు గణియింపఁ జాలఁ.
ఇది దేవవిఖ్యాతి, యిది ముక్తిమార్గ,
మిది స్వర్గసోపాన, మిది సిద్ధసౌఖ్య,
మిది దేవ దనుజ మాన్య, మిది తీర్థ సార, 60
మిది భుక్తి ముక్తిద, మిది సత్య రాశి
యిది శంకరక్షేత్ర. మిది పవిత్రంబు.
కంతుని కోలు గాసి కన్నులు మూసి
చింత లాగ్రట్టి చేసి శివుఁ దలపోసి
యాల సంతతోల్లాసి యగుదేని వానిఁ
గలిగించు నీకాశి ఘనపుణ్యరాశి.
వామాక్షి, విప్రుని వధియించు నతఁడు,
కామాంధుఁడై తల్లిఁ గలిసిన యతఁడు,
మదిఁగక సురఁ ద్రాగు మందుఁడ నతఁడు,
దొడికి సువర్ణంబు దొంగిలు నతఁడు, 70
వనితల శిశువుల వధియించు నతఁడు,
గినుకనై ధేనువుఁ గాడిన యతఁడు,
గొండెఁడు, గృహదాహకుఁడు, గరదుఁడుఁ,
జండాలు, దళిలనూపకుఁడును, మతిహీనుఁ

కంతునికోలు = మన్మథుని వ్యాపారము. సంతతోల్లాసి = నిరంతరము (శివునందు) ఆనందించువాఁడు. గరదుఁడు = విషము పెట్టువాఁడు.

క్రిమి పశు మృగ పక్షి కీటాది జంతు
సముదాయ మైన, నిచ్చట మృతిఁ బొంది,—
మిన్నేటి జడలును మిక్కిలిగన్నుఁ
గ్రొన్నెలపువ్వును గుత్తుకనలుపుఁ
బులిదోలుఁ గాసెయుఁ బునుకకంచంబు
పెనుఁద్రిశూలము నస్థి వనమాలికయును 80
గలయితఁ దాల్చిరై,—కమనీయ రత్న
కలిత మై తేఁచిన కడలకే మెఱుఁగు
సతుల విమానంబు నందుఁ, దన్నెలమిఁ
బ్రతిజనంబును సన్నద్ధముముగాఁ గదిసి,
యొసపరి కన్నెలు నోరచూపులును
ముసిముసి నగవులు మొగడ చన్నులును
అసితాంబకములు నలస యానములు
రస మొల్కు బింబాధరంబులుఁ గలిగి,
చాలవిస్ఫూర్తి మోహనాస్త్రంబు లనఁగ,
నలరారు సురకన్యాసహస్రములు 90
వివిధభంగులఁ గొల్వ,—విమతికి నెక్కి,
శివలోకమున సుఖస్థితి నుండఁ గాంచు.'
ననుచుఁ జిత్రంబుగా నచ్చటి మహిమ
మన మార నాచంద్రమతికిఁ జెప్పుచును;—

—విశ్వనాథాది దేవతా దర్శనము.—

ధవళ గోపుర చతుర్ద్వార బంధురము
ప్రవిమల ముక్తాతపత్ర సుందరము

ఒసపరి=సింగారపు. యానములు=నడలు. బింబాధరములు=దొండపండువంటి పెదవులు. ముక్తా ఆతపత్ర=ముత్యాలగొడుగుచేత.

నరుణ వితాన రమ్యమును సమీర
తరళిత ధ్వజధ కేతన భాసురంబు
మణి రంగవల్లికా మంటపోజ్జ్వలము
ప్రణుత గుగ్గులు ధూప పటల వాసితము 100
పటహ భేరీ శంఖ పణవ మృదంగ
పటు ఘంటికాదిక బహు వాద్య రవము
కాంతా సముచ్చిత కర్పూర కళల
కాంత నీరాజన కాంతి శోభితము
నగణిత కనక కుంభాభిరామంబు
నగు విశ్వనాథ మహాదేవు నగరు—
చేరి, యాదేవుని శ్రీ లింగమూర్తిఁ
గోరి సద్భక్తి సొంపారఁగ దర్శించి,
ధరణిఁ జాఁగిలి మ్రొక్కి, తన మోడ్పుఁ గేలు
గర మొప్ప ఫాలభాగంబునఁ జేర్చి,— 110
' జయ భక్త మందార సజ్జనాధార
జయ సద్గుణాధార సంసార దూర
జయ సత్ప్రభాలోల శాత త్రిశూల
జయ హుతాశన నేత్ర జలజాక్ష మిత్ర
జయ మేరు కోదండ జయ విష్ణు కాండ
జయ నిర్జితానంగ శశి ధవళాంగ

అరుణ వితాన = ఎఱ్ఱని మేలుకట్లచే. సమీర = గాలిచేత - తరళిత=కదలింపఁబడిన. రంగవల్లికా=ముగ్గులతోడి. పటహ=తప్పెట. పణవ=చిన్నతప్పెట. శాత=వాఁడి. హుతాశన నేత్ర=నిప్పుకంటివాఁడా. జలజాక్షమిత్ర=విష్ణువునకు చెలికాఁడా. విష్ణుకాండ=విష్ణువు బాణముగాఁగలవాఁడా.

చాయ కోమల హాస చతుర విలాస
* గౌరీ మనోల్లాస కాశీనివాస. —
యీ శౌకుని ఋషు లెల్ల కాశిలోన
దీకొని తీర్పంగఁ దెరువు గల్పింపు.' 120
మని సన్నుతులు సేసి; యచ్చోటు వాసి,
మన మారఁగా నా చంద్రమతియును దాను
భక్తి ముక్తులు రెండుఁ బోలంగ నొసఁగు
నిత్యసత్త్వులఁ గాలభైరవుఁ గొలిచి; —
నిశిత త్రిపుండ్రాంక ఫాల లోచనము
నిశిత త్రిశూలాంక నిండు కరంబు
భోగీంద్ర హారంబు మెడకు కప్పెరయు
నాగ కంకణములు నల్లని మేను
మిఱుఁగు కెంజడలును మించు కుండలములుఁ
జెలఁగఁగ మువ్వమాలలు సింగినాదంబు 130
డాకాలి పెండెంబు డమరువుఁ గత్తి
కంకాళి తలలతోఁ బూవనమాల
పలవిఁ గైసేయు చిఱునవ్వు మోముఁ. —
గలిగి యుజ్జ్వలత్తేజ విభవముఁ గల్గిన
సౌగవాగలు నెట్టి యొక పాద మూఁది
బాగుగా నొసపరి బాగు నటించు

గౌరీ మనోల్లాస = గౌరియొక్క మనస్సును ఆడించువాఁడా. దీకొని = పూనికతో. నిశిత = వాఁడి. భోగీంద్రహారంబు = సర్పశ్రేష్ఠుఁడైన వాసుకియే అలంకారము. కప్పెర = పాత్రము. సింగినాదంబు = కొమ్ము. డాకాలి పెండెంబు = ఎడమకాలి పెండెరము. వనమాల = పూదండ. పలవి = పెదవిమూల. సౌగవాగలు = సొగసులపాముకోలు.

'గౌరీమనోల్లాస' అని ప్ర. ము. 'నో' అనుబంధి దృష్టము.

ఆ దేవదేవుని నానందమూర్తి
మోదంబుతోఁ జిత్తమున నిల్పి మ్రొక్కి;
మఱియు నచ్చట మణి మంత్రౌషధములఁ
గఱవక యుండఁ వాకట్టి సింహాదుల 140
శరభంబులను ఘోరశార్దూలములను
వెర వారఁగా నెక్కి విహరించి, యాజిన
విరచితాసన భద్ర విన్యాస సరణి
నరుదుగా నాసీనుఁడై, యణిమాది
సిద్ధులు గలిగి ప్రసిద్ధుఁడై నట్టి
సిద్ధుల నిష్టార్థసిద్ధిగాఁ గొలిచి;

— నక్షత్రకుఁడు [illegible] చేయుట. —

మగిడి భూవిభుఁ డొక్క మాత్రము పాంతమున
దరిఁ జేరి యున్న యత్తఱి;—విప్రు లుఱుల
వీక్షించి యాక్ష్మావిభునితో ననియె
నక్షత్రకుఁడు మది నగు మించి లేక,— 150
“ యమ్మగా మాకియ్య దశరథ నీకు
నిచ్చిన మితి నేఁడు వెళ్లియుఁ జిక్కెఁ.
వచ్చె వైకము నూఱఁ బడినది సేమ.
తప్పులు పచరించి తటమటించెదవు.
ఇప్పు డేమఱుపాటు నిటకు దెరెంచి
ముప్పిరి గొను కోపమునఁ గొంకుదును

అజిన=తోలునందు-విరచిత= చేయఁబడిన-ఆసన = పద్మాసనాదులయొక్క-భద్ర=శుభమైన-విన్యాస= ఉంచుటయొక్క-సరణిక= విధముచేత. తప్పులు పచరించి = తప్పులుచేసి. తటమటించెదవు = మోసపుచ్చుచున్నావు.

నన్ను వీక్షించి 'యీ నరనాథు మీఁద
మిన్నక తరు వుండి మితి వోక మున్నె
పన్నుగాఁ దెమ్మన్న పసిఁడినాకముల
నెన్నము నీ. కన్న నెనట నేఁ దెత్తుఁ? 160
బసిఁడిఁ దెమ్మనుచు నేఁ బలుమాఱు వేఁడ
మిసుక వేనుఁగు గన్న మీటిన యట్లు.
పదర నంతా మాటెఁ; బాలు నీ బాగు;
తుద లేదు; పీనుఁగుతోడిజాగరము.
బోయబాంకులు బొంకి పోయినో, లేక,
మా యప్ప నేఁటితో మాన్పి పుచ్చెదనా?
నిను నేఁడు ముఖమున నెత్తురు వ్రాసి
కొని గొల్లు పఱుపక కొలికి రావు.
పట్టి గుత్తని నిన్నుఁ బ్రభులకు జూపు
చట్టు మోయించెద సర్వథా దాను." 170
అనుచు నక్షత్రకుఁ డంతంతఁ గాఁగ
ముసుకొని చిల్లులు బోఁగ నాడుటయు;—
జననాథుఁ డాత్మలోఁ జాలఁ జింతించి,
తనయుండు నాలును దాసుల దక్క—
నితరధనంబు లేం దేమియుఁ గలుగ
మఱిము గానక,— చంద్రమతి దిక్కుఁ జూచి,

మిసుకవు = కదలవు. ఏనుఁగు గన్నుల్ మీటిన యట్లు = గన్ను లోమీటినచోటుల ఏనుఁగు కదలనట్లు. పదుఁగక్ = పదవుకొనుటకు. అంతరము = విఘ్నము. నెత్తురు వ్రాసి కొనుట - తానే హరిశ్చంద్రునిచే గాయపడినట్లుగా చూపఁబడు తలంపుటకు. గుత్తిని = సైకము పెట్టి కొన్నట్టిదానుఁ డని. చట్టు = బాతిని. సర్వథా = ఎల్లప్రకారములఁ జేతను.

గుడిగుడిఁ గన్నీరు గ్రుక్కుచు, నొండు
నుడువ నాలుక రాక నులివేఁడి యూర్పు

— చంద్రమతి పతితోఁ దన్నమ్మి ఋణము తీర్పు మనుట. —

లందంద నిగుడ, మోము వంచి, యున్న—
దండంబుఁ జూచి యా సాధ్వీలలామ, 180
దీపించు పతి వక్త్రదృష్టి విచ్చేట్టి
లేపార నింగితం బెఱిఁగెడి యట్టి
నదురాలు గాన సంశయ లేశ మయిన
మది లేక పల్కె దీమసము పెంపునను.—
'భూచక్ర మెల్ల నేలిన నేలిఁకట్టి
రాచ వేల్పువు నీవు ప్రాకృతు నట్లు
పాయని చింత విభ్రాంతిఁ గుందెదవు.
దాయంబు తల నిట్టి దైన్యంబు దగునె?
పతిఁ బూని నీ సత్యమహిమ పెం పొంద
మితి రెండు దినములు మీఁద నుండఁగనె 190
చొప్పడ నప్పు దీర్చుట మేలు. దినము
లొప్పు నొండొక టెక్కు నొక్కటి దఱుఁగు.
నుడితప్పు వాతప్పు నుసలక సత్య
మెడలింపఁ గనిపట్టు నెపుడుఁ గౌశికుఁడు.
శిశువులు వాపోవఁ జెక్కిలి మీటి
విశదాస్త్ర పాలు ద్రావించు చందమున

దీమసము = ధైర్యముయొక్క. ప్రాకృతునట్లు = పామరునివలె. దాయంబు తలఁకఁ = ఆపత్సమయమున. నుడితప్పక = మాటతప్పను. వాతప్పక = నోటితప్పను. నుసలక = తడయక.

* ఉసులుగ మనవెంట నుండి యీ యాపద
కసటు వాపఁగ నేఁడు గలిగె నీ వెరవు.
నింటి వేలుపు మన కితఁ, డింక నెన్ని
కంటకంబులు వల్కుఁ గా. కేమి దీనఁ? 200
జేడ నే నని నోరఁ బ్రేవులుఁ జూపఁ
బోదు రే ఋణముఁ దెంపునఁ గొనువారు?
జపములుఁ దపములు సకలదానంబు
లుపవాసవిధులు దేవోపచారములుఁ
గ్రతువులు నొనరించి కాంచుపుణ్యంబు
లతులిత సత్యవాక్యమునకు సమమె?
కావున నిప్పు డక్కుఱ వాపి కొనఁగ
నేవిధంబున వెర వేమియుఁ గాన.
మెసపక నను విక్రయించి చెల్లింపు,
కడఁ బడుఁ గొంత నైనఁ గౌశికు ఋణము. 210
కడమకు నొక తెగ గల్గు నెల్లిటికి.
గాడిఁ బుట్టి వచ్చినకొలఁది మే లొదవు.
నలమట లేక లెం' మ్మనుటయు;—గుండె
మెఱుఁగుఁ గైదువుఁ గ్రుచ్చి మెలమి నట్లయిన;—
నులికి భూపాలుఁ డా యుగ్మలిఁ జూచి
పలికె బాష్పములు ఱెప్పల నప్పళింప.—

ఉసులుగన్=సదుపాయముగా. కసటు=మాలిన్యమును. వెరవు=ఉపాయము. కడఁబడున్=తగ్గును. తెగ=దారి. ఎల్లిటికిన్=రేపటికి. కైదువున్=కత్తిని. మెలమినట్లు=త్రిప్పినట్లు. అప్పళింపన్=త్రోసి కొని వచ్చుచుండఁగా.

* 'నుసలక' పూ. ము. అఖండయతి.

'మదిరాక్షి, యీ వేఁడి మాట నా చెవులఁ
గదియించి పాపంబు గట్టుకోఁ దగునె?
పతి యట్టి కష్టంపుఁ బని సేసి యైన
సతిఁ బ్రోచు టిది ధర్మశాస్త్రసమ్మతము. 220
అలి నమ్మినకష్టుఁ డనుచు నెల్లెడలఁ
జాల నిందించుచు జను లేవగింప,
వదనాంబుజము వంచి వసుధఁ జెక్కొంగ్లు
బ్రతికెడి యీ మాల బ్రతు కేటి బ్రతుకు?
పడఁతి నేఁ డిట్టు నిన్ బలిమాలి యమ్మి
* పడయఁగాఁ దగు నింద్రపద మైన నొల్లఁ.
లెక్కింప నపకీర్తి లేని జీవనము
నిక్కంబుగా నొక్క నిముసంబు చాలు.
నొఱలంగఁ బ్రాణుల నొత్తి కుత్తుకలు
కఱకఱఁ దఱిగెడి కటికవాఁ డైన 230
దయ లేక తనకళత్రము నమ్ము కొనునె?
నయ మేది దీనికి నా మది సొరదు.
ధనమునకై పత్ని దాసిగా నమ్మి
చనునె భర్తకుఁ గూడు చవి యని కుడువ?
మరణంబు మేలు నెమ్మది దీనికంటెఁ
బరికింప.' ననుడు;—నప్పడఁతి యి ట్లనియె.—
"'యాపద వచ్చిన యప్పుడే మున్న
దాఁచిన ధన మిచ్చి తగఁ బత్నిఁ గావఁ.

ఏవగింపన్=రోయఁగా. ఒఱలంగన్ = విలపించుచుండఁగా.
కళత్రమున్= భార్యను. నయము=న్యాయము. ఏది=మాని.

* '...నింద్రపద మైన' అని వ్రా. ము.

జనఁ బత్నినైనను జట్టిగా నమ్మి
తనకు వచ్చిన బారిఁ దప్పింప వలయు?' 240
అని చెప్ప నీతి వాక్యస్థితిఁ గొంత
మనమునఁ దలపోయుమా. చల మేల?
సతి నమ్ముటయు దోషముఁ బాసి పుణ్య
గతి కేఁగ సద్బుద్ధి గలిగినఁ జాలుఁ;
పంకజహితవంశ, పాఱున కిచ్చి
బొంకినఁ బాపంబు పొలియు దేమిటను.
బొంకినఁ గసిఁ బోలిరయు, నాయుష్య
మింకుఁ, దేఁజువ దప్పు, నెవ తెగుఁ గీర్తి,
నమ్మిక మాలు, మానము దూలపోవు,
వమ్మగుఁ బుణ్యంబు, నచ్చు నాపదలు. 250
ధర 'నానృతా ద్దుష్కృతం పర?' మనుచు
నుఱువడి మ్రోయుచు నుండు వేదములు.
నాలును ఓష్ఠలు నర్థంబు నెపుడుఁ
గాలిసంకెల లెల్ల కడలను బలికి.
మఱచియు వీనిపై ననుష్కృతి సేయ
ఱెఱుక గల్గిన ధీయు లెల్ల కాలంబు.
వక్రంబుగా నాడ వలదు నన్నిపుడు,
విక్రయింపఁగ వేళ వచ్చెను." మనుచు
ముదమునఁ జాఁగిలి మ్రొక్కి హస్తములు
నదియు మొగిడ్చి, నా కళ్యాణిఁ జూచి;— 260

జట్టిగాన్=విక్రేయముగా. బారిన్=ఆపదను. పాఱునకున్=బ్రాహ్మణునకు. పొలియుట=నశించుట. అనృతాత్ పరం దుష్కృతం న=అసత్యమును మించిన పాపము లేదు. ఉఱువడి=నిశ్చయముకలదై.

'వనజాక్షి, నిను వాఁడు వనవీథిఁ గూల
ననుమతించిన నాకు నఘటితం బెద్ది!
నా కఠినంబున నిట్టి నలఁకువ వచ్చె;
నా కఠినంబున నిట్టి నగుఁబాటు పుట్టె.
సౌఁదిఁ బెం పెసఁగు రాజులదేవు లెల్లఁ
బరుసడిఁ గనుసన్నఁ బనులు గావింప
నురువైభవంబుల నుండు ని న్నిప్డు
పరవుగ నమ్ముకో వలసె నే మందు!
నీయట్టికులసతి నీయట్టిసాధ్వి
నీయట్టిప్రియురాల నేఁటితోఁ బాప 270
సమకట్టెనే పాపజాతిదైవంబు!
కమలాక్షి నా పూర్వకర్మ మెట్టిదియొ?
లక్ష్మి నై కోఁగదు లబ్బ, నా కిట్టి
దిక్కు దప్పుటకో నా చిత్తంబు మిగుల?
ననదనై ని న్నెప్పు డమ్ముకొ మ్మంచు
ననుమతిఁ జేసితి నకట! నా గుండె
తూలదు వ్రీలదు తునియలై పోవ
దోలంపుముద్ద గా దో పువ్వుబోఁడి!
వనజాక్షి, నినుఁ గూడి వర్తించు ఘోర
వనములు శృంగారవనములు నాకు; 280
పరగ నీ వున్న కోమల తృణశయ్య
తగ హంస తూలికా తల్పంబు నాకుఁ;
గలకంఠి, నీ పొందు గల గిరిగుహలు
కలిత మణి చంద్రశాలలు నాకు;

అఘటితంబు=అసాధ్యము. పరుసడిగ = క్రమముగా. పరవుగ = దాసినిగా. ఓలంపు=ఓలగందంపు. చంద్రశాలలు=మేడలు.

మలయజగంధి, ప్రేమమున నీ వొసఁగు
ఫల కంద మూలముల్ బహువిధాన్నములు;
జలజాక్షి, నేఁడు నా సామ్రాజ్యలక్ష్మి
తొలఁగి పోయిన రీతి దోఁచుచున్న దియు.'
ననుచు నాందోళింప నతినిఁ గ్రోధమునఁ
గనుఁగొని మఱియు నక్షత్రకుం డనియె.— 290
" భూమీశ, మాటలఁ బ్రొద్దుఁ బుచ్చెదవు.
తామసం బేల? నిత్తఱి నా వేది
తనుసోఁ బాయఁగ లేక తల్లడించినను,
మరి యుపాయము సెప్ప మా ధనంబునకు.
బాగు సేయక పత్ని జట్టిగా నిచ్చి,
నా గురునాథు ధనంబుఁ జెల్లింపఁ
జెచ్చెర లేచి వచ్చెదొ గదో కడను?
' వచ్చెద నో మౌని వైళంబె!' యనుచు,
నాసలఁ బెట్టి నన్నడఁగింప వలదు.
చేసాలు చేయక వేగ లెమ్మ" నుచుఁ, 300
చేపట్టి తివియ వచ్చిన;—వాని తెగువ
కా వసుధాధీశుఁ డాత్మలో రోసి,

—. హరిశ్చంద్రుఁడు ఆలిని అమ్ముటకు తిరుగుట .—

నిముసంబు నచ్చోట నిలువక కదలి,
రమణి నమ్ముటకు నై రాజమార్గమునఁ
జనుదెంచు నప్పు;—డాజానుబాహులును
బెను పొందు మూఁపులుఁ బీన వక్షంబు

మలయజ=చందనమువంటి. ఆందోళింపఁగ=సంశయింపఁగా. ఆజాను బాహులును=మోఁకాలివఱకుఁగల చేతులును. తామసంబు=విలంబము. ఏది=కోల్పోయి-లేక. కడమఁగ=కడవఱకు. పీనవక్షంబు=బలిసినఱొమ్ము.

నురుతరస్కంధంబు నొఱపగు మేను
నా నత సింహాసన స్థితు భంగి

— పురజనులు హరిశ్చంద్రుని వర్ణించుట. —

నమరార, జెప్ప నాశ్చర్యక మూర్తి, —
పురజను లాత్మలోఁ బొదలు వేడుకల 310
నీ చంద మీ యంద మీ రాజసము
నీ చూపు నీ యేపు నీటి తేజంబు
నీ పెంపు నీ సొంపు నీ ప్రతాపంబు
నీ పోఁడి మీ వాఁడి మీ భుజాబలము
నెంచ నాశ్చర్యమౌఁ జెన్నుఁడౌఁ గాక.
నిందుకళాధరుం డితఁడు గాఁబోలు;
నిందుకళాధరుం డితఁ డగు నేని,
నందివాహనము పినాకంబు నేది?
కరిశోలు ఫణాల కంకణ హారములును
జాలుఁగఁ గన్నను వాఁడి శూలంబు నెవ్వి? 320
కరి రాజ వరదుఁడు గాఁబోలు నితఁడు;
కరిరాజవరదుఁ డీఘనుఁ డగు నేని,
గరుడవాహన మెద్ది? ఘనత మైఁ జుట్టి
సరసను నిజ శంఖ చక్రము లెవ్వి?
పురుహూతుఁ డీఘనభుజుఁడు గాఁబోలు;
పురుహూతుఁ డీఘనభుజుఁ డగు నేని,
యిక నొందఁగా వెల్లయేనుంగు నేది,
కర మొప్పు నల వేయి కన్నులు నెవ్వి?

ఉరుతరస్కంధంబు = మిక్కిలి గొప్పకంఠపీఠము. ఒఱపు = అందము. కరిశోలు = ఏనుఁగు చర్మము, పురుహూతుడు = ఇంద్రుఁడు. మనసిజుఁడు = మదనుఁడు,

మనసిజాఁ డీ మహామహుఁడు గాఁబోలు;
మనసిజాఁ డీ మహామహుఁ డగునేని, 330
ననవిల్లుఁ బుష్పబాణంబులు నెవ్వి?
చన త్రిప్పఁగాఁ గీరజయ వాజి యెద్ది?
యిటుఁగా దీతని; నెసఁగు తేజంబు
మాఱుపట్టి చెప్పక మాఁడిక్కు మన్నాఁడు.
పఱఁగ నీ విభుపదపంక్తి జూపలను
బరికింపుఁ డివె సార్వభౌమ చిహ్నములు.

— పౌరస్త్రీలు చంద్రమతిని వర్ణించుట. —

మరి చూడ గన్ను యీ మానినీమణిని—
దొర పుచ్చు నద్దంబుఁ దెగడెడు మోము,
జాతి నీలపు రంగు జడిపించు కురులు,
లేఁత చందురుఁ బిసాళించు నెన్నుదురు, 340
మదచకోరములతో మలయు నేత్రములుఁ,
గొదను తేళ్లకు సిగ్గు గొలిపెడి చూపు,
విరుల విండ్లకు నమ్ము వేసిన బొమలు,
సరస సంపకము మెచ్చని నాసికంబుఁ,
దెలి మొల్ల మొగ్గలఁ దెగడు పల్వరుస,
పులకండ మెలికెడు బొమ్మంచు మోవి,

మహామహుఁడు = గొప్ప తేజముగలవాఁడు. నన = పూవు. కీరజయవాజి = చిలుకయనెడువిజయాశ్వము. తెర = గొనెన - పుచ్చు = తోలఁగించు. పిసాళించు = తిరస్కరించు. మలయు = మార్కొను. అమ్ము వేసిన = బాణముతో వేటువేసిన. పులకండము = కండచక్కెర. బొమ్మంచు మోవి = ఎఱ్ఱని పెదవి.

చీఁకటి విరియించు చిఱునవ్వుఁ, బసిఁడి
* రేఖలతో నెదిరించు చెక్కుళ్లుఁ,
కంతు †సంతున బొమ్మ గట్టిన గళము,
దంతి కుంభముల నదల్చు పాలిండ్లు, 350
చిగురు టాకుల నిరసించు హస్తములు,
గగనంబుతోఁ బరిఘాణించు నడుము,
తేఁటి రెక్కల దండఁ దెగడు నూఁగారు,
వాటమై త్రొక్కి నిల్వఁగ వచ్చు పిఱుఁదు,
లనఁటికంబముల గయ్యాళించు తొడలు,
ననవిల్తు కాహళల్ నగు చిఱుదొడలుఁ,
గెందామరల నేవగించు పాదములు.
సుందరి గా దిది సొబగు రాయంచ;
యంచ గా దిది నడ పాఱు క్రొమ్మించు;
మించు గా దిది రాచ మెచ్చుల ప్రతిమ; 360
ప్రతిమ గా దిది పచ్చి పగడంపు లతిక!
లతిక గా దిది నవ లావణ్య సరసి,
సరసి గా దిది పుష్పచాపుని శరము;
శరము గా దిది రతి సవరించు చిలుక;
చిలుక గా దిది వికసించు చెంగల్వ;
కలువ గా దిది చంద్రకళ వంటి చెలువ.
చెలువ యీ గతి విలసిల్లఁగా వలయు;
వలయుఁ గాంతల కిటు కలెఁ బుట్టు గలుగ.'

కంతుసంతునన్ = మన్మథునిశంఖమును. బొమ్మగట్టిన = అవమానించిన. దంతి = ఏనుఁగు. పరిఘాణించు = ఎదుర్కొను. తెగడు = నిందించు. గయ్యాళించు = ధిక్కరించు. నడపు = నడక.

---

* '...మురాళించు చెక్కులును' అని యొక పా. † 'సంతుకు' అని. వ్రా. ము.

వాతప్పక్ = న దొరవ్వాను —..

— రాజు చంద్రమతిని అమ్మఁ జూపుట. —

నని ప్రజ దర్శింప నారాజు పలికె.—
'వినరయ్య, చెప్పెద; — విశ్వంబులోనఁ 370
గొనియాడఁ దగు భాను కులమున నేను
జనియించినాఁడఁ, ద్రిశంకు నందనుఁడ
సార్వభౌముఁడ హరిశ్చంద్రుఁ డన్వాఁడ.
సర్వ సర్వంసహా చక్రంబు నెల్ల
నా కౌశికున కిచ్చి యాతనికి మున్న
మేకొన్న ధనముకై మెలఁతి నమ్మెదను.
సన్నుత బహు వేద శాస్త్రాది కళల
నెన్నిక కెక్కు మహీసురులార,
శరణన్న మున్నెట్టి శత్రువు నైనఁ
గరుణించు నుత్తమ క్షత్రియులార, 380
కోటికిఁ బడగెత్తి కోరు వస్తువులు
పాటించి యొసఁగు సంపాసాములార,
మగఁటిమి నని మొన మార్కొని పోరి
పగఱను వెన్నని భటముఖ్యులార,
కట్టల్క వేటుగా వడి వ్రేయు
గట్టడి బిరుదుల రాహుత్తులార,
పతి హిత సాహస బహువిధోపాయ
చతురులై నుతి కెక్కు సన్మంత్రులార,
జనపదులార, యో సామంతులార,
ధనపతులార, యో తగు దొరలార,— 390

సంపాసాములార=వణిజులారా. మగఁటిమిన్ = శౌర్యముతో.
అని మొనన్=యుద్ధాగ్రమునందు. గట్టడి=బెట్టిదమయిన.

పసిఁడి గేదఁగి రేకు పస మించు మేని
కసుగను కోమల నిత్తు కానరయ్య మీరు;
తామరపువ్వు నదల్చు నెమ్మోము
కోమలి నమ్మెద కానరయ్య మీరు;
నాసి క్రొమ్మించు రాణించు కన్గవల
గాసికుడి నమ్మెదఁ గానరయ్య మీరు;
* మృగరాజునకు బొమ్మ మెట్టిన నడుము
చిగురాకుఁ బోఁడి నిచ్చెదఁ గానరయ్య;
కలహంసలకు నశక్యమైన నడపు
మెలఁతుక మీరు నమ్మెదఁ గానరయ్య; 400
తగవు మీఱఁగ నన్ను దయఁ జూడరయ్య;
తెగడక నా కొక్క దిక్కు గారయ్య;
యలుగక నామాట లాలింపరయ్య;
చెలఁగి [illegible] య్య.' —
యని దైన్య మేర్పడ నమ్మహారాజు
దనపత్ని నమ్ము దుర్దశఁ జూచి పౌర్క

—. పౌర వాక్యములు .—

వాడవాడల నెల్లవారలు గుములు
గూడి యశ్రులు జడిగొనఁ దమలోనఁ, —
" కటకటా! యిట్టి వెంగలి రాజు గలఁడె?
పటుమాయతపసి యే మనలు కొల్పినను' 410
నెమ్మదిఁ దన యేలు నేలకుఁ దోడు
సొమ్ము లన్నియును నిలుమాఱఁగా నిచ్చి,

పసిఁడిగేదఁగి=పచ్చమొగలి. అశక్యము=అసాధ్యము. పత్నిక= భార్యను. అశ్రులు=కన్నీళ్లు. నిలుమాఱు=నిలువుదోఁపుడు.

* '...బొమ్మ పెట్టిన...' '...బొమ్మ నెట్టిన...' అని పూ. ము.

యమ్మెదఁ గడపక్కై యాలిఁ గొండ దాఁటెనుఁ.
దమ్ము మాలినయట్టిధర్మంబు గలదె?
యివ్వసుంధరఁ బుణ్య మెంతయుఁ జేసి
యెవ్వఁడు బొందితో నేఁగెఁ దివికిఁ?
జదువులు విని, వీఁడ జనుఁగు సౌఖ్యంబు
మది నమ్మి, బ్రతుకు బ్రాహ్మణునకు నిచ్చెఁ!
పనుపడ మొగిలులోపలి నీళ్లు నమ్మి
దోన నీళ్లుఁ జల్లు వేఁదుఱు లెందుఁ గలరె? 420
తగులు వొడ్డులు దగ లని మున్నె కోసి
పాలించి నట్టి నిస్సంగుని నైనఁ
జేసిన నేరమి చేసేతఁ గుడువఁ
జేసి యీ బూమెలు సేసె దైవంబు.'
అను వారుఁ, మఱి కొంద 'ఱకట! యీరాజు
నన నేల? విప్రుల కవని వల్లభులు
దగిన దానము లీరొ? ధన మియ్యఁ గోరరొ?
పగ గొని యీరీతిఁ బట్టి యా యఱ్ఱని,
దార లెక్కలకు నై తనువులు వెట్టి,
దారల నమ్మించి, ధనములు గొనెడి 430
కఠినచిత్తులు లేరు గాక లోకముల?
* హఠ మేల నృపులతో యమివరేణ్యులకు?

వసుంధరన్ = భూమియందు. పనుపడన్ = నిశ్చయముగా. మొగిలు = మేఘము. దోన = కొండమీఁది నీటిపల్లములోని. చల్లు = పాఱఁ జల్లిపోఁగొట్టు. వేఁదుఱులు = వెఱ్ఱివారు. తగులు = తగులాటము. బూమెలు = మాయలు. అఱ్ఱు = మెడను. దార = ధారావత్తముల. దారలన్ = భార్యలను. హఠము = పట్టుదల. యమివరేణ్యులకున్ = మునిశ్రేష్ఠులకు.

* 'గగ మేల నృపులతో సంయమీంద్రులకు?' అని వ్రా. ప్ర.
ఇందు గగ మనఁగా శౌర్యమని గ్రహింప వలసి యున్నది.

వెడమతు లైన యీ విప్రులఁ జూడ,
వడి ముడిగాఁ జొచ్చి వారి వెఱ్ఱుదురు.
ఉపకార మొకటికి నొనరింపవారి
కపకార మొనరింతు రెప్పుడు కడఁగి.
యల గుజ్జ వడుగు మూఁ డడుగుల నేలఁ
దొలితొలి బలి వేఁడి తుది నెట్లు సేసె?
మఱి కశ్యపాది బ్రాహ్మణు లిల గొల్లఁ
బఱశురాముని చేతఁ బడసి యా ఘనుని 440
నుదధిలో నైనఁ గా లూఁదఁగ నీక
కదలి పోఁ దోలరె గజిబిజి సేసి?
యిపు డన్న నేటికి నీ కౌశికుండు
తిపిరి విప్రుఁడు గాక తిరిగెను నాఁడు
సొలపు దీఱఁగ వసిష్ఠుని యింటఁ గుడిచి
తొలఁగి పోవుచు నెన్ని దోసఁగులు సేసె?
నిదె మహీతల మెల్ల నేలు నీ రాజుఁ
జెదరక యేడు చేట్లను జెఱిచి
పోనీక బందెలఁ బొరలించి తపసి
దానవుండై నల్ల ద్రావుచున్నాఁడు! 450
కడఁగి పీఁకుఁగవీఁడఁ గంటఁబో వెట్టి
కుడువఁగాఁ జూచు కసిమ్రుత్రిగాఁ డీతఁ!

వెడ=కుటిల. ముడిగాన్ = ముడ్డిగుండ (అతి వినయముతో).
గుజ్జవడుగు=వామనుఁడు. ఉదధిలోన్=సముద్రములో. గజిబిజి=అల్లరి.
సొలపు=శ్రమ. దోసఁగులు=చెడుగులు. ఏడుచేట్లన్ = సప్తవ్యసనముల
చేతను. బందెలన్=నిర్బంధములచేత. దానవుండు=రాక్షసుఁడు. నల్ల=
నెత్తురు.

ఏడి నెవ్వను లేక యీ రాజు తలనె
వూడెనే యీ బలుగుత్రెంపు టప్పు!'
ననఁగ; నంతొక కొంద 'అద్దిరా! చేటు!
ధనికుల మని ప్రల్లదంపుఁ బెంపునను
రాజులు వాటించు రాణివాసముల
నూజతో నూడిగం బొనరింపఁ దమకు
* పరవులఁగాఁ జేసి పరుస వర్తింపఁ
బురిలోనఁ బులుకాసిపురుషుల తరమె! 460
కరి రొంపిఁ జిక్కినఁ గప్పలు నెక్కి
కరి మోత్రుఁ గాక, నూకిఁ మెట్టు లోపు!
ధర నింతవాని దుర్దశ నివారింప
నను లోపునర విశ్వనాథుండు దక్క!'
నని యాని వగచుచు, నశ్రువు లొలుక
మును చిన్నఁబోయిన మోములు వంచి,
మరి నిల్వఁ జాలక మందిరంబులకు
నరిగి, శోకాగ్నుల నలయుచున్నంత; —

—. కాలకౌశికుఁడు. —

నాపురి కౌశికుఁ డాజ్ఞచే మున్నె
కాఁపురంబుగ నుండి కపటమార్గమునఁ 470
జెనఁటి విప్రునియాపుఁ జేకొని మిగుల
నను వొందఁ జయించు నా కలిరాజు -

గ. త్రెంపు=దట్టమయిన. ప్రల్లదంపుఁ బెంపునను = పెనుగావరము చేత. రాణివాసములకు = రాణులను. ఊడిగంబు = సేవ. పరవులఁగాఁ = పరిచారికలనుగా. పులుకాసిపురుషుల = పచ్చి తక్కువపురుషులకు.

* 'పరవునుగా' అని వ్రా. ము.

తలఁప నింతిం తని తన ధనంబునకుఁ
గొలఁది గాదని సెట్టి కొడుకులు దన్ను
వారిక నడుజాము వచ్చి వేఁడినను,
కోరిన ధనములు 'కొండు కొం' డనుచు
నక్కఱగండఁ డై యప్పు టప్పటికి
వెక్కసంబైన నూర్లు వేలు న ప్పిచ్చి,
ముట్టఁ జిక్కిన వేళ ముట్టి చేపట్టి
కట్టడై తిరిగి పత్త్రంబులు గొనుచుఁ, 480
బెట్టి వచ్చినఁ గల్ల సెనపులు పెనఁచి
తిట్టి వారును దానుఁ * దిరితీపు లాడి,
'మటుమాయలాఁడు, కంబళపురీషంబు,
పటికిందలపిల్లి, పట్టిన † దొమ్మ,
దుగ్ధకష్టుం. డాని చూపులు దెగడ,
బద్ధకంబుగఁ బెక్కు బాసలు సేసి
వృద్ధి మీఱఁగఁ జక్రవృద్ధిని మాస
వృద్ధిని లెక్కించి వెస నప్పు వెత్తి,
కాలకౌశికుఁ డనఁగాఁ జేయు వడసి,
కాలీచఁ జనుచు శీఘ్రముగ నింటింటఁ 490

నడుజాము=అర్ధరాత్రమున. చిక్కిన=కృశించిన-అప్పు పొత్తిగా తీర్పలేకపోయిన. ముట్టఁజ=(చేతిలో) ద్రోయఁదగినట్లుగా. కట్టడి = కఠినుఁడు. పెట్టఁజ=చెల్లించుటకు. తిరితీపులాడి=పెనఁగులాడి. కంబళపురీషంబు=కంబలి కంటిన మలము - వదలదు - అసహ్యము. పటికిందలపిల్లి=చలము పట్టినపిల్లి. పట్టినదొమ్మ=తగిలినట్టి దొమ్మసంకటము. బద్ధకంబుగఁజ=సత్యమని. బాసలు=ప్రమాణములు. వృద్ధి=వడ్డి. చక్రవృద్ధిని=వడ్డికివడ్డిని. మాసవృద్ధిని=నెలవడ్డిని. కాలీచఁజ=కాలిసంకరతో.

* 'తిరితీపులాఁడు' అని ఒకముద్రణమున. † 'దొబ్బ' పా. ‡ కూంసకుండను.

బాయక పంచాంగ పఠనంబు సేసి
యాయవారము లెత్తి యతిదైన్య వృత్తి
నడిగిన ధాన్యంబు లవి వేఱు వేఱ
* ముడిచిన మూటలు మూఁపుపై వ్రేలఁ;—
దోలు నస్థులఁ జిక్కి తూఁగాడు మేనుఁ,
బేలు రాలెడు సిగ, పెడతలఁ గణితి,
పిల్లికన్నులుఁ, గాఱుపిఁచుమీసములు,
నుల్లిగడ్డంబు, నత్యుగ్రదృష్టియును,
దళమైన పట్టెర్ఘనములు, వ్రేళ్ల
నలిచిన దర్భలు, నుదుటిపై బూరుసు, 500
నెఱిగా నోరును, వెలి కుటికిన పండ్లు,
† నలువు దోవతియు, పంచాంగంబుఁ, ముష్టిఁ
బట్టిన కరతిత్తి, పత్త్రాల సంచి,
నొటిగిన గొడుగును, నుసి రాలు కోల,
విడువక గోహత్య వ్రేలుచు నులుక
ముడిచిన రాఁజా మోమును, గల తన్ను—
'నదె నచ్చె నడ పేమఁ గా'నుచు నంతంతఁ
గదియుచు న్నే ప్రస్తుకంపుఁ గడని
తొలఁగుచుఁ బురజనుల్ తుప్పఁ నుమియఁ,
బలుమాటఁ గేలఁకులు పలికించుకొనుచు, 510
'నెవ్వఁడు నవృత జాతుఁ, డెవ్వఁడు నష్టుఁ,
డెవ్వఁడు దుర్వృత్తుం డీప్రాణిఁ ?

కులు=కలుచ. నలిచిన=నలిపెట్టిన. బూరుసు=కణితి. అలువు=శిథిలమయిన. కరతిత్తి=వస్త్రపుచేసంచి. ఉసి=పుప్పి. ప్రస్తుకంపుకంపు=దుర్గంధముగల. నృతజాతుఁడు=నచ్చిపుట్టినవాఁడు. నష్టుఁడు రోగి.

* 'ముడిచిన బట్టలు' † 'అరిగ' వ్రా. ము.

ప్రేతవాహకునిగాఁ బిలువ లేకున్న,
ప్రాఁతిగా వెడలింప బడుగులు లేవు,
బొమ్మరాకాసుల భోజనమ్ములకు
గమ్మని ప్రార్థింప రాఁ డొక్కఁ డుండుఁ,
బిండికుండలు నెయ్యి బెల్లంబు పప్పు
గండశాంతులఁ దృప్తిగాఁ జేయ లేదు,
సప్తకంబులఁ బాయసము నెయ్యి పెరుఁగు
తృప్తాః స్త గా జొట్టి త్రేన్పంగ లేదు, 520
కడికడి కొక మాడ గ్రహణకాలముఁ
గడి వీడ దోఁగిలి గదలించుకొనుచు
బరు లుబ్బఁ బృష్ఠోష్ఠపర్యంతముగను
బెరుఁగు గంటకము పేర్పేఁడు దిన లేదు,
లేదో మృత్యువు? చంప లేఁడో జముండు?
కాదేని, చావులు గలి వాయె జగతి.
నీ కొట్టికకు విప్రుఁ డెట్లు చేరడిని?
గైకొని బ్రతుక నే గతి గల దింక?
మూఁకలై జనులు నిర్మూల మై చనిరో?
కాక, నా వీనులఁ గవిసెనో చెవుడు? 530

ప్రేతవాహకునిఁ గాన్=పీనుఁగును మోయుటకై. ప్రాఁతి = అధికము. బడుగులు = శవములు. గండశాంతులన్=గండము శమించుటకై చేయుసంతర్పణలయందు. సప్తకంబులన్=ఏడుగురను బిలిచి పెట్టుశ్రాద్ధములందు. 'తృప్తాః స్థ' గాన్ = 'తృప్తుల రగుఁడు' అనునట్లుగా. మాడ=అరవరహా. బరులు=ప్రక్కలు. పృష్ఠ ఓష్ఠ పర్యంతముగను=మూడ్డిమొదలుకొని పెదవివఱకు. పేర్పేఁడు=కడుపులో ఒకటిమీఁద నొకటిగా పేర్పఁ గలిగినంత. కొట్టికకున్=కుగ్రామమునకు.

శ్రుతిసుఖంబుగ నతి శుష్కరోదనము
వితతింబుగా నేఁడు విన రాద దేల?'—
నని తల పోయుచు; నా హరిశ్చంద్ర
జనవాథు మాటల చంద మాలించి
'చిక్కెఁ బో! నేఁడు నా చే మత్తికాఁడు!
చిక్కులఁ బెట్టి కాశికని మెప్పింతు;
వెదకఁ బోయిన తీఁగ విస్మయం బొదవఁ
బదములఁ దగిలె నాభాగ్యంబు కతన!
బెదరించి వీనిఁ ఖేద మొందించి
యుదరి పోఁ దోలుదు నుర్వీశు నొండె; 540
మనసులో దయ పుట్టి మాటలు వచ్చి,
పనికడి బోధించి, భార్యను గలఁచి,
యింతి నమ్మక యుండ నిపుడె మాన్పింతు;
నంతట మితి దప్ప నడఁగు సత్యంబు.'—
అని మదనులు మోవ కతి సంభ్రమమున
* గునుకుచు, సందడిఁ గోపంబు నిగుడ,
మూఁగిన ప్రజఁ గోల మొత్తి దట్టించి
లోఁగక పాయఁ దోలుచుఁ, జనుదెంచి,
తన ప్రోల నిల్వ:—నాతని జన్నిదములు
గనుఁగొని విప్రుఁడు గాఁబోలు ననుచుఁ 550
జే యెత్తి మ్రొక్కెను; జిఱునవ్వు నవ్వి
యా యవనీశుతో నా విప్రుఁ డనియె.—

శుష్కరోదనము=వచ్చినవారికై వ్యర్థమయిన యేడ్పు. మత్తికాఁడు=మూర్ఖుఁడు. ఉదరి=అదరి. ఇంతిక్ + అమ్మక. గునుకుచున్=కొలఁదిగా పరుగిడుచు. సందడిక్=జనులగుంపులో.

* 'కునుకుచు' అని యొక ను.

—కాలకౌశికుఁడు చంద్రమతిని విలుచుట.—

'గుఱుకొని నిన్ను నీ కులమును దెలిసి
సతి కాని దీనింప మాకు దోసంబు.
నీ వెవ్వఁడవు? సరి నీకుఁ జే టేమి?
ఈపద్ధ సతి నమ్మ నేయక్క టీ దశ?
ముడుఁగక వాతఁ గ్రొవ్వులుకొంగఁ గుడిచి,
గడిపోతువలె మేఁకకడెంపు వెంచి,
కసవుఁ గట్టెలు మోయఁ - గాయ పండ్లమ్మఁ -
బసులజంగిలి గాయఁ - బాలేరు నెన్నఁ - 560
గొలమాలి, మ్రుచ్చులఁ గూడ, మూఁకముఁ
జేఱ వట్టి తెచ్చిరి చెలువ నాలనము
మొఱఁగి యీ రీతి నమ్ముట మాకుఁ దోఁచె;
నెఱిగి రేఁ దెఱువు లిప్పుడె పట్టి
కొలుతఁ బట్టుదు. రోరి, కోపులి విడిచి
పఱచి నీ ప్రాణముల్ బ్రతికించుకొనుము.
కాదేని వరవుడుఁ గా దాని నోసి
మోదంబుతోడ నీ మునిత మా కొసఁగు.
మొనయుంగ నీతప్పు లేము సహించి
కొని కాచెదము బ్రహ్మ కోపము వచ్చినను:— 570
అని పెక్కు దుర్భాష లాడెడు విప్రుఁ
గనుఁగొని విభుఁ డాత్మఁ గలఁగ కిట్లనియె.—
'అఱసి చూడఁగ నేర నకట! దురాత్మ,
పరిణామములు బహుభాషలే కాని.

గుఱుకొని=యత్నించి. గడిపోతు=ఆఁబోతు. జంగిలి=సమూహము. వరవుడుగాఁ=దాసినిగా. పరిణామములు=కలుగులు.

జగతిపై సూర్యవంశమునఁ బ్రశంసి
జగతీశునకుఁ బ్రశస్తంబుగాఁ బుట్టి,
యే రాజ్య మొనరించు నీ కాలమునకుఁ
జోరశబ్దము చెవి సోఁక నీచేత.
నతి బ్రాహ్మణుఁడు వచ్చి మఱుఁగుఁ జొచ్చినను
దఱలక రక్షింపఁ దగుఁ గాక, మాకుఁ 580
బరభయంబునఁ జిక్కి పాటి నీ మఱుఁగుఁ
జొరఁబాఱ దగునె? యీ చొప్పున నేని,
బాణాసనం బేల? బాణంబు లేల?
ప్రాణంబు లేల? కృపాణంబు లేల?
ప్రబల సత్తేభ కుంభస్థల మాంస
కబళ సహోల్లాసి కంఠీరవంబు
ముదిసిన నాఁకొన్న ముట్టఁ జిక్కినను
బొదలు మాంసము డించి పులు మేయఁ జనునె?
దారుణ కరవాల ధారా హతారి
వీర కోటీర నవీన మాణిక్య 590
రంగవల్లీ రణరంగ విఖ్యాత
సంగత విజయరమా కరగ్రహణ
శస్త మైనట్టి యీ క్షత్రియోత్తముని
హస్త మేరీతిని నలవడుఁ గృషికి?

బాణాసనంబు=విల్లు. కృపాణంబు = కత్తి. ముట్టన్=పడఁద్రోయఁదగినట్లు. చిక్కినన్=కృశించినప్పటికిని. పులు=గడ్డి. దారుణ=క్రూర మయిన. అరివీర = శత్రువీరులయొక్క - కోటీర = కిరీటముల యందలి. విఖ్యాత=పొగడఁబడిన. గ్రహణ = పాణిగ్రహణముచేత. శస్తము = నుతింపఁబడినది. కృషికిన్=దుక్కికి.

నడి నుక్కుదాయంబు వచ్చుచో ధైర్య
ముడిగిన దైన్యంబు నొందిన నగరె ?
మున్న విశ్వామిత్త్రి ముని ముఖంబునకుఁ
బన్నుగా నే నొసఁబడు ధనంబునకు
మితిఁ జేసి చెల్లింప మేకొని వచ్చి
సతి నమ్మెదను హరిచంద్రుఁ డన్వాఁడ. 600
జాలము లేటికి నెందు సుద్దులు మాని
తొలఁగుము; నా లోని తుందుడు కార్పఁ
గలవాఁడ వేని నిష్కములు వేవేలు
వెలఁదికి విలువగా వేవేగ యిమ్ము.'
నావుడు.—విప్రుఁ డానరనాథుఁ జూచి,—
"భావింప నీ వాక్య పద్ధతిఁ గొంత
నిజము గానఁగ వచ్చె నీయెడ మాకు.
విజయోస్తు, భూపాల, విను మొక్క బుద్ధి:
నప్పులు గాని శ్రోమనములు గొన్ని
చెప్పెద నా మాటఁ జేసెద వేని;— 610
తన డంబు దప్పక ధనికుల యిండ్ల
కనువునఁ జని, వారి కనురాగ మొదవ
క్రొత్త మ్రొక్కులు మ్రొక్కి - ప్రియములు పలికి -
నెత్తిఁ జేతులు వెట్టి - నిక్కముల్ నొడివి -

ఉక్కుదాయంబు = గొప్పయిడుమ. మితి = గడువు. మేకొని = ఒడంబడి. జాలములు = దౌర్జన్యపుమాటలు. తుందుడుకు = సంతాపము. నిష్కములు = వరహాలు. పద్ధతిన్ = సరణిచేత. డంబు = స్థితికిమించిన వేసము. అనువునన్ = ఉపాయముగా.

తెరలఁ దియ్యని పండ్లతీపులు మరపి -
చరణసేవలు సేసి - చనవులు మెఱసి -
యిమ్ములఁ దనపేర్మి నెంతయుఁ జెప్పి -
నమ్మికఁ బుట్టించి - నయములు సేసి -
గడుసరి మనసులు గరఁగించి పుచ్చి -
జిడికిరంతలు గట్టి; చెవి యూన కున్న; — 620
బోలుసొమ్ములు, లక్కపాదవులు, గాజు
జాలమాయా పసిండి జలపోసనములు
లోహచితంబులై లోలత మించు
నేహారంబులు గొన్ని నీలాల నసున
గుప్తంబుగా రాత్రిఁ గొనిపోయి దీప
దీప్తిఁ గ్రొమ్మెఱుంగులు దీపింపఁ బట్టి,
'రాజాలచెవిఁ బడి రవ్వ గాకుండ
నోజతో నివి దాఁపు డొం డెడ.' ననుచు
మొఱఁగి, మొఱంగిన ముద్రగా వైచి,
తెలుచుగా లక్కముద్రలు మీఁద నొత్తి, 630
యాపీతంబులు వెట్టి, యవి దక్కమితులు
సాహసంబునఁ బల్కి, సాక్షులఁ బెట్టి,

తెరలన్=కబళమునందు. మరపి=అలవాటుపఱిచి. గడుసరి = కఠినములైన. ఇమ్ములన్ = ఉపాయములతో. జిడికిరంతలు=మోసపుమాటలు. లక్కపాదువులు=లక్కగ్రుక్కిన నగలు. గాజు=గాజుతోఁ జేయఁబడిన - జాలమాయ=ఇంద్రజాలపుమాయవంటి- పసిఁడి జల పోసనములు - బంగారు నీటిమెలాములు. లోహచితంబులు = ఇనుముతోఁ జేయఁబడినవి. నేహారంబులు=మణిహారములు. దీప్తిన్ = వెలుతురునందు. ఓజతోన్=జాగ్రత్తతో. మొఱఁగి=మోసపుమాటలుపలికి. మొఱంగిన =గుప్తమయిన. ముద్రగాన్=మూటగా. ఆపీతంబులు=తాకట్టులు.

ప్రబలంబుగా వడ్డి పాలిచ్చి మున్న
* కుబుసంబులోఁ జే సంగుప్పనందముఁ
నమ్ముగాఁ దీసి పిరాయప్పని కొన్ని
యచ్చికబుచ్చిక లాడి, పత్త్రియులు
నెంటక యిచ్చి, యా క్రియ నొల్లు వేలుఁ
† గంటఁ బిసక గట్టి క్రక్కొని; § సాల
లందుఁబోతులఁ దఱలాగు నెఱ లక్క
బండిలఁ గొండలఁ బాటించి తెచ్చి, 640
టక్కు పూఁటతాఁటులు సేసి ధనము
చక్కఁగఁ గైకొని; — సాగిఁ పిరపఁ,
దఱబాసి వెలిసి క్రంతకుఁ దీసి దా
నినముఁ జెదరక, మాఁరంగఁ బడిచి,
కట్టుఁ గొట్టును బడి కరకరిఁ గొచ్చి,
నెట్టు వెట్టిఁ మోచి, సందియాఁక నుండి,
ఘుటికసిద్ధుఁడు - రాయి గొట్టిఁ గొట్ట -
లటపటకాఁడు - మహామాయలాఁడు -
గడుసు-తుంటరి - జోగి క్రక్కుఁ ముడుసు -
ముడి దిప్పనక్క - ముష్టాటు - పిసాళి 650

కుబుసంబులోన్ = అరచేతుల్లో. కుబు...చందమునన్ = గుప్తముగా. చే=చేయి. లందుఁబోతులన్ = కుత్సితులను. పూఁటతాఁటులు = జామీను మోసములు. క్రంతకున్ = దిప్పకు. కరకరికిన్ = పెట్టెడు బాధలకు. అంకన్ = చెఱలో. ఘుటికసిద్ధుఁడు = పాదరసపు గుళికను మ్రింగిన యోగి. రాయి గొట్టిఁ = మొండి.

---

* ఈగ్రంథమున వ్రాతప్రతులలో 'కుపసము' ఉన్నది, 'కుబుసము' లేదు.
† 'బిసకలు' అను పాఠాంతరమున ఒకలఘువు ఎక్కువ. § 'సదప' అని తా. ము.

బలుకత్తి - రాతికిఁ బాసిన గొంటు —
ఇలలోన కట్టి మహేంద్రజాలకుని
చేపట్ట ధనములు సేయనే మగఁడ?
వాపోవునే పిల్లి కడిఁ దిన్న కోడి?
పిసికిలి మని తారె వేసాన యప్పు
లొసఁగినవా రెల్ల నొల్లక తొలఁగ,
నెమ్మదిఁ దా నుంట నేర్పటు గాక,
యిమ్ముల నీ రీతి నిల్లాలి నమ్మి
దీనత్వమునఁ 'దల దెగఁ బడి యప్పు
పూని దీర్చెద.' నంట బుద్ధిలోపంబె. 660
పెట్టి తేనన మొట్టు పెట్టి బొంకినను
గట్టి నమ్మునె నన్నుఁ గౌశిక మునికి?"
నావుడు:— జలజాక్షి నవ్వి యా రాజు
'వాసిన నీబోఁటి సద్గుణవేద్దలకు
నుపదేశ మొసఁగంప నోపుఁ గా, కిట్టి
విపరీతబుద్ధులు విన నింపు గావు;
బుజ్జగింతలఁ బొరిఁ బొంకుమాటలును
సజ్జాతు లగువారి మాటలు గావు;

జజ్జరకాడ నీ చను త్రోవఁ జనుము. 670
నెరయ నీఁ గొనఁ జేసి నీ కను గట్టి
పరక (?) మాటలు పయింపవు దల. నునినఁ;—

రాతికిఁ బాసిన గొంటు=రాతిదెబ్బకు చెదుగని గొంటుపోఁక.

వాపోవునే - కన్త కోడి. పెట్టక=తీర్పు. సజ్జాతులు = నాజాతివారు.

జజ్జరకాఁడ=సంచకుఁడా.

గాలకౌశికుఁడు భూకాంతుని సత్య
శీలయుఁ గను మదిఁ జిత్రంబు నొంది,
పలుకు నిట్లని:—'మహీపాలక, నీకు
కల నొప్పు నీ దురవస్థలు దొలఁగు
తెరవుఁ జెప్పిన నీకు విరసమై తోఁచెఁ.
పరికించి చూడ నీభాగ్య మెట్టిదియొ!
మాకుఁ దోఁచిన దొకమాట చెప్పితిమి.
కాక నీమతి కింత కంటకం బైన 680
హితవుఁ జెప్పంగ మా కేల? నీ కీర్తి
గతి పుట్టఁ గల దట్టు గానిమ్ము పోఁడ.
నాలి గంగడిఁ బెట్టి యమ్మెను నీకు
జాలి లే దంట! మాకు సంతాప మేల?
కోరిన ధన మెల్లఁ గొ.' మ్మని యెల్ల
వారును జూడ సువర్ణనిష్కములు
రూపించి చాకంబు ద్రోచి చెల్లించి,
భూపాలునకు నిచ్చె భూసురోత్తముఁడు.
కల నొప్పు ముఖపద్మవాసన కగురు
కలికి తుమ్మెదల చెక్కుల గాలిఁ గదలి 690
తిలకించు చంద్రమతీ దేవి కురులు
బలువిడిఁ గృప మాలి పట్టి రాఁ దిగిచి,—
పాపట సెతి తప్పఁ, బయ్యెద జాఱ,
వీఁపున సెతివేణి పెనసి తూఁగాడ,
బదములు దొట్రిల్ల, బాష్పముల్ గాల,
వదనంబు సెమకింప, వాతెఱ గంద,

చాకంబు = వాలుగేసి. తిలకించు = ప్రకాశించు. బలువిడిన్ = అతిక్రోధముతో. సెతి = చక్కన.

ఘనకుచంబులు దాయఁ, గొనసి యాడఁ,
దను వెల్లఁ గంపింప, ధైర్యంబు వదలఁ, —
దివుటమై బెబ్బులి ధేనువుఁ బట్టి
గవిఁ జేరఁ గొనిపోవు కైవడిఁ దోఁపఁ, 700
వాలు గేదనుఁగులు వడఁక నీడ్చుటయు; —
బాల వత్సము వోలెఁ బాయక వెనుకఁ
దగిలి వాపోవుచుఁ దల్లిఁ బో నీక
ఒగియుఁ బయ్యెదకొంగుఁ బెనఁచి చే పట్టి
యాకఁటఁ జంటి కన్నాఁకుచు ముద్దుఁ
గూఁకటి తూఁగాడ గానియుచు నున్న
సుతు లోహితాస్యునిఁ జూచి, భూపాలుఁ
డతిదుఃఖితాత్ముఁడై యశ్రువు లొలుకఁ,
దాలిమి వదలి గద్గదకంఠుఁ డగుచుఁ,
గాలకౌశికునితోఁ గదిసి యిట్లనియె. — 710
‘ కలిమి ధేనువు విక్రయించుచోఁ గ్రేపుఁ
దొలఁగింతురే, తల్లిఁ దొలఁగఁగాఁ జేసి?
నా కులభూషణు నా మూర్తి పట్టి
నీకొమారునిఁ గొను మిచ్చెద నీకు;
విలువ వీనికి వేయి వేలు నిష్కములు,
వల నొప్ప నొసఁగుము వసుధామరేంద్ర.’
నావుడు విప్రుఁ డా నరనాథుఁ జూచి
‘ నీవు సెప్పినమాట నిక్క మంతయును ;
గోవు విల్వఁగఁ జన్నఁ గుడిచెడి క్రేపు
గోవుతోడనె జట్టిఁ గూడి రావలదె? 720

అసి=ఇందుక. తివుట=తమి. గవిక్=గుహను. అట్టాడుచు=మెడ యెత్తుచు. కూఁకటి=జుట్టు. గానియుచున్=నర్తించుచు. క్రేపు=దూడ.

యక్కఱ దీరను నందాక ధనము
నెక్కడఁ గాని తెత్తు రమ్మ రెండైన?
నోడక నఘముల కోర్చి యీ కల్ల
లాడంగ మా జంఘ లదరు చున్నయవి.
చక్క నీ వచ్చిన జాడఁ బొమ్మింకఁ,
జిక్కఁడు కాలకౌశికుఁడు నీ చేత.
ఇచ్చి నాచేఁ గొన నీకుండు నోపఁ;
వచ్చి నా యెదుర బ్రహ్మకుఁ బోఁ రాదు.
పురిలోన బందెల పోతీతఁ డనఁగఁ
బరఁగ నాపేరఁ జెప్పఁగ మున్న వినవె? 730
కాలరుద్రుని నైనఁ గాలుని నైనఁ
గాల మృత్యువు నైనఁ గాల దట్టింతుఁ.
పురుషుఁ డెవ్వఁడు నీకుఁ బూని యన్నిచట
నయదుగా నౌను గా దనువాఁడు గలఁడె?
వీఁడు నా దాసుఁడు, వెలఁది నా దాసి.
యేడఁ బుత్త్రిని నమ్మె డిఁకఁ జెప్పు. మనిన;—
విని యప్పు డా ధూర్తవిప్రునితోడ
మనుజేశుఁ డలుకతో మఱియు నిట్లనియె.—
‘ గానియాడఁ దగువిప్రకులమునఁ బుట్టి
చను నె నీ కిట్టి యసత్య వాక్యములు? 740
ప్రొద్దున లేచి నీ మొగముఁ గన్గొనిన
యద్దినంబున వచ్చు నాపద లెల్ల.
నిన్నొక విప్రుని నిందింప నేల?
మిన్నక తలపోయ మేదినిలోనఁ

జంఘులు = పిక్కలు. అదిరి = అప్పళపడి.

కూడు వడ్డికి నిచ్చి కూర్చెడివారి
జాడ లిట్టివియ. యాశ్చర్య మేమిటికిఁ?
కులము ప్రధానమే గుణము లే కున్నఁ?
గలశాబ్ధిఁ బుట్టదె కాలకూటంబు?
వెడమాట లన్నియు విడిచి, వే యిప్పు
డడిగిన ధనము సయ్యనఁ జౌక మెన్ని, 755
కొడుకుఁ గోమలిఁ దోడుకొనుచు నీ యింటి
కడ కేఁగెదవొ, లేక, కాఱులు వల్కి,
కినిసి బ్రాహ్మణుని శిక్షింపఁ లే రనుచుఁ
జెనఁటి కోడిగములు సేసి పోయెదవు?'
నావుడు;—విప్రుఁ డన్నరపతి కనియెఁ.—
'గావరంబున నోరు గడక నాడెదవు.
చెడి కల్ల లాడినఁ జేరునే ధనము?
కడపట నీకు నక్కఱ దీరదేని,
పన్నుగాఁ గత్తియు బలపంబుఁ బూని
కన్నపెట్టుము సిరి గలవారియిండ్లు. 760
నీచాత్మ, ప్రొద్దున నీవు నా మొగముఁ
జూచితి గాన నా సొమ్ము నీ కబ్బెఁ.
దివిరి నా కులము నిందించి నా గుణము
విస్తరింప నీ కేల? విద్య మందెదవొ?
నను విప్రుఁ డని కాచినాఁడవు గాక,
కినిసి కాకున్న శిక్షింతువే నీవు?

కూడు=తిండికై యుంచుకొన్న ధనమును. కలశాబ్ధిక=పాల సముద్రములో. వెడ=వెఱ్ఱి. చౌకము = నాలుగేసి నాణెములుగా. కాఱులు=దుర్భాషలు. కోడిగములు=తుంటరిచేష్టలు. బలపము=చోర సాధనవిశేషము.

కటకటా! వెఱచునె కాలకౌశికుఁడు
కుటిలవిచార, నీ గూబ జంకెనల?'—

నక్షత్రకుఁడు లోహితాస్యుని గుఱించి తగవు తీర్చుట.

నని యిట్లు బ్రాహ్మణుఁ డా మహీవిభునిఁ
గనలి తర్కింపఁ నక్షత్రకుఁ డనియె.— 770
'వసుధేశ, యీ పట్టి వాగ్వాద మేల?
మసలక మీలోని నలఁకలు వాయఁ,
దగవు గావింతుఁ, బెద్దలు మెచ్చి పొగడఁ,
దగిలి మీ కది సమ్మతం బగునేని.
లక్ష మాడలు దెచ్చి లంచ మిచ్చినను
బక్షపాతము మాకుఁ బని లేదు గాన,
మాట మాటకుఁ బుట్టు మదిని జలంబు,
పాటించి చలమునఁ బ్రబలుఁ గోపంబు,
ప్రాపించుఁ గోపంబు పాపంపుఁ బొత్తుఁ,
బాపంబు నరక కూపమునకుఁ దెరువు, 780
గాన, నీ మది దురాగ్రహమును గొంత
మాని, నా చెప్పిన మాట గ్రహింపు.'
* మని చెప్ప; ముద మంది యా బ్రాహ్మణునకు
మనుజనాథుండు సమ్మతి నిట్లు లనియె.—
'వటుశిరోమణి, భవద్వాక్యంబు మాకుఁ
బటుబుద్ధిఁ దలపోయ బ్రహ్మమంత్రంబు.

గూబజంకెనలక్ = గుడ్లగూబ కంటి బెదరింపులకు. కనలి = కోపించి. నలఁకలు = చిక్కులు. తగవు = తీర్పు. ప్రాపించుక్ = పొందించును. కూపమునకుక్ = బావికి. వటుశిరోమణి = ఉత్తమబ్రహ్మచారి.

---

* 'మని చెప్పి ముద మందు నా' అని పూ. ము.

పన్నిన చీఁకటిఁ బాపి వెల్గింప
సన్నపు దీపంబు చాలదే తలఁపఁ?
చిన్నవైనను బుద్ధిఁ బెద్దవు నీవు;
మన్నించి మాన్పుము మా వివాదంబు. 790
నీవెట్లు చెప్పిన నీ చెప్పినట్ల
కావింతు.' ననిన నక్షత్రకుం డనియె.—
'నిఖిల భూజనులకు నిజము నిష్ఠురము,
ముఖము ప్రక్కింతురు మోవ నాడినను;
పాడి దీర్చుట దొడ్డపని యగు; నైనఁ,
గూడదు పాలించి గోల్పు రాయఁగను.
మాకుఁ దోఁచిన జాడ మానవాధీశ:—
ఈ కాంత విప్రున కీ ఘమ్మునప్పుడు
బాలుఁ డీ జట్టిలోపలివాఁడు గాఁడె?
పోలఁ బుత్త్రిన కింత బాలఁకుక కింత 800
విలువ ధనం బరి వేర్వేఱ చెప్పి
తెలియు వాడక జట్టి తీర్చితి గాన,
సుతునితోఁ గూడ నీ సుందరి దక్క
వితతంబు గాఁగ నీ విప్రముఖ్యునకు.'
నని తన చక్కగా నా ధూర్తవిప్రుఁ
డొనరఁ జెప్పిన మాట కుత్సాహ మంది,
కాలకౌశికుఁడు నక్షత్రకుఁ గ్రుచ్చి
యాలింగనముఁ జేసి, యాధిపు కట్టెదుర
వెక్కిరించుచుఁ, గోల విసరుచు, నోరు
వెక్కసంబుగ విచ్చి వెడనవ్వు నవ్వి 810

పాడి = ధర్మము. చక్కి = పక్షము.

గంతులు వైచుచుఁ, గరతాళగతుల
సంతసంత నాడుచు, సందిటఁ బోక,
పడుచు లార్వఁగఁ జుట్టుఁ బసివులు వాఁడి
కెడఁగి యా చెడివారిఁ గదలఁ దోలుచును,
బలు విస్వరంబులఁ బనసలు గొన్ని
చెలఁగి త్రిస్సలు మీఁదఁ జిలుకఁ జెప్పమను,
* జనఁటికోఁతికి వీరసిక మెత్తినట్లు
కనుకనిఁ బెక్కు వికారముల్ సేయఁ;—
జూచి నోయుచు మహీశుఁడు సుడిఁబోవ
'ఏడ ధర్మం బింక? యెక్కడి తగవు? 820
యెక్కడి దైవ మిఁక? యెక్కడి సత్య?
మెక్కడిభూసురుఁ? డేమి చెప్పెడిఁ!
† ఎలమిఁ జుట్టమువలె నీ ధూర్త వటువు
పిలుచని తగవుఁ జెప్పెద నని వచ్చి
కాలకౌశికుని పక్షము పట్టి, వంశ
నాళపన్నగ మాననము ముట్టినట్లు.
ఈ ద్విజాధమునకు నీ యనాచారి
కీ ద్వేషచిత్తున కీ పిశాచమున
§ కీ క్రూరకర్మున కీ యెబ్బరాసి
కీ కష్టచరితున కీ బహుభాషి— 880

పడుచులు=పడుచువాండ్రు. త్రిస్సలు=మోటింతుపదలు. వీరసికము=వీరులయావేశము. కనుకనిఁ=సంభ్రమములో. వంశ నాళ పన్నగము=పిల్లనగ్రోవిలోఁ దూరినపాము. ఆననము=మొగమును. ఎబ్బరాసి=కోఁతమానిసి.

* 'వీరసిక మ'ని 'వీరతాయెతు' వలె గ్రహింపవచ్చును; 'వీర్లశివము'ని ఛా. ము.

నీ పల్లవాధర నీ కీరవాణి
నీ పుష్పకోమల నీ పద్మగంధి
నీ చంద్రబింబాస్య నీ నీలవేణి
నీ చకోరాక్షి నీ యిభరాజగమనఁ—
బాలిమెడ గాటితుఁ దెంపుఁ గట్టి నట్టు
లలనఁ దాసిగా నమ్మితో వలపె.'
వని, వెచ్చ నూర్చి, హా! యని, తల వంచి,
కనుఁగవ బాష్పంబు కణములు దొరఁగ,
వెసఁగు శోకాగ్నుల వెరియుచు నున్న
వసుధేశు దీనభావంబు వీక్షించి;— 840

— చంద్రమతి కాలకౌశికునితోఁ బోవుట. —

పుఱపుఱఁ జిత్తంబు పొక్క, నందంద
కరుణతో నా రాజ కాంతా లలామ
సుతుఁడును దాను నేర్పుచుఁ జనుదెంచి,
పతిపాదముల మీఁద భక్తితో వ్రాలి,
కొడుకు మ్రొక్కించి, డగ్గుత్తికఁ బెట్టి,
కడగోరఁ గాటుక కన్నీరు మీటి,
పాణిపల్లవములు పరఁగంగ మోడ్చి,
'ప్రాణేశ, నేఁటితోఁ బాసితే మమ్ముఁ?
బాయఁ ద్రోవలు సేసెఁ బ్రతిబంధ మకట!
* మాయురే! కౌశికమాయాపిశాచి! 850
ఇది యొక వెంట దున్న నేమి? నీయొద్దఁ
గదలవు నా మనోగతులుఁ బ్రాణములు.

ఇభ రాజగమన = గొప్ప యేనుఁగు నడకవంటి నడక గలది.
ఎరియుచున్ = పొగులుచు. మాయురే = బాపురే.

* 'మాయాపిశాచ. మిది'

నా నోముఫలమున నాథ, నీ కలిమి
నీ నిఖిలోర్వియు నేలెదు నగుచ.
సత్పుత్రకుండు దుర్ణయమున విప్రు
పట్టు మాఱుట కాత్మఁ బరితాపపడకు.
సన్మార్గవర్తివై జనుగు నీ మీఁద
నున్మాదమున రేఁగి యో నృపచంద్ర,
వక్రించెఁ గౌశికసంభవరాహు విప్రుడు;
చక్రాయుధుఁడు నిన్ను శరణమై మనుచు, 860
నక్రంబు పట్టినవాఁడు గజేంద్రు
విక్రమంబునఁ గాచి విడిపించి నట్లు.
తఱలకు ధైర్యంబు, దలఁపకు సుమ్ము,
మఱవకు నీ సత్యమహిమంబు.' ననుచుఁ ;—
బతిపాదములమీఁద భక్తితో వ్రాలి
సుతుని మ్రొక్కింపంగఁ ; — జూచి యాసతిని
గాలకౌశికుఁ డౌడు గఱచి నిప్పుకలు
రాల వీక్షించి కరాళించి పలికె.—
'నోసి, నాయెడ భయ మొక్కింత లేక,
వాసి మాలినబిడ్డవానిని మ్రుచ్చు 870
డాసిన గతి నిల్చి డాపి నేఁ జూడఁ
బాసి రా నేరక భాషింతు వెట్లు?

సన్మార్గవర్తివి=మంచి నడవడిలో నుండువాఁడవు — సత్పుత్ర మార్గములో నుండువాఁడవు. నృప చంద్ర=రాజశ్రేష్ఠుఁడా — రాజులకు చంద్రా. కౌశిక సంభవ రాహువు=విశ్వామిత్రుఁ డనెడి రాహు గ్రహము. చక్రాయుధుఁడు = విష్ణుదేవుఁడు. నక్రంబు = మొసలి.

భాషించి పతికి సాఁగఁబడి మ్రొక్కి యిట్లు?
రోష మెట్లాదవ దీ రోఁతఁ గన్గొనిన?
బాపు పతివ్రత! బాపురే గోల!
బాపురే గుణవతి! బాపురే ముగుద!
విడువు మీ దేశాలి(?) విద్దె. లొజ్జలకు
బడితపాతము దొంగపదరు లన్నియును.
ఎఱిఁగితి నీ మర్మ; మిఁక నేవగించి
యూఱికి పోఁ జూచెద; వూప నీ వెనుక. 880
దక్కితి వని నమ్మఁ దగదు నిన్నెపుడుఁ;
గుక్కకూఁతుర, మెడఁ గోసి పోఁగలవు,
రెంపు పో నాడిన రేవనిరీతి
నుండెద. బాలుని నిన్న నోరంత ప్రొద్దుఁ
గిలుసంకెలఁ గేలఁ గీలించి కాఁపు
క్రీలంగఁ గొట్టుదు వెఱపు లేకున్న.
గోఁచి గట్టిన వాఁటఁ గోలెఁ బీనుఁగుల
మోచి గడించిన మూలధనంబు
కసి బెండుపువ్వుల గతి వాసి పోసి
* పోసఁగు నీవాతన పొన్న లెన్నితిని. 890

గోల = ఏమియు తెలియనిది. ముగుద = ముద్దరాలు. దేశాలి— (దేశవాలి = గ్రామములందు వాడుకయైనయది, లేక-దేశ+ఆలి=నాటి బసివి). ఒజ్జలకున్ = గురువులమయిన మాకు. బడితపాతము = గట్టిపాతము. పదరులు = మాటలు. ఊపన్ = విడిచిపోను. రెంపు = రెండు గట్టులను అలవైచిన గుడ్డలను. రేవనిరీతిన్ = చాకలివలె. ఉండెదన్ = నేను ఉండు నట్లుగా. ఓరంత ప్రొద్దున్ = అహోరాత్ర మంతయు. వాఁటఁగోలెన్ = వాఁడు మొదలుగా. కసిన్ = కడుపుమంటతో. నీవాతనె = నీకోసమే.

చే తడియూఁ డుచ్ఛిష్టపు రేవ;
భ్రాంతియే నీవంటి బానిస లేదటఁ?
గండక్రొవ్వున నన్నుఁ గైకొని రాక,
మెం డొగ్గదవు. మండెమేలముల్ మాను.'
అనుచుఁ బట్టఁ దలంచి; యా పువ్వుబోఁడి
తనను మ్రొక్కుచుఁ బాణితలముల నొగ్గఁ,
పెలుచ నెత్తురులు చిప్పిలఁ గోల మొత్తి,—
తలకొన్న కోప మంతట నిల్వ లేక,—
వెఱచి వాపోవుచు వెసఁ బాఱి తండ్రి
పజ్జఁగఁ జొచ్చిన సుకుమారుఁ గుమారుఁ 900
గుదికిలఁ బడ రెట్టఁ బిడియించి తిగిచి,
యాద కంట మొత్తి, నో రదరఁగ జంకించి,
పెడమాట లన్నియుఁ బెనుమోపు గాఁగ
మడఁ బెట్టి యా చంద్రమతి నెత్తి కెత్తి,—
* 'మరి పెంటు పని లేదు, ముందఱ, నింక
నరగున నింటికి జనుగు; లె. మ్మ'నుచుఁ,
దన వెంట విప్రుఁడు తఱుముచు నడవఁ;—
దనయుఁడు ముద్దుల కేలు దనకేలఁ బట్టి,
చెక్కుల నన్నంపుఁ జెమట రెక్క, నడుము
నుక్కుట నొక్కింత నూఁగాడు దోఁప, 910
నలుగు పయ్యెద జాఱ, నలకలు చెదర,
నులివాళ్లు వాఁడి తనూలత సోల,

ఉచ్ఛిష్టపురేవు=ఎంగిలియూఁడుదానా. భ్రాంతియే=దుర్లభలా. మెండు ఒగ్గదవు=ఎదిరించెదవు. మండెమేలములు=ఉపేక్షలు. గుదికిలఁ బడఁగ=గొంతుకూర్చుండఁగా. పెడ=చిల్లర. ఉక్కుటన్=చలనముచేత.

నలయించుచుఁ జనుచున్న;—యా మచ్చెకంటిఁ
గలయ వాపలఁ బుణ్యకాంతలు సూచి,
నగలఁ గుందుచు, బాష్ప వారి బిందువులు
దిగిన ముత్యంబుల తెఱఁగునఁ దొరఁగఁ,
'గటకటా! భార మెక్కుడనుండి వచ్చె
గిటగిట నైన యీ కీరవాణికిని?
గదభార మోర్వని కంఠ మీ ధాన్య
నిచయ భారమునకు నిలువ నెట్లోర్చె? 920
నేల దీనికిఁ గుంద? నిటు చూడ నమ్మ,—
ప్రేవి నొయ్యనఁ బట్టి వెనుకొని వచ్చు,
వెన్నముద్దకు రూపు వెట్టినమాడ్కి
నున్న సొగనిమేన నొప్పెడువాఁడు,
ఎన్నఁడు నెండఁ గన్నెఱుఁగని శిశువు
గన్నుల ముత్యాలు గాఱ నేడ్చెడిని.
* ఏఁకెల్ల! నా యమ్మ! యీ చక్కనన్న
రాజతేజము గల రతనాల పెట్టె,
నడచ నెట్లోర్చెనో నా ముద్దుఁజిలుక?
కడుపు చుఱుక్కనుఁ గన్నవారికిని. 930
† వీఁ డొక్క వెలిబొమ్మ విప్రవృశ్చికము
పీడించి వీని నొప్పించుచున్నాఁడు.
కాలఁగాఁ జిక్కిన కాష్ఠంబునంటి
కా లీడఁ బోయిన కట్టేఁడి మాల.

నలి = కొంచెము. తనూలత = తీఁగవంటిమేను. గిటగిటనైన = అల్పమయిన. నిచయ = మొత్తము. విప్రవృశ్చికము = బాపనరూపు తేలు. కట్టేఁడి = కఠినుఁడు.

భూవల్లభుని దేవిముఖము వీక్షించి, 980
'యోసి, నన్నిబ్భంగి నూపక గ్రుద్ది
గానీ పెట్టెదు పలుగాకుల నెల్ల
దలఁచను లెదిరించి దండింపకుండఁ
దొలఁగి పొమ్మని పాఱఁ దోలంగఁ దగునె?
ఇంటివానిని లేపి యీకాల దొంగ
* బంటు చేతికి నిచ్చు పాపాత్మురాల.
కరవుగా నిన్నెట్లు నమ్ము నమ్మఁగను?
పనిసని మాటల పని యిప్పు డేల?
ఇల్లు సేరినమీఁద నీ పగ యెల్ల
వెళ్లింప కున్న నే విప్రుండ నఁటవె?' 990
అని పగఁ జాటుచుఁ, బాధూర్తకటులఁ
గినిసి తిట్టుచుఁ దనగృహమున కేఁగి

—. కాలకౌశికునికి పెండ్లామువలనం గలుగు పాట్లు. —

తలసాల నిలుచు నత్తఱి నెట్టయనుటఁ
బెలుచఁ దుమ్మిన, భీతిఁ బ్రిదులుచు నిలిచి,
చింతించు చున్నంత;— శిష్యుఁడు వచ్చి,
సంతసంబున నమస్కారంబు చేసి,
నడుఁకుచుఁ జేరి ముందఱ నున్న శిష్య
నడుగ నప్పుడు వడిఁ దుమ్మినట్టి
యెండి పోయినవాలహీనవానకునిఁ
గుండగోళకునిఁ గర్కోటకుఁ దనెడి 1000

తలసాలన్ = తలవాకిట. నడుఁకుచున్ = వడఁకుచు. వాలహీన = తోఁక లేని. కుండగోళకున్ = అభాగ్యుని (మగఁడుండఁగా జారునివలనఁ బుట్టినవాఁడు కుండుఁడు, విధవకు జారునివలనఁ బుట్టినవాఁడు గోళకుఁడు.)

కుటిలజాతుని బండికుక్క వీక్షించి
'ఆటుమునఁ దుమ్ము పంతముఁ జెప్పు. మానిన;
దినము వారముఁ బ్రొద్దు దిక్కును గ్రహము
నొనర నెన్నిన రీతి నొకకొన్ని యెన్ని,
'కలుగు నిప్పుడు గృహకలహంబు మీకుఁ
దలపోసి చూడఁ దథ్యం' బన్నఁ గలఁగి,—
"తప్పదు నీ మాట, తార్కాణ మాకుఁ,
జెప్పితి. మును తుమ్ము చేకొన కేఁగి
నా కూర్మిపత్ని చే నడునెత్తి వగుల
గోఁకట నొకపెట్టు రూఢిగాఁ బడితి. 1010
ముండకూఁతురు! కిన్క ముక్కునబంటి;
గుండె జల్లను నది గోపించెనేని.
పడఁతి నా దది నన్నుఁ బట్టి మర్దింపఁ
బుడమిఁ బుట్టిన పెనుభూతంబు గాని.
యీ యింతిఁ గాని నమ్మ కెఱఁగిన నన్నుఁ
* బోయినప్పుడె తలపుచ్చును బ్రమింగుఁ.
గావున నిప్పు డీ కమలాక్షి వార్త
నీవు ముందఱ నేఁగి చెప్ప సంధిల్ల,
'జననాథుఁ డొక్కఁ డీ సతి దార వోసె
నొనర సొజ్జల కని యొడఁబడ మొఱఁగి 1020
నా వధూమణికి సంతసము పుట్టించి
వేవేగ నా లోని వెఱ పెల్ల మాన్పు."
మని వేఁడుకొనుటయు నవ్వటుమూర్తి
మనసులో నే జొక్కమతము చింతించి

'విరసంబు పుట్టించి వీనికి వీని
తనుజకి నొకమరి తలపట్లు చేసి
మొగములు వగులంగ మొత్తు లాడించి
నగుచుఁ జూచెదఁ గాక నా కేమి?' యనుచుఁ
గపట మేర్పడఁగ, 'నాఁ గా'కని పోయి,
చపలాక్షుఁ డాయొజ్జసాని కిట్లనియెఁ.— 1030
« జేరి నీ కొక మాటఁ జెప్ప వచ్చితిని;
నోరు గాచిన నన్ను, నుడువుదు నీకుఁ.
జెప్పిన నొజ్జలచేఁ జావు నిజము.
చెప్పకుండిన మాటఁ జేటు నీచేత.
చెవుల నాడిన దుర్వివేక మీమాట.
కడిగి చెప్పినఁ గాని కడుపుబ్బు డిగదు.
నాలుక నవుగింజ నానదు నాకు.
జాలి నాతోడ నొజ్జలు సెప్పి యున్న
మాట నీ కెఱిఁగించి పదుగురకో నైన
దాఁటి పోయును. నింక దాఁపుర మేల! 1040
'మాపింప వికృతంపు రూపు నీ రూపు
నా పత్ని కటుగాన నా కిటువిూఁదఁ
గమనీయ రూపరేఖలు గల కాంత
నమర నొక్కతె వివాహంబు గావలయు.'
నని యొజ్జ లిటు క్రింద నాడువాక్యములు
వినిపింప నవి నీకు విరస మౌ నంచు.
నిదె నేఁడు సౌందర్య మెల్లను బ్రహ్మ
చిదిమి చక్కని రూపు సేసిన యట్టి

నీరూపు=నీవలె. వినిపింపను=చెప్పుటకని.

రాచకూఁతును గాని రక్యగా నుండ
దాఁచిన విూ పూల ధన మెల్లఁ జెట్టి 1050
గోఁచికాఁడై, దానిఁ గొనుము నే తెంచి
లాఁచి యున్నాఁడు నీలా గొత్తి చూడ.
వాఁడె పో మనతలవాకిట నున్న
వాఁ." డన్న;—నది మోము నడి జేవురింపఁ,
గోపించి, పెటపెటఁ గొఱికి దంతములు,
వాపోవు చంకటివానిఁ జూచి,
'కటకటా! కాటికిఁ గాళ్లు సాఁచియును
కటకనఁయాల జూడ విడవఁ డీ బడుగు!
కొండంగి, పీతిపెక్కులుఁదల దలుగ!
ముండగోష్ఠికి ముక్కు మొగ మేడఁ దనకు? 1060
* బిడ్డల కోసఁగఁక పెండ్లాఁ కిడక
నెత్తి కిచ్చుచుఁ జీమ నలెఁ గూడఁ బెట్టి
ధన మంతయును మిండతల కిచ్చె. వీఁడు
గాని పోయి యున్నఁడు కూలఁ గ్రుమ్మెదరా!
బాపురే! యినుకొనఁ బని లేదు గాక,
రూపింప నాకంటె రూపసి కలదె?
యీ ప్రాప్తి వానికి గా య్యెద పిఁగఁ బట్టి
వీఁపుతో టంతయు విడిపించి యెదుట
దక్కించి పోయిన ధన మెల్ల మగుడఁ
గ్రక్కింప కున్న నేఁ గలహకంఠికనె?' 1070
అనుచు రోఁకలిఁ గేల నమరించుచున్నఁ
గని రయంబున వెళ్లి కర్కోటకుండు,

లాఁచి=పొంచి. బడుగు=బక్క. కొండంగి = కొండముచ్చు.

---

* '...పెండ్లాము కిడక' అని యొక ప్రతి.

కడు సంభ్రమంబున, గాలకౌశికుని
యడుగులఁ బడి లేచి హస్తముల్ మొగిచి,
'విచ్చేయుఁ డింక మీ వెఱ పెల్లఁ బాపి
వచ్చితి' ననుడు; నవ్వటుధూర్తుఁ బొగడి,
లోని కేఁగడు నంతలోఁ దల్పు మూసి,
పూని గొండ్లెముఁ బెట్టి, పోయె నా శిష్యుఁ.
డత్తఱిఁ జని కాంచె నా రాజు దేవి
చిత్తంబు జల్లనఁ జిడిముడి పడుచు, 1080
మెదుక పట్టిన తల మెడ గండమాల
నుదుటి మీఁదటి సుడి ముడిగొన్న బొమలు
బుఱ్ఱ ముక్కును లొట్టపోయిన కన్ను
వెఱ్ఱిమోమును దెగి వ్రేలాడు చెవులు
మిడిపండ్లు చెక్కుటి మీఁది పుల్పిరియుఁ
బడి వ్రేలు చన్నులు బడబాకి నోరు
కోటు పోయిన చేయి గొమ్ము కంపరము
వాటుఁగాలును జోటికలె నున్న నడుము
బద్దపిక్కలు నంటు బలిసిన తొడలు
మొద్దుఁబాదంబులు ముడిఁగిన వ్రేళ్లు 1090
గలుకుపల్లని మేను గలిగి, దయ్యంబు
మలపింపఁ దగు నుచ్చమల్లిచందమునఁ
గనుఁగొన రోఁతైన కాలకౌశికుని
వనిత హొమ్మను బందివాటులమాతఁ

చిడిముడి = తొట్రుపాటు. మెదక=పిసక. కోటువోయిన=
వంకఁబోయిన. కంపరము = శవవాహనము. వాటుఁగాలు = ప్రక్క
గాటు గా నడుచుకాలు. బద్దపిక్కలు=పలుచనిపిక్కలు. ఉచ్చమల్లి =
స్ప మొలది.

గని, దానిఁ గదియ బెగ్గల మంది వెఱచి
వెనుకకు జరుగ - నుర్వీవిభుదేవి —
సిగ్గువంగి లేడి వీక్షించు చందమునఁ
గ్రొవ్వునఁ జూచి, కర్కోటకు మాట
లన్నియు నిజముగా నాత్మ భావించి,
పన్నగకోపంబు బలిసి రెట్టింప, 1100
బలి భిక్షములవాఁడు బలువిడి మొత్తఁ
దలపాలఁ గట్టిన తన వ్రేలు దుడ్డు
నడిఁ గేలఁ గైకొని, వచ్చు నజ్జఱభిఁ
గడఁగి వీక్షించి యా కాలకౌశికుఁడు
గుండె భగాలను కోలఁది యై తనకుఁ
'బండె నెక్కడఁ జొరఁబాఱ నె? ట్ల'నుచు
వెసవెసఁ దన కచ్చ వీడంగఁ బాఱి,
వడి మోము నగులఁ గవాటంబు దాఁక,
గడియతోఁ బెనఁగి దిగ్భ్రమఁ దత్తఱింపఁ,
'పాడుక, నీ కెక్కడఁ బో వచ్చు' ననుచుఁ, 1110
పెక్కుభంగుల మొట్టి పెట్టంగ, వెఱ్ఱి
కుక్క లోఁబడఁ బట్టి కొట్టిన రీతిఁ
'చేతు లొగ్గుచు మ్రొక్కెఁ జేకొను మ'నుచు
నాతురంబుగ వేఁడ నందంద మొత్తి,
కడి చెడి, దగ దొట్టి, కఱచ లై చెమట
గిడస నగవ్వు నక్కలహకంఠికను
గనుఁగొని తలపోసి కాలకౌశికుఁడు
'దినదినంబును మొత్త దీరిచేఁ జట్టు,

జఱభిఁ = దుష్టురాలిని. పండెక్ = పాపము పరిపక్వ మయినది.
పాడుక = దుర్గుణుఁడా. దగదొట్టి = దప్పికలిగి.

హా హా! యిటువంటి నడలుట కన్న
మరణ మైనను మేలు మా కైన దెస్స. 1120
పంద నందఱు బాధపఱుతురు గాని
యెందు సాహసుని దిక్కేవ్వరుం బోరు.
పులి నడుగరు మేకపోతులం గాని,
బలహీనుం గాని చంపవు దయ్యములును;
దెంపు విడఁగ నాశ దెగఁ గోసి దీనిఁ
గొంప లోపల వెళ్లఁ గొట్టుదు.' ననుచుఁ,
గాడియాక కరతిత్తి గా దాని ద్రేవ,
నది చెడిపోకను నందంద మోఁదె;
నడి దానితలఁ బట్టి నంచిన, కత్రు
సుడిసి గడ్డము పట్టి యూఁచె న వ్వెలఁది; 1130
నఖముల వచ్చె నవ్వాతి వాద్యజాఁచు,
ముఖము ద్రిప్పఁగ నది ముక్కు వోఁ గఱచె.
విసువక నీ రీతి విప్రదంపతులు
ముసలి పోరఁగఁ, జంద్రమతి సేరి యనియెఁ;—
"దగువారు నిందింపఁ దవువారు రోయు
నగువారి వెఱఁగక నడు మేది యిట్లు
నగఁడు వాలును నభిమానంబు విడిచి
మొగములు నగలంగ మొత్తు లా డుదురె!
పతిగోడ పతి మాఱుపడె కేని పుణ్య
గతి లేఁగ కది వసకంబునఁ గూలు. 1140
పతిభక్తిమహిమంబుఁ బ్రకటించు నట్టి
యితిహాస మొక్కటి యుతీరింతు వినుము.

కడియాక = వెనుదవియాక. నయాను ఏకి = సీతి నూతి

అను వాండ్ర శక్తి గ యనుపుణ్యవతికి
ననఁగ సుహృత్కోనుఁ డనుపుణ్యపురుషుఁ.
డతనికుష్ఠవ్యాధి నందఁగఁ గలసి
యతఁ డీఁ పుర నిడి యా రాత్రిఁ బ
ఘనభూతి జేతాళకంకలం బెసఁగఁ
* ఇను శ్రోత్రం నాత్రమై శవము దాఁకఁగను,
† నాపిలు నదిలు నొప్పి నాగ్రుఁ డై వాఁడు
కపిఁగి కోపంబునఁ గాఁత కిట్టనియె.— 1150
‘ నినుఁ దాఁకు రాత్రికి నేకొంచు మనలకు
గనిక, నీపతి తల వ్రయ్యలై పడును.’
అని శాప మిచ్చిన, నా పూవుఁబోఁడి
‡ దనపతి చావునకై తలఁపోఁకి పోకి,
‘ యిల జీవు లన్నియు నిదె వేఁగు ప్రొద్దు,
పోలు పేది నాపాలి ప్రొద్దు గ్రస్తమించె;
భానుండు వోవును నాపతి ప్రాణ హాని.
యేను బతివ్రత నైన నిక్కేని
§ నానోము లిప్పుడు నాకు ఫలించు
భానుండు మింటను భాసిల్లకుండు.’ 1160
అన విని బ్రహ్మాదు లద్భుతం బంద
నెనగంగ దినవాథుఁ డుదయింప కుండె,
నిది దివ మిది రాత్రి యిది సంధ్య యనుటఁ
దిదశులు నైనను దెలియ రాకుండెఁ;
దనుజపతివ్రతాధర్మంబునకును
మనుజుఁడు ప్రసన్నుఁ డై యతికృపామూర్తి

అనుఁగు = ప్రియుఁడు. అగ్గమంగళ = పదుర్య్చకాన.

'వరము వేఁడుము నీవు వనజాక్షి.' యన్నఁ,
గరములు మొగిచి యక్కల్యాణి పలికెః—
'సర్వేశ, వరము నీ శవమున కిమ్ము,
పార్వతీనాథ, నాపతిఁ గావు' మనిన, 1170
వామదేవుం డిచ్చె వరము లిర్వురకు.
భామ ప్రార్థింపంగ భానుండు వొడమె.
గరకంఠు డరిగె నాకైలాసమునకుఁ
దరుణి పతివ్రతాధర్మ మీడే కోఁ.
చాయని భక్తిమైఁ బతిపాదసేవ
సేయుటఁ గాదె ప్రసిద్ధికి నెక్కి
రా యరుంధతియును నా యహల్యయును
నా యనసూయయు నఖిలలోకముల.
నేపరించుచుఁ బతి కెదురు భాషించు
పాపాత్మురా లూరఁబంది యై పుట్టు." 1180
నని పెక్కు భంగుల నా రాజ దేవి
దను మోవ నాడిన ధర్మ వాక్యములు
గనలెడుటూడులఁ గర్ణరంధ్రములఁ
జొనిపినయట్లైన జుర జుర స్రుక్కి,
కండక్రొవ్వునఁ గాలకౌశికుమీఁద
మండు కోపము చంద్రమతిమీఁద విరిసి,
'పాడిఁ జెప్పఁగ నిన్నుఁ బనివడి యిచటి
కేడ ముక్కిఁడి తెచ్చె? నిఁక నింత నుండి

వామదేవుఁడు=శివుఁడు. గరకంఠుఁడు=విషగళుఁడు-శివుఁడు. ఏపరించుచున్=దుఃఖపెట్టుచు. మోవఁగ = తాకునట్లు. కనలెడు = మండుచున్న. పాడి = ధర్మము. ముక్కిఁడి = ఈముక్కులేని కాల కౌశికుఁడు.

బాడిగ నీ కిచ్చి పతిభక్తి సేయు
జాడ లన్నియు నీదుసంగడి నేర్చి, 1190
నీవు కంకలు దీర్ప నీ పంపుపనులు
గావించు చుండెదఁ గాక! వేగిరపె
న న్ని తింగను గాక! నా పేరు తెలియు
* పిన్న మిత్తికి నైన వెగవేఁకి వచ్చుఁ.
గదలి నే రోఁకలి గైకొన్న వరలఁ
గదలుదు రీ వాడ గరిత లందఱును.
నాపాడ గాంచిన నగరంబు వడఁకు.
నీపోటువాటుల నిపు డిట్లు మమ్ముఁ
బోఁచితివి, జంత్రబొమ్మ! నా యక్క!
నీరఁ జి చ్చెగయింప నేర్చినతల్లి! 1200
యెచ్చట నుండి నీ విటు దాఁపురముగ
వచ్చితి వొచ్చితి వాస మీ.' ననుచు,
నూడక కురులు బిట్టొడిసి రాఁ దిగిచి
† మూడి వోఁ దాటించి, మూతులు నులిమి,
యొగ్గులుఁ దప్పులు నెన్ని, యీ రీతి
పగ్గాల నిచ్చలు బాములఁ బెట్టి,
యిడుమలఁ గుదియించి, యించుక సేపు

బాడుగ = జీతము. వెగవేఁకి = విపరీతజ్వరము. గరితలు = స్త్రీలు. ఏడఁగా = ఎక్కడనుండి. పోటు వాటులఁగా = కొట్టుట చేత పడుటచేత. జంత్రబొమ్మ = యంత్రపుబొమ్మ. వాసము = ఇల్లు. మూడి వోఁ దాటించి = పృష్ఠము విఱుగ నట్లుగా కొట్టి. ఎగ్గులు = దోషములు. పగ్గాలఁగా = ప్రజ్ఞలచేత. నిచ్చలు=సదా. బాములఁగా = బాధలను.

ఎడపక పనులు సేయించుచు నుండె.

చంద్రమతి నెలుఁగును నక్షత్రకుఁడు దూషించుట.—

నట హరిశ్చంద్రుండు నప్పు డాకటిఁ
గటికుండల నమ్మి కొన్న ధనంబు 1210
వ్యయము గాకుండఁ బవ్వఁ గొను ముడిచి
తను మెచ్చి నిచ్చిన నక్షత్రకుండు
చేతఁ జేకొని విభుని వేవేల
బాడల దీవించి నమ్మతిఁ బలికె;—
'గగ్గఁడు పుత్రుండఁ గోరి నీ వెంటఁ
దిరుగుచుఁ దిరుగ నన్ని దినముల క్రిందఁ
జెల్లించఁగల బత్తె మిఁక గాక నీవు
చెల్లించితివి; నాకుఁ జేరె ధనంబు.
మిత్తితో డిచ్చెదు మెచ్చుకొన్న గాధి
సుతుని ఋణంబు చెల్లెఁ; బ్రొద్దునఁ [illegible] 1220
బో మున్న దీవించి పోవ, నీనోఁ
గొముల్లు లేవఁక, దొసఁగు లెల్ల నడఁగి.'
యనుటయుఁ దల యూఁచి యమ్మహీవిభుఁడు
తనలోన నవ్వి, యాతని కిట్టు లనియె.—
'బగ గొని కృప మాలి బండెలు వెసఁచి
తగు నె నాచేతి విత్తము నెత్త గొనఁగఁ ?
దలఁలక నా మీఁదఁ దయ పుంప నిమ్మఁ
దటిమి పుత్రుంచు నత్తటి ధనస్థుఁడును
నత్తుగా నీవు నవ్వులను రొక్కించి
బత్తె మి మ్మని నన్నుఁ బలుకఁ, దొంజేని 1230

ఎడపక = విరామము వీయక. మెకొన్న = ఒప్పుకొన్న. దొముల = జగడములు. రొక్కించి = రొక్కము చేసి

నీవు నే నొడఁబడ నేఁ డీధనంబు
చేకొంటిఁ గైకొని, చిక్కులు వెట్టి,
తప్పు వాడెద వసత్యంబున కోర్చి.
చెప్పనే మున్నది! శివుఁ డొక్కఁ డెఱుఁగు!'
నావుఁ డిట్లని పల్కె నక్షత్రకుండు:—
'భూవర, నీ వెంటఁ బుత్రుంచు నవ్రుడు
నీచేత బత్తెంబు నిచ్చలుఁ గొనక
నాచెవిలోఁ జెప్పువాఁడు మద్గురుఁడు.
నీ వొడఁబడ నేల? నిను వేఁడ నేల?
నీవు వేదన నేల? నిముఁ బ్రభాతమున 1240
దీవింప వచ్చిన దీనవిప్రుఁడనె?
చావ నొవ్వఁగఁ బూని సాహసం బొదవ
వెఱపక గిరు లెక్కి, యేఱులు దాఁటి,
కడు భయంకర మహాగహనముల్ గడచి,
కాలు గాలినపిల్లి కరణి నీ వెంట
నేల నీబంటనై యెల్లెడఁ దిరిగి,
వానకు హిమవర్ష వాతాతపముల
నూరూరికడపల నొదిఁగి నిద్రించి,
తిరిపెఁపు పలుగూడు దెచ్చి నిచ్చలును
గనుప నొక్కొక్కకడ గసరుచుఁ గుడిచి, 1250
వదువును సంధ్యయు జపమును వేల్మి
మొదలు ముట్టఁగఁ బోయి, మోటనై, బడలి,
చిడుము గోఁకుచు, జరఁ జిక్కిన ట్లుండి,

ఏలన్ = నీవు ఏలుటకై. తిరిపెఁపు పలుగూడు = భిక్షమెత్తి తెచ్చినపెక్కువిధముల యన్నము. గసరుచున్ = ద్వేషించుచు. వేల్మి = హోమము. జరన్ = ముసలితనముచే.

కడపట బత్తెంబు గానకే తేర
నడుమఁ బావఁగ నీవు నా తలపుండ్లు
గడిగి రక్షించెదో? కఱవుకాలముఁ
నుఱిపినపుండ్లపై నుప్పును జల్లి
కెరలఁ జేసెదవు. కేఁ గినిసితి నేని
చక్కఁ బెట్టఁగ లేదు. సాదు లేఁగినను
బొక్క నిల్వదు తలపొలమునఁ గాని. 1260
మే లెఱుంగద వని మితి సమ్ము దాఁక
వాలిని నిన్నుఁ గాపాడితిఁ గాక.
తఱలి పోకఁగ నీక ధర గితి గీఁచి
మొఱలు వెట్టఁగఁ గట్టి ముక్వోతఁ బెట్టి
గుదిగుది గావించి కూరాస సేసి
యదలించి నిను మేఁకయాఱుపుఁ గూయింపఁ
జనుఁ. దప్పె నది. నేఁడు సర్వథా నిన్ను
వెనుకముందటి పగ వెడల మరల్తు.
మఱఁకకు మిప్పటిమాటల నెల్ల.
నెఱిఁగెడు శివుఁడు; నా కేటికి బాస?'
అనిన హరిశ్చంద్రుఁ డా కటు ధూర్తుఁ
గనుఁగొని కోపంబు గదుర నిట్లనియె.—
'గురుకార్య మొనరింపఁ గోరి నావెంట
నరుదెంచి తిరిగితి; నది నాకు నెలవె?
పరదేశులకు గుర్లపంచలు గాక,
యిర వైనయున్నపుటిండ్లేడఁ గలుగుఁ?

తేర = వృథా. ఉఱిపిన = పగిలిన. సాదు = సాధు వైన గోమహిష్యాదికము. బొక్క = ఉలికి. తలపొలమునఁ = పొలిమేర దగ్గఱిచేనిలో. మితి = గడువు. గుదిగుది = గుత్తిగుత్తి. బాస = ఒట్టు.

బలుగూడు గాక యేపట్టున నైనఁ
గలదె పాయసము 'భిక్షాం దేహి' యనిన?
నెవ్వగఁ గుందుచు నీరసాన్నములఁ
గ్రొవ్వి బల్కురె గువ్వకుత్తుక పడక? 1280
నివి యెల్లఁ దప్పులు నెగ్గులుఁ జేసి
తివిరి రేఁగద నన్నుఁ దెలుప నాశకమె!
తీపారు చక్కెర దిన్న యా నోర
వేఁపాకు మేసిన విధముగ నీవు
చేసి నంతయు మేలు సేసి మఱల
చేసితి విట్టి కుచ్చిత? మింక నైనఁ
గదుకనగోలు నైకొనక నా ధనము
వదలుము; మున్న విశ్వామిత్రు ఋణము
మితిలోనఁ జెల్లించి పిమ్మట నెట్లయిన
ధృతిఁ దీర్తు నీ బత్తె దినముల లెక్క.' 1290
నావుడు;—విని నవ్వి నక్షత్రకుండు—
'భూవర నీకంటె బుద్ధిమంతుఁడను.
దొడిఁబడ, చేతికి దొరికిన ధనము
విడిచి పోఁదటఁ గాను వెంగలి గలఁడె?
చదువు మీఁదిది దెబ్బ సంగతి గాఁగఁ
చిదప చెప్పావె? మఱి పెక్కు లేమిటికి?
విడువు మింతటనుండి విత్తంబు మీఁది
యడియాస. పైఁడికిఁ బ్రాణముల్ లంక.
విడుతుఁ బ్రాణము లైన, విడువ ధనంబు;
మెడ మెండుకొని త్రెంపుమీ చేతిహేతిఁ; 1300

గువ్వకుత్తుక=గువ్వస్వరమువంటి స్వరము—హీనస్వరము. కుదు కనగోలు=వంచనగా. మెండుకొని=విజృంభించి.

దల ద్రెక్వ మొత్తి యీధనముఁ గైకొనుము.
వెఱయంగ నా చావు వెదకఁ గౌశికుఁడు.'
అనిన;—వీనులు మూసి 'హరహరా!' యనుచు,
జననాథుఁ డాత్మలో సంతాప మంది,
*'కడుబండ ధూర్త నక్షత్రక నోరు
దొడుకట పాపంబు; దుర్మార్గుఁ డితఁడు.
బల్లిదు చేతిలోఁ బడినధనంబు
పిల్లి కట్టిన దొబ్బ ప్రిదులక పోయె.
బొంకు గాకుండ నా పూనినమితికి
నింకఁ గౌశికుని మేమిటఁ దీర్తు?' 1810
నని మదిఁ దలపోయు; నా మహారాజుఁ
గనుఁగొని కినిసి నక్షత్రకుం డనియె.—
'నూరక నిర్వాఱఁ గొంది యిట్లున్న,
నేరీతి మా ధనం బిటువీఁద వచ్చుఁ?
జెచ్చెర నొకత్రోవ చేసి, నమ్మనిపి
పుచ్చినఁ, బోదు మీరాపోరాట ముడిగి.
నడి వారఁ గైకొన వచ్చుఁ జటాశితఁ,
బడయంగ వచ్చును భస్మఁ దైలంబు,
నిసుక కంటకముగా నివిరింప వచ్చు,
రసము సేయఁగ వచ్చు రాలు గరంగి; 1820
రాదు నీ మనసు మార్దవము నొందింప.
మేదినీనాథ, యీ మేలంబు లేల?

తొడుకుట=కదలించుట. దొబ్బ=మాంసఖండము. ప్రిదులక=ఊడిరాక. నిర్వాఱఁగ=పారవశ్యము. నివిరింపక=ఇగురుగా నుండుటకు. రసము = ద్రవము. మేలంబులు=పరిహాసములు.

* 'కడుఁబడ'

లే లెమ్ము ధనము చెల్లింపు నీ.' యనిన;—
భూలోకనాథుఁ డప్పుడు విచారించి,
నక్షత్రకునిఁ జూచి, 'నాదుర్గుణములు
లక్షలు; వానిఁ బల్మఱు నెన్న నేల?
నాలిని బుత్త్రుని సంగడిఁ బెట్టి,
కాలకౌశికుఁ డనుకష్టున కమ్మి,
కూర్చిన ధన మెల్లఁ గుదుకొనగోలు
నేర్పునఁ గైకొంటి; నీకు సిద్ధించె. 1830
* మునిశిఖామణితోడ మునికిన మితికి
ధనముఁ జెల్లించు చందము డెందమునఁ
దలపోసి చూచితిఁ; దక్కొండు గాన
నలఘుఁడ; దటు గాన నాలస్య ముడిగి,
† నా మీఁద నచ్చుధనం బెల్ల నీకు
నే మానవుం డిచ్చు నీ పురిలోన
నతనికి బంటుగా నమ్ముకో నన్ను,
పురిలోన గల దనుమానింప.' ననిన;—

నక్షత్రకుండు హరిశ్చంద్రుని నమ్మఁ జూపుట.—

నాఁటుఘూర్తుండు నట్లు కా కనుచు
నాపిరి నా రాజావలపలికేలు 1840
తన పుస్తకపుఁ ద్రాటఁ దగ ముడి వ్రేసి,
దను మంచు నటు కొని చని పురిలోనఁ,
బొడగన్నవా రెల్లఁ బురపురఁ బొక్క
నవరి పే రత్త్రి యి ట్లని యమ్మ దొడఁగె.—
'జనులార, వసుధలో సన్నుతి కెక్క

అమ్ము = నే నచ్చియున్న.

* 'మొలఁగిన మితికి' † 'నచు ధనం బెల్ల'

వనజాత బాంధవ వంశ వర్ధనుని
సార సత్త్వను హరిశ్చంద్ర నరేంద్రుఁ
గోరిన ధన మిచ్చి కొనరయ్య మీరు.
అరుదుగా బొందితో నమరేంద్రపురికి
జరిగిన యట్టి త్రిశంకు భూపాలు 1850
కూరిమి పుత్త్రు సద్గుణ విభూషణునిఁ
గోరిన ధన మిచ్చి కొనరయ్య మీరు.
త్రిజగంబులను మేటి దీవుల వెల్ల
నిజ జయ స్తంభముల్ నిలిపి యవక్ర
భూరి పరాక్రమంబున నొప్పు రాజుఁ
గోరిన ధన మిచ్చి కొనరయ్య మీరు.
కలరాజ్య మెల్ల నా కౌశికమునికి
నిల యెల్ల నెఱుఁగంగ 'నిచ్చితి' ననుచు
ధార వోసిన మహా దాన వినోదిఁ
గోరిన ధన మిచ్చి కొనరయ్య మీరు. 1860
బేతాళతతిఁ ద్రవ్వ ద్రోసి సన్మునుల
భీతి నివారించి పేర్చిన యట్టి
వీరశేఖరు జగద్విఖ్యాత చరితుఁ
గోరిన ధన మిచ్చి కొనరయ్య మీరు.'

—వీరబాహుఁడు హరిశ్చంద్రుఁ బంటుగాఁ గొనుట.—

అని వాడవాడల నమ్మ నత్తఱిని
వెను పొందు పేరును వెంపును జెప్పి
యవనీశు మునిపుత్త్రుఁ డమ్ము వాక్యములు
సెవుల సోఁకుటయును వచ్చెరు వంది చెలఁగి;—
పొదలు పాపంబులు వోఁ దోలి మూర్తిఁ

వనజాతబాంధవ=సూర్య. చెలఁగి-కర్త వీరబాహుఁడు. పొదలు=వర్ధిల్లిన.

గదియించు మణికర్ణికాసమీపమున, 1370
మత మారఁ దన తపోమహిమఁ గౌశికుఁడు
పితృవనం బొకటి గల్పించి, యా మున్నె
యురశక్తి వీరబాహుని పేర జమునిఁ
బఁగిన చండాలపతిగా సృజింపఁ-
గుఱుచెంద్రుకలఁ గోరకొప్పిడి, కావి
యఱువుకు తల నిట్టు నట్టును జుట్టి,
జేగురుబొట్టిడి, చెవి సంకుఁగొడుపు
లాగుగా వ్రేలఁ దెల్లని ముద్సు నిల్పి,
తోలులు వోయిన ప్రాఁతతోలునఁ గప్పి,
బలుగత్తి మొల నచ్చుపడ నమరించి, 1380
కసుమైలపేలికఁ గాసించి, నడుము
బడికి వేసిన యరపట్టె బిగించి,
యెడమచేఁ బశుమాంస మేర్చిన గుదియఁ
గడమచే వినుప యుంగరముల గుదియఁ
గడజాతిగాఁ బూని, క్రందుసందడిని
జడియింప సంబళి సంబళి యనుచు,
దళముగా మెఱసెడి తన మేని కప్పు
* పొలసుకై జు మ్మని పొలయు మశీకలఁ

పితృవనము = వల్లకాఁడు. జమునిన్ = యమధర్మరాజును. కుఱు = కుఱుచ. కోరకొప్పు = ప్రక్కకొప్పు. కావి యఱువుకు = కావిరన్నె చింపి గుడ్డను. సంకుఁ గొడుపు లాగుగాన్ = శంఖపుఁ గోపు వలె. ముద్సు = ఎముకను. కాసించి = కాసెగాఁ గట్టుకొని. ఏర్చిన = గ్రుచ్చిన. క్రందుసందడిన్ = తఱచయిన జనసమూహమును. జడియింపన్ = తొలఁగించుటకు. సంబళి = తొలఁగుఁడు. మశీకలన్ = ఈఁగలను.

* 'పొలసుకు'

గుంచియుతోఁ జోఁపు కొనుచుఁ, బెన్నలుపు
మించి కందెన నూనె మేఁగిన ట్లున్న 1390
మొగమునఁ జీఁకట్లు ముడివడఁ, గల్లు
సగము ద్రావినకుండఁ జంకట నిఱికి,
మీఱిన మదమున మెయి దేలగిల్లఁ
బాఱంగ, వెసపాటఁ బాడుచు, బయలు
జాఱుచు, నల్ల పచ్చనిపొడి మ్రింగి
కోఁరమీసము నుల్చి, గ్రుడ్లెఱ్ఱ చేసి,
కలనివాఁగల బూతు గెరలఁ దిట్టుచును,
'వోలఁగు! రా జెవ్వఁడు? దొర యెవ్వఁ?' డనుచుఁ,
ద్రాగిన సోఁజా మత్తు గాని, యిన్ని
లాగుల నల్లనల్లన నృపుఁ గదిసి, 1400
గూరున రాక బిట్టోకిలిం తొదవ
నూర మద్యపుఁ గంపు నూల్కొనఁ బలికె.
'ఓరి, నా పంచిన యుడిగ మేమైనఁ
గోరి సేయుదు నొఱగొడ్డెంబు లేక
కొలిచెదవేని యీ గోఁచిబాఁపనికి
గలసినధన మంతవట్టును నిచ్చి,
బంటుగా నేలుదుఁ బరఁగ నీ. న్న'ననఁ;—
గంటకం బొదవ భూకాంతుఁ డిట్లనియె.—
'ఓరి చండాలుఁడ, యూరకుండెదవొ?
నోరఁ గ్రేయఁగ వలెనొ పండ్లు డుల్ల? 1410

మేఁగిన=పూసిన. నల్ల పచ్చని పొడి = గంజాయి పొడుము.
సోఁజా=నిట్టూర్పు. మత్తు=కైపు. లాగులన్=విధముల. నూల్కొనన్=
వ్యాపింపఁగా. ఉడిగము=పని. ఒఱగొడ్డెము=అప్రియపు వంకరమాట.
కంటకము=చిత్తాయాసము. నోరన్=నోటిమీఁద.

నుడుగక కల్లు ద్రాగి త్రుళ్లుకొనఁ ద్రావి,
యొడ లెఱుంగక ప్రేలె మూరక నీవు.
కులహీనుఁడవు భానుకులజుని నన్ను
* విలిచి, యేలెద నంటి, వెఱ పింత లేక!
† కట్టిన దోకబట్ట కప్పక తోలు
చుట్టిన దోకచింపి సొమ్మెల్ల నిమము;
కక్కుఱ నచ్చెడి నిన్నుఁ గనుఁగొన; నకట!
నక్కఱ సేయని లేకివాఁడవు నీవు?
నే నెడ! నీ వేడ! నెమ్మిఁ గౌశికుని
కీ నచ్చుధన మేడ! నీలాగు మెట్టు 1420
మెట్టునఁ దటిమిన మెఱమెడు కోప
మెట్టు పుట్టును, పిన్న నెవ్వాఁ డైన?'
నావుడు;—వాఁడును 'నా మీఁద నలుగ
దేవతలకు నైనఁ దీఱ దెల్లందుఁ,
దప్పు లెల్లను దండధరుఁడ నై వెదకి
చప్పుడు గాకుండ జనుల దండింతు.
మాటలఁ బని యేల మాకును నీకు?
మాటి మాటికి నన్ను మాలవాఁ డంచు
నీకు రోయఁగ నేల? నీతండ్రి కులము
నాకులంబును నొక్కనాణె మై యుండు. 1430
నిప్పు డే నెట్లుంటి నేమి? కౌశికుని

విలిచి = కొని. లేకి = పతిత. దండధరుఁడను = తలారిని గాన దండించువాఁడ ననుట - (యముఁడ ననియు.) ఒక్కనాణె మై = సమానోత్కర్షకలవై - హరిశ్చంద్రుతండ్రి వసిష్ఠ శాపమున చండాలుఁ డాయెను-(నేను సూర్యపుత్త్రుఁడను నీవు సూర్యకులజుఁడవు అనియు.)

* 'బిలిచి' † 'కప్పింది తోలు'

యప్పెట్లు దీర్చెద? నవుఁ గాదో? చూఁడు.
తులువ, నీ మది నింత దురభిమానంబు
గలవాఁడ, వీ ముంజిగానిచే నిట్లు
దోసఁగులఁ బడి చిక్కి దొంగ చందమున
వెస కట్టు వడి, నీచ వృత్తి రా నేల?
కినిసి నీతోడఁ దర్కింప నేమిటికి?
ధనముఁ బెట్టిన నెందు దాసులు లేరో?'
అని హరిశ్చంద్రుండు నా యంత్యజుండుఁ
గనలి తర్కింప సత్కుత్రకుం డనియె.— 1440
"నలినాప్త కులనాథ, నాతోడ నీవు
పలికిన మాటల పద్ధతి దప్పె.
* 'మునినాథుతో మున్ను మునికిన మితికి
ధన మిచ్చువానికి దాసుఁడఁ గాఁగఁ
గొనిపోయి న న్నమ్ముకొ.' మ్మంటి గాని
'వినుత సత్కులజాని వెవరికి నిమ్మనవు.
వీని కులం బేల? వీని రూ పేల?
వీని గుణం బేల? వీని పెం పేల?
మా లైన నేమి? బ్రాహ్మణుఁ డైన నేమి?
తోలు గప్పిన నేమి? తులు వైన నేమి? 1450
గంజాయి దినె నేమి? కలు ద్రావె నేమి?
అంజక ధన మిచ్చునతఁడె నా మెచ్చు.
పల్లెత్తి యెలుకలఁ బట్టి నోపినను,
పిల్లి శాస్త్రమె? మంటిపిల్లి యే చాలుఁ.
'గోరిన ధన మిచ్చి కొన రం డ'టంచు

ముంజిగాఁడు=వటువు. అంజక=వెనుదివియక. మునికిన=పలికిన.

---

* 'మునిపిన మితికి'

నూరక మొఱ పెట్టుచుండ నాపాలె?
వారక నినుఁ గొన వచ్చిన వారి
తో రాయిడించి పోఁ దోల నీ పాలె?
మలఁకలు మాని యీ మాలని నేలి
కలధన మిప్పింపఁ గలవా? కాదేని 1460
నెక్కుమాటలు గట్టిపెట్టి, సత్యంబు
దక్కి, 'బొంకితి.' నని తలఁగి పోయెదవా?
బలువున నినుఁ ద్రాటఁ బట్టి పట్టెదము
కలయఁ ద్రిమ్మర నాకుఁ గారణం బేమి?
విను నాప్రతిజ్ఞ;—నీ విత్త మింతటికి
నినుమడి పెట్టిన నింక నొండొకని
కేగతి నిను నమ్మ, నితనికే కాని,
శ్రీగురు నాన, కాశీనాథు నాన."
యని రాజు మునిపుత్త్రుఁ డాడువాక్యముల
విని యంత్యజాఁడు మోము వికసింపఁ బలికెఁ.—1470
' పరిణమించితి నిన్ను బాఁపఁ నడుగ;
తిరుగక యీమాట తిరముగా నిలుపు.
నక్క పేయని లేకివాఁ డని నన్ను
లెక్క సేయక కరాళించె నీ రాజు.
వాటమై యీమాట వడి నమ్ము వోలె
నాటి యున్నది నేఁడు నా మనంబునను.
గంటక యీయప్పు గంటి యీ తులువ
బంటుగా నేలక పాయదు కోప.

రాయిడించి=జగడించి. మలఁకలు=చిక్కులు. ఏలి=కొల్చి(?)
అంత్యజాఁడు=మాల. కరాళించెక్ = నిందించెను. అమ్ము = బాణము.
గంటక=వెనుదివియక. గంటి=పెట్టి.

మప్పు ధనం బింత యని గణి నాకుఁ
జెప్పుము చెల్లింతుఁ జేకొను.' మనిన;— 1480
నలరి నక్షత్రకుఁ డతనితోఁ దెలియఁ
బలికె:—'నీ భూపాలుపై తమి గనెడి
చేతిసంకెల వీడఁ జేసిన వేని,
దాతవు నాపాలి ధర్మదేవతవు;
వేడుకజట్టి గావించి నా పూన్కి
దీరె నాడెను; మాను విత్త మింతి నిఁక,
బోఁగి, యీఁతనుఁ గానిలోఁ దన, జట్టి
వీఁగక, సర్వభాసిఁ యుదవ వేఁ,
పురుషుఁ డేనుఁగు నెక్కె పాడవుగా నెక్కె
నారత్న మెగసిపో నైదిసపాడవు 1490
ఘనరాశి మా కిమ్ము; తడయక యిమ్ము!
నిను నిక్క మిది సుమ్ము, వీఁడు నీ సొమ్ము;
గాను.' మన్న వాఁడు నిక్కుచుఁ బల్కె:—"నీవు
ఘనరాశి యిచ్చోటఁ దలఁక యిత్తు.
నొక విచారము మాను నొదవె. నీ రాజు
సుకవాసి, పసిపంద, చూపుగాజుంబో,
మామిడి క్రింది సోమరి, మేదపంతు,
బూమె తుంటరి, యెనుపోతుపై వాన,
మొండరి, చల్ల చప్పుడు, గోడచేర్పు,
చండిపో, తనుగట్టిజాడ నున్నాఁడు. 1500

గణి = మితి. వేడుకజట్టి = తమాషాబేరము. వీఁగక = విడువక. తలఁక = అవలికిపోక. మామిడిక్రిందిసోమరి = మామిడిచెట్టుక్రింద 'ఆ పండు తనంతట రాలి నా నోటఁ బడునా.' అని ఆసించి పడియుండు సోమరి. బూమెతుంటరి = వేసాలమారి మొండరి = మొండివాఁడు. చల్లచప్పుడు = జడుఁడు.

చెప్పినపని బాగుగ సేసిన వేళ,
ముప్పిరి గొను కోపమున మొఱ వెట్ట
దుష్టుఁడు వీఁపు కంతులు గట్ట మోఁది
జడ్డు వాపినఁ, 'గొల్వు చాలుఁ నా కనుచుఁ
దక్కి పోయిన, వెంటఁ దగుల నా కేమి?
యనుకొనఁ బెనఁచిన ట్లున్నాఁడు వీఁడు.
గొలుసు దప్పినయట్టి కోఁతిచందమునఁ
గలఁడు మావు రాక్కము గాని పోఁడు.
పెళ్లాలు పుత్త్రులు హితులు బంధువులుఁ
దల్లిదండ్రులు నన్నదమ్ములుఁ గలుగ 1510
వాని నెమ్మని నమ్మ వచ్చు గా; కిట్టి
వాని నేగతి నమ్మ వచ్చు నా? కనిన;—
నక్షత్రకుండు భూనాయకుఁ జూచి
దక్షతఁ జండాలుఁ దగ నొడంబఱచి
"పూఁట పూఁటకు జనుపుడు వచ్చి దనకు,
'పూఁటకాఁపవె నీవు పొ. మ్మ'ని యనక
మిఱి వేక మున్నె నీ మీఁదిధనంబు
మఱిమునఁ జెల్లింపు మా కిప్పు. డ" నుచు,
బోధించి ప్రక్కలు వోడుచు నవ్వఁడుగ
బాధను నలసి, భూపతి మదిలోన 1520
'నెడపక ధనముఁ బ్రో విడి నేఁటితోడఁ
గడతుఁ గౌశికు మాయఋణము మే'ననుచు,
వీరబాహును జూచి విను మని పలికె.—
'నీరీతి నపనమ్మి కేల నా మీఁదఁ?

కంతులు=కణుతులు. జడ్డు=జడత్వమును. తక్కికొని=దూసికొని. దక్షత=నేర్పుమెయి. పూఁటకాఁపవె=నీవు నాకైపూనుకొన్నవాఁడవా.

జాల నీతని కుఱ్ఱ సత్యంబుకొఱకు
నూఱిపోఁగనఁ జిక్కి నుసల కున్నాఁడఁ.
దల్లి సత్యము నాకుఁ, దండ్రి సుజ్ఞాన,
మెల్లెడ సోదరుఁ డెసఁగు ధర్మంబు,
చెలువార ధైర్యంబు చెలికాఁడు, శాంతి
కులసతి, వినయంబు కొడుకు చర్చింప. 1530
నే సత్యమునకుఁగా నిప్పుడు నీకు
దాసుఁడ నై జట్టి దక్కుచున్నాఁడ.
నట్టి సత్యంబు నేఁ డగు నాకుఁ బూఁట.
గట్టిగాఁ జేపట్టి కలఁక పో విడువు.
నీయాజ్ఞఁ దల మోచి నీ కనుసన్నఁ
బాయక నీపంపుపను లొడఁ గూర్తు.
నలఁగక నా చేయు నంతకాలంబు
నలసిన, సొలసిన, నటు నిటుఁ జనిన,
మఱచిన, వెఱచిన, మఱి నీ ధనంబుఁ
జెఱచినఁ, బఱచినఁ, జేయఁ లే ననిన, 1540
విసికినఁ, గసికిన, వెసనిద్ర నొంది
నుసలిన, మసలిన, నుప్పిఁ జెప్పినను,
మెఱుఁగులు గ్రమ్ము నా మేటి ఖడ్గమునఁ
దఱిఁగి రక్తము గాఱఁ దన తల ద్రెంచి
నీ పాదములమీఁద నిలుపుదు. నిదియు
నా పూని.క' నిన;— సంతట సమ్మతించి,
వీరబాహుఁడు తనవెంట నేతెంచు

నుసలక = చలింపక. పూఁట = పూఁటకాఁపు. అలఁగక = వెను దివియక. పఱచినన్ = పాఱిపోయిన. కసికినన్ = కర్కశకోరముగాఁ బల్కిన. మసలినన్ = ఆలస్యముచేసిన. తన = నా.

ఘోరమూర్తుల నతిక్రూరవర్తనులఁ
దన కింకరులఁ బంపి, ధనముఁ దెప్పించి,
ఘనతరపర్వతాకారంబు గాను 1550
బెనురాసి వోయించి, ప్రియము రెట్టింప
మునికుమారున కిచ్చి, మ్రొక్కి పొమ్మనిన;—
నక్షత్రకుండు నానందంబు నొంది
లక్షభంగుల నృపాలకుని దీవించి,
'యుర్వీశ, మాకు నీ వొడఁబడ్డధనము
సర్వంబుఁ జెల్లె నీశ్వరసాక్షిగాను.
విచ్చేయు మిఁక.' యని, వీరబాహునకుఁ
జెచ్చెర నప్పన సేసెఁ జేసేత.
దివినుండి కనుఁగొని దివిజులు మెచ్చి,
యనఘనీతతేజుఁ గాఁకలి దప్పు 1560
లాదవ కుంచఁగ వరం బొసఁగి రాజేశ.

— హరిశ్చంద్రుఁడు వీరబాహునిఁ గొలుచుట. —

సదయుఁడై యంతటఁ జన నంత్యజుండు
ముద మారఁ దనగృహంబునకుఁ బో నటు
గదలి, సగర్వంబుగాఁ దనచేతఁ
బట్టిన పశుమాంస భారంబుఁ జంకఁ
బెట్టిన మద్యంపు బిందియ నిచ్చి,
'కొని రమ్ము నీ' వన్నఁ;—గుణలయేశ్వరుఁడు
వినయసంభ్రమములు వెలయ సహించి,
* యే పిడిముడిపాటు నే వికారంబు

వసఁగ=ఒప్పుగా. చిడిముడిపాటు=తొట్రుపాటు.

* 'పిడిముడి' ఇది శ్రీకాళహస్తి మాహాత్మ్యములో 'పిడిముడి పట్టంబులు' అను ప్రయోగము వంటిది.

నే సిగ్గు రోఁతయు నెసఁగక, వానిఁ 1570
గొలిచి సంగడిఁ జనుగోసంగిబంట్లఁ
గలసి, తా నటు చని, కలయ నెల్లెడలఁ
బడి యున్న ముడుసులు, పసరంపుఁ దలలు,
బడికి వేయఁగ నెండఁ బఱచిన తోళ్లుఁ,
గఱచి కుక్కలు పీకఁగాఁ జెమఁగొమ్ము
లూడఁ దీసిన కీతి నున్న డొక్కలును,
* నఱద లై నెత్తుర నడియఁ గుత్తుకలు
తఱిగిన గోవులుఁ, తల లైన పచ్చి
† మూఁయలుఁ, జెదరిన ముఱికి నంజుళ్లు,
నఱమ కాకులుఁ, గల యా మాలవాడ 1580
నడఁ జొచ్చి, క్రేవులు వాతి కేతేర
‡ నడరు దుర్గంధాన కణుమాత్ర మైనఁ
గించుపడక, శంకింపక, ధైర్య
మింకక, చండాలునింటికి నేఁగి,—
యుదరంగ భూపాలుఁ డామాల దన్నుఁ
గదఁగి పంపుచు నున్న కష్టంపుఁబనులు
నెలకొని నిముసంబు నిలిపిన కాలు
§ నిలుపక సోలయక నిద్దుర వోక
కలఁగక పన్నొదికములపై నాస

గోసంగి=మాల. బడికి వేయఁగన్ = ఊనుటకు - మూఁయలు= ఖండములు. నంజుళ్లు=మాంసములు. క్రేవులు వాతి కేతేరన్=రోఁతచే కడుపులోని క్రేవులు నోటిలోనికి వచ్చునట్లుగా. కింకిరి=రోఁత.

* 'కడియు పత్తికలు' † 'మురియలు' రేఫసందేహము. ‡ 'దుర్గంధంబు దను' § 'సోలక' - అధోలిపి వ్యర్థము.

గొలుపక వ్యపగతక్షుత్తృష్ణుఁ డగుచు 1590
మొగము ముకుళింపక ముడుఁగక రేయుఁ
బగ లన కమ్మహీపాలుఁ డొనర్ప;—
నెఱసులుఁ దప్పులు నెమకుచు, నొక్క-
వెఱవు చిత్తంబున వెదకి, 'సత్యంబు
తెఱలంగ వీని ప్రతిజ్ఞఁ దప్పించి
కర మిష్టుఁ డొనరింతుఁ గౌశికమునికి.'
అని నిశ్చయము సేసి, యావీరబాహుఁ
డొనరంగ నొకరాత్రి యుర్వీతలేంద్రు
తొడలపైఁ బదములతుదఁ జాఁపి భక్తి
నడుగు లొత్తుచు నున్న, నతని నంతంబు 1600
నొఱయ మాయానిద్ర నొంది, రే యెల్లఁ
జరణసేవ యొనర్చు జననాథుఁ జూచి,

—హరిశ్చంద్రుండు వీరదాసునుపేర వల్లకాటిని గాచుట.—

'రాజా, నీదెస నాకు నల్లంబునందు
వాఱక కొంతవిశ్వాసంబు వొడమెఁ.
బన్నుగా నాసేయు పనులపై నిన్ను
మన్నించి నిలిపెద మది నలి లేక.
నను మది చెప్పెద నిశ్చయంబు గాఁగఁ
జెను పొంద నీ పురి ప్రేతవనంబు
నా గుప్తగాఁ జేసివాఁడ. నీ వచటి
కేఁగి పీనుఁగుఁ గాటి కెవ్వరేఁ దెచ్చి 1610
కైకొని శవ మిచ్చుగాఁ గాల్చ నరలి

వ్యపగత=పోయిన-క్షుత్=ఆఁకలియు-తృష్ణుఁడు=దప్పియుఁ గలవాఁడు. నెమకుచున్ = వెదకుచు. ఒఱయన్ = పరీక్షించుటకై. ప్రేతవనంబు=వల్లకాటిని.

పోకుండ, నా యాన వొడిచి, యీకాశికము
తొల నున్న వస్త్రంబు మొగము కోకయును
గల నొప్పు నొకమాడ వాతిపాతికయుఁ
బెను పొంద నా కిచ్చి, పిండాశనంబుఁ
దిని నీవు బ్రతుకు మీ దినమూననుండి.
నిరదా సనుపేర వెలయు నీ విప్రుడు,
కోరి పట్టెడు ముద్రగుదియ గొ' మ్మనుచుఁ
దనచేతి కిచ్చినఁ దగఁ బరి పూని
వినయంబులో మ్రొక్కి, వీడ్కొని పోయి;— 1620
యత్తఱిఁ, గముఁగం పడర దిక్కులను
మొత్తమై నిగుడు క్రొంబొగల నంతంత
నుండు నొల్కులఁ జేరి - మానవమాంస
ఖండంబు లొండొండ గసికలఁ గ్రుచ్చి
కమ్మగాఁ గాల్చి - చంకటఁ బెట్టి - మోసఁగి -
సొమ్మది నృత్యంబు సలుపు భూతములు, ✓
సగము గాలుచు నున్న శవములఁ బట్టి
తిగిచి గుంపులు గూడి తినుపిశాచములు, ✓
నెడ నెడ బొక్కల నిడిన బాలకుల
వెడలించి భక్షించు బేతాళతతులుఁ, ✓ 1630
దలకాయలకు మూఁగి తమతమ ననుచుఁ
గలహించు డాకినీ గణములు, మఱియు ✓
వడి వధ్యశిలలపై నడిచి యందంద
మడువు లై పేరిన మనుజ రక్తములఁ,
బూతియల నట మ్రింగి పులి త్రేఁపు లడర

ఆన వొడిచి = ఆన పెట్టి. మాడ = అరవరా. వాతిపాతిక = వాతి కాసును. పిండాశనంబు = పిండపుఁగూడు. ఒల్కులకు = సొదలను.

నఱుగక పొరలాడి యఱచు రక్కసులు,
మునుముగాఁ గొఱ్ఱుల మోఁకాళ్ల నూఁది
కొని నిక్కి - యా మీఁదికుణపశల్యములఁ
దొడికి - దంష్ట్రిల నొక్కి - దుస్సి రాఁ దిగిచి
కడఁగి క్రక్కుడు జంబుకములుఁ దోడేళ్లుఁ 1640
బిండాన్న శేషముల్ ప్రిదులక మెసఁగి
యొండొండ వ్రాలుచు నున్న ఘూకములుఁ,
గరములఁ గొఱవులు గైకొని పేర్చి
గురులు వాఱెడు పెద్ద కొఱవి దయ్యములుఁ,
బోకుండ మాయపుఁ బూసరుల్ దెచ్చి
చేకొని యమ్మంత్రసిద్ధుల కిచ్చి
తొత్తులగతి నుండి తొడరిన పనులఁ
బొత్తునఁ దినెడు పెంపుడు దయ్యములును,
పరఁ గూడి ఋగ్యజుస్సామ వేదములు
పరఁగ గణించెడు బ్రహ్మరాక్షసులుఁ; 1650
గ్రమముగాఁ గలిసి, వెక్కసమును వెఱపు
నందంద యొదవించు నా రుద్రభూమి-
నా రాజశేఖరుం డటుఁ బ్రవేశించి;
ధీరుఁడై నిజ ఖడ్గ దీప్తులు నిగుడఁ
జుట్టి పేరము పెట్టి నుదికడ నొడిసి
పట్టి కూఁతలుఁ బెట్టు బలువిడి మోఁది,

నునుముగాన్ = క్రమముగా. కుణప శల్యములన్ = పీనుఁగుల యెముకలను. తొడికి = కఱచుకొని. దంష్ట్రిలన్ = కోఱలతో. దుస్సి = ఊడి. గురులు = పరువులు. మంత్ర సిద్ధులకున్ = వల్లకాటిలో మంత్ర సాధన సేయువారికి. తొత్తుల = లంజెల. తొడరిన = సక్తులయిన. పొత్తులన్ = సంగడిగా. పేరము = పరుగు

యెల్ల భూతంబుల నెల్ల డాకినుల
నెల్ల శాకినుల మోహిని పిశాచములఁ
గనుఁగొని, 'నేఁ డాదిగా వీరు గూడి
చని వీరబాహుని సదనంబునందు 1660
వట్టిఁ గొట్టము నీళ్లు వెలయంగ గసవు
కట్టెలు నివి యాదిగాఁ గలపనులు
పగ లెల్లఁ జేసి, మాపటి కిట వచ్చి,
తగనైన నీ కాడు తిరుగ రా నుండి,
యప్పట నెవ్వరు నెఱుఁగక యుండ
వచ్చి పీనుఁగుఁ గాల వైచి పోకుండ
నా లీల కొఱవిదయ్యంబుల దివ్వె
కోలల వారుఁగాఁ గొని గస్తు దిరిగి,
ప్రొద్దునఁ జనుదెంచి పొడచూప కున్న
గ్రుద్ది యీ దుడ్డునఁ గొట్టుదు.' ననియు, 1670
'విపులసంపద గల వీరబాహునకు
జపము సేయుఁడు మంత్రసాధకు.' లనియుఁ,
'బండాలుఁ దనక మాసామి దీవించి
యండు నిచ్చలు బ్రహ్మరాక్షసు.' లనియు,
గట్టిగా నియమను విన్నపముఁ జేసి;
నిట్టరాడును బోలె నిలుచున్న వాని
చేతి కొక్కటిఁ బిలిచి నీ వంక
* గాచుగా నా కొల్వుకాఁడ వై వీఁక
గొట్టి యిందఱఁ బనిగొనుచు నిచ్చోటఁ

వట్టిక = కూలిలేక. కొట్టము = పసులసాల. కాడు = శ్మశానము.
విపుల = గొప్ప.

బెట్టింపు తగు మంచెం జెంపార.' ననిన;— 1680
వసుధం జాంగిలి మ్రొక్కి వాడును నేంగి,
మసలక దిబ్బగా మన్ను వేయించి,
సమముగా ఘన శిలా స్తంభముల్ నిలిపి,
యమరంగ నొకమంచె యామీంద వైచి,
విచ్చేయుమ మని విన్నవించిన; విభుండు
వచ్చి యా మంచెపై వల నొప్ప నుండి
యడిదంబు తోడుగా నా మద్రభూమిం
గడు నప్రమత్తుండై కాం పుండె నంత;—

—చంద్రమతి హంసనారి అనుపేర ఊడిగము సేయుట.—

నటం గాలకౌశిక నాలయంబునను
కటుమాటలను జిక్కి, మలంకలం జొక్కి, 1690
యుపవాసములం గుంది, నుడుకులం గంది,
యపుడు చింతల వ్రేంగి, హృదయంబు గ్రాంగి
కంటకంబుల నొచ్చి కన్నీరు దెచ్చి,
కంటసంబులం జిక్కి, కటువులం బొక్కి,
మురిపెంబు వీడి, మోము గరంబు వాడి,
గరువంబు దూలి, శృంగారంబు మాలి,
విభ్రాంతి మది మీటి, వెలవెలం బాటి,
విభ్రమంబులు జాటి, విశ్వేశు దూరి,
బలురాహుముఖమునం బడి కాంతి దప్పి
జలదరించెడు బాల శశిరేఖ వోలె 1700
నలిగి, యాందటు 'హంసనారి' నాం బరంగి,

అడిదము=కత్తి. ఉడుకులన్ = దుఃఖములచేత. వ్రేఁగి = వేఁగి. కంటకంబులన్ = బాధలను. కంటసంబులన్ = విరోధవచనములందు. కటువులు=కఠినోక్తులు.

బలుబాములకు నోర్చి, పట్టియుఁ దాను
దినమును జంద్రమతీదేవి పనుపు
పనులు సేయుచు; నిట్లు పండ్రెండు నెలలు

—. కాలకౌశికుఁడు లోహితాస్యుని అటవికి పంపుట.—

మునుకొని వర్తింప;—భూపాలసుతునిఁ
గనుఁగొని యొకనాఁడు కాలకౌశికుఁడు
చేర, 'యో లోహిత, చెలఁగి యే ప్రొద్దు
నీరీతిఁ జంటిక్రిం దిటికి యీ తొత్తు
కఱపుల గుడిచాటుకాఁడవై యిట్లు
తఱలవు; వీఁపెల్ల దద్దులు గట్ట 1710
నడుచక కా దింక.' యని జడ పట్టి,
తొడలును జెవులుఁ నెత్తురు లుబ్బ నులిమి,
'యిది యాదిగా నింక నీ వాడలోనఁ
జదివెడి యాబ్రహ్మచారులఁ గూడి,
బుద్ధి దప్పక వనంబునకు నిచ్చలును
బ్రొద్దునఁ జని, పదిప్రల్లె లాకులును
వేలిమి సమిధలు వెలయు దర్భలును
బాలుర పో రుద్వఁ బండ్లు దోసెఁడును
దులపి పత్త్రియుఁ బెయ్యూ దూడకుఁ గసవు
నలవడఁ గొంచు ర. మ్మ'ని నియమించి, 1720
పనిచిన;— వెల వెలఁ బాఱుచు వచ్చి,
తన తల్లి పాదపద్మములపై వ్రాలి,
యనయంబు వగచుచు నశ్రువు లొలుకఁ

కఱపులన్=బోధనములచేత. తఱలవు=కదలవు. అడుచక=కొట్టక. ప్రల్లెలు=విస్తరులకు నాకులన్ని. వేలిమి=హోమపు-సమిధలు=చిదుగులు. అనయంబు=మిక్కిలి. ఉడ్వన్=మాన్పించుటకు.

దన తెఱం గప్పు డంతయుఁ జెప్పుటయును;—
గడుపులోఁ జే వెట్టి కలఁచి నట్లయినఁ;—
గడు భయంబునఁ బొంది, కన్నీరు దొరఁగ
గద్గదంబులతోడఁ గొడుకు మోము మొత్తి,
తరలాక్షి పెదవులు దడుపుచుఁ బలికెఁ.—
'గటకటా! కృప మాలి కాలకౌశికుఁ
డిటు నిన్నుఁ బని కంప నెట్లు నోరాడె! 1780
నడవికి నీ విప్పు డరిగినఁ గాని
తనయుఁడ విప్రుని తలయేరు దిగదు.
పట్టభద్రుని కూర్మిపట్టికి వేల్మి
కట్టెలు మోవంగఁ గట్టడే నీకు!
గట్టిగా భాగ్యంబు గల వధూమణికిఁ
బుట్టిక నాకేల పుట్టితి కూన?
యడవికి నిన్నుఁ బొమ్మనఁ జూచి చూచి
నుడువంగ నే గతి నో రాడు నాకు?
నినుఁ బాసి నిముసంబు నే నిల్వఁ జాల.
ననుఁ బాసి పోయెదే నా ముద్దులయ్య! 1740
చేకొని యిఁక నేమి సేయ నున్నదియో
కాక విశ్వామిత్రుని కపటవర్తనము!'—
అని వెచ్చ నూర్చుచు, నా పుణ్యసాధ్వి
వినయంబుతో నెల్లవేల్పుల వేఁడి,
దనుజ దర్వీకర తస్కర భూత
ఘనతర మృగ పక్షి గణములవలన
నవిరళంబుగఁ బ్రాణహాని లేకుండ

తలయేరు=తలనొప్పి. పట్టభద్రుని = పట్టాభిషిక్తుఁ డైన రాజు యొక్క. కూర్మి = ముద్దు. కట్టడి=పనుపు. అవిరళంబుగన్=బొత్తిగా.

కలయంగఁ దోడ్పడి కట్టగాఁ గట్టి,
సమిధలు దల కెత్తి, చను మన్న; - మొగము
చెమరింపఁ - గూఁకటి చీకాకు పడఁగ -
దడ వడంకులు గొంచుఁ దను వెల్లఁ గంద -
నడుగులు దొట్రిల్ల - నల్లన నడచి,
వచ్చి యల్లప్పటి వటమూలమునను
జెచ్చెరఁ దల మోపుఁ డించి, రాసుతుఁడు 1800
చల్లని జలము లచ్చటిగుంటఁ ద్రావి,
యొల్లన మరలి యా యుర్వీరుహంబు
నీడఁ గొంతొక సేపు నిద్రించి, తన్నుఁ
గూడి వచ్చినవడుగులు దలఁపింపఁ,

—లోహితాస్యుని కృష్ణనాగుఁడు కఱచుట.—

'మనములో నిందాక మఱచి యున్నాఁడ.'
ననుచుఁ, బత్త్రిములు రయంబునఁ గోయ
నొకకాలు పుట్టపై నూఁది - యాపాద
మొక కొంత నిక్కి - ప్రమా నూఁతగాఁ ద్రొక్కి -
వాలు కొమ్మొక కేల వడి వంచి—యున్న
కేలు సాఁపఁగ - గమకించు నాలోనఁ, 1810
గాలకంఠ కఠోర కర కంపి తోగ్ర
శూలాగ్ర నిర్గత స్థూల కీలాభ
లోల జిహ్వాయుగ లోచనం బగుచుఁ
గ్రాలెడుఫణము భీకరముగా ముడిఁచి

గూఁకటి=పిలకజుట్టు. దడవడంకులు = అధికకంపములు. ఒల్లన = మెల్లఁగా. కాలకంఠ = శివునియొక్క. కర = చేతి చేత. నిర్గత = వెడలిన. కీలా = జ్వాలవంటి. ఆభ = ప్రకాశముకలదైన. లోల = చలించుచున్న - జిహ్వా = నాలుకయును. అయుగలోచనము = ఎఱ్ఱనికన్నును గలది.

యాలోన నడఁగిన యమ్మహా భుజగ
మాలోహితాస్యుని నదరంటఁ గఱచె.
* నా విషవహ్ని భగ్గని పేర్చి మేన
నాసహింపక మున్నె 'హా మాత!' యనుచుఁ,
జావుకో సరి పోల్పఁ జనుమూర్ఛ నొంది,
భూసురపుత్త్రుండు భూమిపైఁ ద్రాలె. 1820
నంత భస్మీభూత మయ్యె నా నటము.
అంతియ కాని యాయాదిసర్పంబు
పనిపడి చంప నోపమి బాలు నతని,
జనని పాతివ్రత్యశక్తి నెంపునను.
అది చూచి ముని పుత్త్రు లాశ్చర్య మంది,
'మదిలోనఁ దలఁప, నీ మనుజేంద్రసుతుఁడు
నిగిడిన విషవహ్ని నిలువునఁ గాలి
పోగిలి భస్మము గాక, పోలించి చూడ,
నల కాలకూట మహాగరళంబు
చెలఁగుచు మ్రింగి మూర్ఛితుఁ డైన శివుని 1830
వడువున నున్నాఁడు; వాడదు మోము,
విడఁవదు తనుకాంతి వీస మంతయును,
బదతలంబులు గాజు వాఱవు. నిప్పుఁ
జెద లంటునే! నలచేతి యీ రత్న
వలయ మే మంచు దీపించి కట్టినదో
తలపోయ మును వీనితల్లి దా!' ననుచు,
నతిమతిఁ బురమున కరిగి, యా వార్త

అదరు అంటక = నిప్పుక యుంటునట్లుగా - భగ్గాలుమను నట్లుగా. వడువునక్ = విధమున. అతిమతిక్ = సంభ్రమమున.

* 'భగ్గునఁ బేర్చి' అను ముద్రణమున యతిభంగము.

తెలుఁ గొప్పఁ జంద్రమతీ దేవితోడ
గలుతులు సెప్పి వస్తులు చని. రంతఁ,

—చంద్రమతి సుతుఁ గూర్చి విలపించుట.—

గొఱగానిపలు కనుక్రొవ్వాఁడి వేఁడి 1840
మెఱుఁగుఁగైదువు నాటి మెఱమిన, గుండె
పఱియలుగా వ్రీలి ప్రాణంబు లెడలి,
యదః, భూసురుదేవి 'హా పుత్త్ర!' యనుచు,
మొదవిన పెనుమూర్ఛ నొక్కింతతడవు
తఱిగిన కదళీ చందంబున నేల
నొఱిగి, చేష్టలు దక్కి, యొయ్యనఁ దెలిసి,
నేలలఁ బొరలుచు, నిగిడినవగల
వాలుఁగన్నుల నీరు వఱద లై పాఱ,
'ఓకటకటా! నా లోహితాస్య, నా కింక
* దిక్కెవ్వ? రిటమీఁద? దరు నేది బ్రతుక? 1850
నీదుఃఖవార్ధి నే నేతెప్పఁ గడవ
నేఁడుద? నీవిధి కే మని వగతుఁ?
పతిఁ బాసియును నిన్నుఁ బట్టి నాపట్టి,
మతిని నే దిగులును మఱచి వర్తింప,
నెక్కడ నుండి నేఁ డిటు వెంటఁగంటి
తెక్కలి దైవంబు ద్రెక్కొనె నిన్నుఁ!
† బుట్టక పుట్టెఁ బుట్టుభోగిపయిఁ
బుట్టుభోగికిఁ బగఁ బుట్టె నేమిటికి?

మెఱమినన్ = త్రిప్పఁగా. పఱియలు = బ్రద్దలుగా. వార్ధి=సముద్రము. తెక్కలి = వంచకుఁడు. ద్రెక్కొనెన్ = చంపెను. పుట్టుభోగిపయిన్=ఆజన్మశ్రీమంతుని మీఁద. భోగికిన్=పాముకును.

* 'బ్రతుకు కేదుః' † 'పుట్టభోగికి'

నప్పాపజాతిపు ర్వద రంటఁ గాంచు
నప్పుడు నన్ను నే మని తలంచితివో? 1860
వేఁడిమి హృదయము మీఱ విఱ్ఱున కెఱుకు,
'వీఁడు కొండికవాఁడు విపిన భూములకుఁ
గనికరింపక పంపఁగా నెట్లు వచ్చు?'
ననక కృపాహీనుఁ డై నిన్నుఁ బంపెఁ.
బంపెఁ బో, నీకుఁ గాఁ బనిఁ బూని యడవి
కింపెసలార నే నేల పో నైతిఁ?
బోవుట గలిగినఁ బాత్రి నిట్టి గోలు
పోవుదునే? బుద్ధిఁ బుచు వెట్టు మేనొ?
నీ పుట్టి నప్పుడు నెమ్మి దైవజ్ఞ
లేపార నిల యెల్ల నేలెద వనుచుఁ 1870
గడఁగి పల్కిరి గాని కాలాహిచేత
నడవిలోపలఁ జత్తు వనరైరి తనయ.
అడవికి నీ వేఁగునపుడు - కన్నీరు
వెడలెడు నీ వాలు వెడఁద గన్నులును -
విన్ననై పెదవులు విఱిచి దైన్యముః
నన్న గ మ్మని పిల్చు నలిగొట్టుపలుకుఁ -
బలు చని చెమటగో ఫాలభాగమునఁ
గలగొన నంటిన కాక పక్షములుఁ -
దలపోల వెడలెడు దాఁక నా దెసకు
మలయుమూడ్కులుఁ - గల మంచి నీ మోముఁ 1880

కొండికవాఁడు = బాలుఁడు. విపిన = అడవి. ఇల = భూమి. కాలాహిచేతన్ = నల్లత్రాచుచేత. వాలు = నిడుద. వెడఁద = వెడల్పు. నలిగొట్టు = సన్నసన్నపు. ఫాల = లలాట. కాకపక్షములు = జులుపాలు. మలయు = తిరిగెడు.

గన్నులఁ గట్టిన కైవడిఁ దోఁచు
చున్నది, యిప్పు డెట్లోపుదు మఱఁక?
ప్రొద్దు నేఁ డిదె క్రుంకెఁ, బాలమునుండి
ముద్దు లేఁగలు వచ్చి మొదవులఁ గలసె.
మనమున మోహంబు మల్లడి గొనఁగఁ
జనుదేవు నీ వేల? చన్నులు సేపె.
నేపరింపుదురొ నన్నిట్లు మా యయ్య?
నా పుత్త్రరత్నంబ! నా నిధానంబ!"
యని, పెక్కు భంగుల నడలు—భూపాలు
సతిపై నా విప్రవనిత గోపించి, 1890

—కలహకంఠకి చంద్రమతిని అదలించుట.—

"[illegible], యమంగళ్య మొదవ నేడ్చెదవొ
యీసంధ్యప్రొద్దు మా యింటి ముందటను?
గలవాని చీమల గామల వలెను
జెలఁగుచు ముందఱ శిశువు లాడఁగను,
నీ కేల పలవింప? నీ కుమారునకు
నీకును గాఁ జెడె నేఁ డిల్లుఁ బెల్లుఁ.
బోకాడి నట్టి యా ప్రోడని కేడ్వ
* వాకుఁ బోలును గాక; నా సూత్రధారి!

మొదవులన్=ఆవులను. మల్లడి=పెనఁకువ. ఏపరింపుదురొ=దుఃఖపెట్టుదురొ. గామ లనఁగా చీమలలో నొకజాతి విశేషము - చీమల గామలవలెను=పలువురు అంతటను చేరి అనుట. పెల్లు=పెగడు-ఇల్లుఁ బెల్లున్=సర్వము అనుట. పోకాడినట్టి=పాటిపోయినట్టి. ప్రోడనికిన్=గడుసుకట్టువానికి. నాసూత్రధారి=ఓసి నావేసాలమారీ - సూత్రధారి=ప్రధాననటి.

* 'వాకుఁ బోదు'

కొడుకు నెడకో దాఁగఁ గాఁటుకగా నంపి,
'కడు నుగ్ర భుజగంబు గఱచిన దనుచు, 1900
వెడయేడ్పు లేడ్చుచు, వెదకుచు నందు,
వెడలి పోఁ జూచెదో వేసాలు కన్ని?
లోకంబులో లేని లోటతాటకత్తె,
* నీ కువాడమ్ము లన్నియుం మాకుఁ దెలియుఁ.
గైకొని మేఁకలఁ గాచి రా పొమ్ము;
నీకంటె మిక్కిలి నెఱజాణ నేను.
† గొడుకుకై విఁపించు కొనుము నీ వున్న,
§ నెడప కెవ్వ గొనత్తు రీపను వెల్లఁ?
చాలు లే లెమ్ము పిసాళింప. క'' నుచు,
నా లీల దుర్భాష లాడుచు నన్న 1910
కాలకౌశికుభార్యఁ గనుఁగొని, వగపు
లోలోన నడఁచి, యాలోలాక్షి పలికెఁ.—
'తల్లి, నా మీఁద నిత్తఱి దయ నుంపు,
ముల్లంబులో నిది యొండుగాఁ గొనకు;
విస మెక్కి చచ్చెనో విపినంబు లోనఁ,
బొసఁగంగఁ గొఱప్రాణముల నున్నవాఁడో?
చొప్పడ నా పుత్త్రుఁ జూచి రా నొకని
నిప్పుడే పంపు. వాఁ డీల్గక మున్నె
మసలక తెప్పించి, మందు పోయించి,
పసనుగా నొసఁగంపు ప్రాణదానంబు.' 1920

లోటతాటకత్తె=జిత్తులమారి. కువాడమ్ములు=కపటములు. పిసాళింపక=దొంగయెత్తులు వేయుక. ఈల్గక=చావక. మసలక=తడయుక. పసనుగాక=చక్కఁగా.

* 'లన్నియుఁ దల్పు మాకు' † 'కొడుకుకు.' § 'కవ్వరు సేతు'

ననుచు, దైన్యము దోఁప నా రాజదేవి
తను వేఁడుకొనుచుఁ, బాదములపైఁ బడినఁ;—
గలహకంఠిక కనికర మింత లేక
తల మని మూంగలఁ దలఁ బాయఁ ద్రోచి,
* 'తొలుతటిసొమ్ముతోఁ దో డింకఁ గొంత
గొలుసఁ జూచెదవు, మిక్కిలి జాణ వౌదు.
కట్టెలు దెమ్మన్న, ఘనభుజంగముల
పుట్ట లెక్కఁగ నేల పోయె నీకొడుకు?
చేకొని యిది మేము చేసిన తప్పె?
వా కట్టి మైతిమి వసుధఁ బాములకు? 1930
మందుల విలువలు మా కేడఁ గలవు?
మందు పెట్టఁగ లేము, మనఁ జేయ లేము,
వెదక నంపఁగ లేము, వెజ్జుఁ దే లేము,
మదిమదితో నుండి మా కేమి శ్రద్ధ?
పీడ వాయదు మాకు బిడ్డఁడు నీవుఁ
† గూడు గూడకు సడి గొట్టుచు నడిగి. (?)
ఉన్నమాటలు మాని, యూరక వచ్చి
పన్నుగా నీ చేయు పను లెల్లఁ దీర్చి,
ప్రొద్దు వోయిన మీఁదఁ బోయి నీ పుత్త్రు
సుద్ది నిక్కంబుగాఁ జూచి ర. మ్మ' నిన;— 1940
నుత్తర మొండాడ నులికి, యా సాధ్వి

తలము = తొలఁగుము. వా = నోరు. మనన్ = బ్రదుకునట్లు. వెజ్జున్ = వైద్యుని. మదిమదితోన్ = నెమ్మదిగా. సడిగొట్టుచున్ = నింద గలిగించుచు. ఉన్నమాటలు = కడమమాటలు. సుద్ది = వృత్తాంతమును.

* 'తొలుతటిసొమ్ముకు' † 'సడి గొట్టఁగ యడిగి'

చిత్తంబులో శోకశిఖి సంధుకొండ,
జాము పోయినదాఁకఁ జాఁగలఁ గొట్ట,
బాములఁ బొందుచుఁ బను లెల్లఁ దీర్చి,
బడలియు, సతి వచ్చి, భక్తి దీపింప
నడుగా లాస్తము మున్న; — నా విప్రునిత
నడి జొల్లు సెలవుల నడరా, నూరుపులు
నిడుద లై గొటగొట నిగుడ, వెండ్రుకలు
విడిసి జాంజాలుఁ దల క్రేలాడఁ, జెమట
దొరఁగఁగ కక్షంబుల దుర్గంధ మెసఁగఁ, 1950
పిసరు గాఁచినకుండ పేర్చు చందమున
నెసఁగిన బాఁకి నోరంతయుఁ దెఱచి,
కలకంఠిల వాడగంతలు జెదరఁ,
బొలుచఁ బండ్లను బెటపెటఁ గొరుకొనుచు,
నొడలిచీర నెఱుంగ కుదరంబు పెద్ద
తవగంబుగతిఁ దోఁపఁ, దనప్రక్కలందుఁ
బడుగున జేకయు బరఁ బడి మునిఁగి
పసులు గూర్కొంగఁ, బండ చందమునఁ
దెప్పున నిద్రఁ జెందిన యాట మీఁద; —

—చంద్రమతి పోయి తనయునిం గనుట.—

న ప్పద్మలోచన యల్లన లేచి, 1960
యంధకారమును శోకాంధకారమును

శోకశిఖి=దుఃఖాగ్ని. జాఁగలఁగొట్టన్ = బాధింపఁగా. బాములన్ = దుఃఖములను. సెలవులన్ = పెదవిమూలలందు. జాంజాలుఁదలన్ = చింపిరితలయందు. కక్షంబులన్ = చంకలయందు. పిసరు = కడిగిన ధాన్యములో క్రోవుడు పడినది. తవగము = ఎద్దుమీఁద నీళ్లు తెచ్చెడి తోలుసంచి.

బంధురం బగుచు లోపల వెలుపలను
గిఱికొని కవియంగఁ గంగేల నొక్క-
కొంటఁ గైకొని, వడుగులు సెప్పి చనిన
కడకుఁ బోయినత్రోవ గా, నొక్క-తెయును,
దొడరిన పతిభక్తి తోడుగా, నరిగి,
పొడవైన వటభస్మ పుంజంబు గాళ్ల
కడను - బుట్ట తెలాపి కడ - నుండ - నిట్లు
పడి - కన్నులర మోడ్చి - పాదముల్ వీడు
* పడఁ జాఁచి - మృదుపాణిపల్లవయుగము 1970
వెడఁదయురంబుపై వ్రేసి - గళంబు
కుడి దిక్కు- భుజముపైఁ గొండొక వంచి -
మొగ మోరగాఁ బెట్టి ముందటిచుంచు
జిగి దప్పి కెంధూళిచే బీఱువాఱి -
యొక వికారము లేక, యూరక త్రొల్లి
ప్రకట నిద్రావస్థఁ బరఁగుచందమున
నున్న - యాలోహితాస్యునిఁ జూచి 'ప్రాణ
మున్నదో? లే. ద'ని యువిద మూర్ఛిల్లి,
† ధర మీఁదఁ బడి పెద్దతడవు గాఁ దెలిసి
పురపురఁ జిత్తంబు పొక్క- నందంద - 1980
చెందమ్మి రేకులఁ జెనకు హస్తముల

బంధురము = దట్టము. పోయినత్రోవగాఁ = పోవునట్టిదారి యందు. వటభస్మపుంజంబు=మఱ్ఱిబుగ్గిరాసి. మృదు పాణి పల్లవ యుగము=మెత్తని చేయి చిగురు దోయిని. వెడఁద యురంబు పైఁ=విశాల వక్షము మీఁద. గళంబు=మెడ. చుంచు = పిల్లజుట్టు. జిగి = కాంతి. కెంధూళిచేఁ=ఎఱ్ఱనిదుమ్ముచేత. బీఱువాఱి=వన్నెమాసి. చెనకు=కేరు.

* 'వడఁ జాఁచి' † 'పెద్దదడవున'

ముం దలయూను మొగంబును మోఁదుకొనుచుఁ,
జాఁగి లెడలిన జంత్రంపుబొమ్మ
పోలిక మూర్ఛిల్లి, పుత్త్రిపై వ్రాలి,
క్రమ్మఱఁ దెలివొంది, కన్నీరు దొరఁగ
నమ్మదిరాక్షి యి ట్లని యేడ్వఁ దొడఁగె.—
'హా! లోహితాస్య! వంశైక విస్తార!
లాలితసౌభాగ్యలక్షణాకార!
హా! నిర్వికార! మహాగుణాధార!
భూనుత ఘన మణి భూష ణోదార! 1990
హా! సుకుమార! కల్యాణవిహార!
వాసి కెక్కిన చక్రవర్తి కుమార!
తిన్నని నగ వామతించు నీ మోముఁ
గన్నుల పండువుగాఁ జూడ కున్నఁ
బులకండ మొలుకు నీముద్దులమాట
లలవడ వీనుల నాలింప కున్న,
మెఱుఁ గాయు నీ బోదు మేను చిత్తంబు
కఱవు వో నక్కునఁ గదియింప కున్న,
నొడలఁ బ్రాణము లుండ వొకనిమిసంబు;
యెడముగా నిమఁ బాసి యే నెట్లు లోర్తు? 2000
నే తెరువునఁ బోయి యే నెట్లు వత్తు?
నా తోడఁ జెప్ప వే నా తోడునీడ!
యెప్పటి నుండి ని న్నెలమి నేఁ బిలువ,
వచ్చి, నన్ బొడ గాంచి, వదనాబ్జ మలర
నెదురుగా వత్తు; నేఁ డేటికి రావు?

ఆమతించు=దప్పించు. పులకండము=కండచక్కెర. బోదు=గోముగాఁ బెరిఁగిన. అక్కునన్=అరొమ్మున. ఎడము=దూరము.

12

[illegible] కినుక నా మీఁదఁ మురు లింతఁ బోయె?
[illegible] నీ వాక్కు [illegible]
[illegible] నే గాని [illegible]
[illegible] మొఖ పద్మ [illegible]
పలుకవో నే నిట్లు పలుమాఱు పిలువ? 2010
ఓ యన్న నే మఱి యొకమాఱు పిలువ
ఓ యన్న నీ కింక నుడిగి నాతోని
[illegible] దాఁచెనే. నెఱి కుందిల మేమి
[illegible] సుకృతుల
సుకృతులు [illegible] వాడ
నిదుర వోయితి నీవు నేఁడు రానేల
బడి [illegible] తనువు
మఱుఁగక నిద్రించ నోపెదె యన్నా?
నే మంచు నిక మెట్లు నే నుందు బిడ్డ?
నే నెందు జొత్తు నిలుపఁ బ్రాణములు?' 2020
అని యని పలవించి యాకని మీఁదఁ బొరలి,
తనయుని ముక్కునఁ దన వ్రేలు మోపి,
యెదఁజేర్చి వెచ్చని యూరుపు లరసి,
'కొడుకు ప్రాణము దాఁగి యున్నది గాని
పోఁడు సుమ్ము' డని పల్కించి, మతియు
భావించి 'యిది యేల వలఁదని యాస?
వత్తురే చచ్చినవారును మఱల?
నిత్తఱి నిటు చూడ నిది కట్టిదయ్యె.

మురులు=ప్రేమ. ఓ యన్న...నుడిగి=ఓ అని నేను పిలువఁగా నీవు ఒకమాఱు కోపముతో 'ఏమి?' అని పలికి ఓ యన్నా నీ కోపము తీఱి. కుంద=దుఃఖము. రానేల=రాతి నేలయందు.

నిన్నియుఁ గల్ల, లూహింపఁ, గౌశికుఁడు
నన్ను వేదనఁ బెట్ట నలిఁ బన్ని నట్టి 2030
మాయ గాకని. 'దైవమా!' యని, కొడుకు
బా యని యక్కునఁ బట్టి, పాలిండ్ల
నొత్తి, 'హా యమ్మ! చన్నొల్లఁ డక్క శోక
మొత్తి, యా కఱచిన యురగంబుఁ దలఁచి,
'శ్రుతిబాహ్యుఁ డిలఁ బుట్టుగ్రుడ్డి తామసుఁడు
గతిచెడ్డ చెనుగు తెక్కలి బొక్కలాఁడు
పదవిహీనుఁడు జగత్ప్రాణభక్షకుఁడు
వెదకి యీవిసపాల పిత్తు నే మందు?'

—లోహితాస్యునికి అగ్నిసంస్కార యత్నము.—

నని పాము నిందించి, యంతరంగమునఁ
దనుఁ దాన యూరార్చి, ధైర్యంబు దెచ్చి, 2040
'వెల్లుఁ దోఁచిన విధిని నీయెడవి
మల్లడి గొను నగ మాన కేడ్చినను,
సుతుని ప్రాణములు వచ్చునె? వీనిఁ బుణ్య
గతికిఁ బోవ దహించి, కాలకౌశికుని
ముదిత మేల్కొనకయ మున్నె నేఁ బోయి
వదలక పని దీర్ప వలయు. నిచ్చోటఁ
దడయుట గా' దని, తనచీర చిగిచి,

బా-రా అనుట. శ్రుతిబాహ్యుఁడు = వేదబాహ్యుఁడు-చెవులు లేనివాఁడు. తామసుఁడు = దుష్టు - తామసమైనసర్పజాతి. బొక్కలాఁడు = సర్పము-కన్నగాఁడు. పదవిహీనుఁడు = కాళ్లు లేనివాఁడు - స్థానము లేనివాఁడు. జగత్ప్రాణభక్షకుఁడు = గాలిని తినువాఁడు - లోకములోనివారిప్రాణమును భక్షించువాఁడు. విసపాలపిత్తుక = శాకిని. మల్లడి గొను నగక = వెనఁగొను దుఃఖముచే.

కొడుకు వీఁపునఁ గట్టుకొని, కొంత దవ్వు
చని, చితి కేశాస్థి శకల కపాల
ఘన వర్మ సంకీర్ణ ఘట జీర్ణశూర్ప 2050
భసిత సముద్భట పటు ఘట ద్భూత
విసర బేతాళ సంవృత్త మై మాడ
నతిభీకరం బైన యా రుద్రభూమి
ధృతిఁ జొచ్చి, యం దొక్కెడను బుత్త్రు డించి,
పొంత రొల్కులలోనఁ బొడ నతి కాలి
కొంత చిక్కన కడ కొఱవులు దెచ్చి,
కుఱుప్రోఁగుగా నిడి, కొడుకు నం దునిచి,
కొఱవి నొక్కెడఁ దలకొఱ విడఁ బూని,
చేతు లాడక, మోము చీకతో నొత్తి,

—చంద్రమతికడకు వీరదాసు వచ్చుట.—

* యాతురంబుగ నేడ్వ;—నాయార్తరవము 2060
విని హరిశ్చంద్రుండు విస్మయం బంది;—
'నను గన్నతల్లి, యీ నడురేయి, నకట!
యీవల్లకాటిలో నీయార్తరావ
మీ విధి విన వచ్చె; నెలుఁగుచందమును
బోలింప, సతి గాని పురుషుండు గాఁడు.
చాలు నీ తలపోఁత. చయ్యన నేఁగి

చితి=సొదలు. కేశ=వెండ్రుకలు. శకల=తునుకలు. కపాల = పుఱ్ఱెలు. సంకీర్ణ ఘట=చెదరిన కుండలు. జీర్ణ శూర్ప=చింకి చేఁటలు. భసిత=బూడిద. సముద్భట=మిక్కిలి ఉద్ధతముగా - పటు=బిట్టుగా. విసర=సమూహములు. సంవృత్తము=కూడుకొన్నది. పొడవు అతి = నిడివి తతిఁగి. కుఱు = చిన్న.

* 'యాతురంబున'

కదిసి చూడక పొందు గాదని ముద్ర
గుదియఁ మూఁపున నిడి, క్రూరఖడ్గంబు
మొల ద్రిండుతో నంటు ముడి వేసి బిగిచి,
కులగిరిపైనుండి కుంభినిమీఁది 2070
యసమున నతఁడు సింహంబు చందముఁ
ముసలక యా రాజా మంచెపై నుండి
మేదినిఁ బడ దాఁటి, మెల్లన వచ్చి,
యాదటఁ గనుఁగొనుఁ బ్పు; —డయ్యింతి -
నెఱసినకురులును - నెఱి ధూళిఁ దూలి
విఁసిన సీమంతవీథియు - కలికి
జాఱిన పయ్యెదఁ - దన్నులమీఁదఁ
గాఱెడు కన్నీరుఁ - గరపల్లవమునఁ
గదిసిన చెక్కును - గలికి తేనవ్వు
కుదిసిన మోవియు - కొంకొక నవలి 2080
మూఁపుపై వ్రేలు క్రొమ్ముడియును - నగల
వాపోవఁ గెంపారు వాలుఁగన్నులును -
వెడలు నిట్టూర్పులు - వెగచు కుత్తుకయు -
బడలిన మేనును - బగిలిన మోము -
మగిడిన చనుఁగప్పు - మాసిన చీర -

ముద్రగుదియన్ = తన యజమానుని పేరు చెక్కియున్న లాతాము. ద్రిండు=దట్టి. కుంభిని=భూమి. అసమునన్=దర్పముతో. ఆదటన్=ప్రేమతో. నెఱసినకురులును = చెదరిన తలవెండ్రుకలును. నెఱి=సొంపు. ధూళిన్ = దుమ్ముచే. తూలి=చెడి. విఁసిన = చెదరిన సీమంతవీథి=పాపటరేఖ. కలికి=అందంపు. కుదిసిన=తగ్గిన. కొంకొక = కొంచెము. క్రొమ్ముడి = కొప్పు. వాలు = విశాలములైన. వెగచు = వెక్కి వెక్కి యేడ్చుచున్న. మగిడిన = తొలఁగిన.

పగిలిన యధరబింబము - నై, తలంపఁ
బలుచని మొగిలులోపలఁ దోఁచు చంద్ర
కళభంగి మాఁగుడు గవిసి - మానికపు
బొమ్మను గసిపొంతఁ బొదిఁగినమాడ్కి-
నెమ్మేని గ్రొమ్మించు నిగుడక మాసి, 2090
నాకేశుఁ బాసిన నాఁటి పౌలోమి
చేకొన్నదుర్దశఁ జెందిన ట్లున్న;—
భావించి యాత్మలోఁ బలుమాఱు వగచి,
భూవల్లభుఁడు దాని ముందఱ నిలిచె.

చంద్రమతి వీరదాసుల సంవాదము.

నిలిచినఁ, గనుఁగొని, నివ్వెఱపాటుఁ
గళవళంబును మదిఁ గడలుకొనంగఁ -
దొలఁగిన పయ్యెద తుంగస్తనముల
నలవడఁ గప్పి - నయ్యబ్జాక్షిఁ జూచి,
'వెఱవక వీరా వసమో! వెలఁది, యిచ్చోట
నెఱసిన చీఁకటి నిట్లొంటి నున్న 2100
* నెఱసాహసివి. మఱి నీకేటి వెఱపు?
మఱుఁగు పెట్టక చెప్పుమా నీకు నిట్టి
నెగు లింతయును నేమినెపమున వచ్చె?
మగువ నీ పే రేమి? మగని పే రేమి?
యెచ్చట నుండుదు? వీ బాలుఁ డెట్లు
చచ్చె.' నావుడు;—ముఖాబ్జము వ్రేల వైచి,

అధరబింబము=దొండపండువంటి మోవి. మొగిలు=మబ్బు. మాఁగుడు=మాలిన్యము. నాకేశుఁ = ఇంద్రుని. పౌలోమి=శచీదేవి. నివ్వెఱపాటుఁ=ఆశ్చర్యమును. కళవళంబును=కలఁతయు. నెగులు=కష్టము.

---

* 'నెఱసాహసివి మఱి' అన్న రెండవది యుండదు.

కన్నుల బాష్పంబు కణము లందంద
చన్నుగుబ్బల మీఁద జలజల దొరఁగఁ,
బొరిఁబొరి వగచుచు, భూవల్లభునకుఁ
నమురా, గద్గదకంఠి యై పలికెఁ.— 2110
'భూసురవరేణ్య, యీపురి నొక్క విప్ర
వరునింట దాసి నై వర్తించు చుందు,
నప్పు దీర్పఁగ నుపాయము మఱి లేక -
తప్ప వాడక - పతి దన్నమ్ము కొనెను,
నా సుతుఁ డితఁ, డంచనా నా పేరు;
భూసురుం డడవికిఁ బుత్తేర వెల్లి
కట్టెలకై వచ్చి కడు నుగ్ర మైన
కట్టిఁడి భుజగంబుఁ గాటునఁ జచ్చె,
ననఘ, యీ రెవ్వ? రిట్లనుకంప మీఱఁ
దనశోక ముడుపఁ జిత్తమునఁ దలంచి 2120
విచ్చేసి నట్టి యా విశ్వనాథుఁడవొ?
నిచ్చలు బహు భూతనివహంబు గొలువ
* నిచ్చలోఁ బ్రియ మార నీ రుద్రభూమి
నిచ్చగా విహరించు నా భూతపతివొ?
యెఱిఁగి యుండితి రేని యే మైన మందుఁ
గనిన నిచ్చి సజీవుఁగా వీనిఁ జేసి
నన్ను రక్షింపుఁడు.' నావుడు;—దాని
సన్నుత ప్రియవాక్యసరణిచేఁ దనదు

కట్టిఁడిభుజగంబు=క్రూరసర్పముయొక్క. అనుకంప=కనికరము. నిచ్చలున్=సదా. నివహంబు=సమూహము. ఇచ్చలోన్=మనసులో. విశ్వనాథుఁడవో=కాశీ విశ్వనాథుఁడవో. భూతపతివో=శివుఁడవో.

* 'నిచ్చలుఁ' యతిభంగము.

కలకతి యప్పుడు నిష్కపటముగా నాత్మఁ
దలియక, చంద్రమతీదేవి కనియె.— 2130
‘ భూతనాథుఁడఁ గాను, భువి నెల్ల జనుల
చేత మ్రొక్కులు గొను శిష్టుండఁ గాను,
వెడఁగు మందులచేత విష మెట్లడంగుఁ?
కైకొనఁగో చీర గాచినఁ బాముకాటు?
మందుఁ బెట్టఁగ నేను, మనఁ జేయ నేను.
నెంచఁ నిప్పాము నీ పుత్రభూమి
సుతుఁగాఁ దైకొని గుణభూషణ్ణి
నెత్తి యొస్వట నైన నుక్కడగించు
బలియుండు చండాలపతి వీరబాహుఁ
డెలమిమై నిచ్చెంచి, యీ ముద్రగాడియఁ 2140
దగ నిచ్చి, యీకాడు తెఱలక చేయఁ
బనులను గావంగఁ బనిచె నే. న్నిందు
వీరదా సనుపేర వెలయుచు మందుదును.
వారక వసుకేయి వచ్చి నీ విట్లు
నన్నుఁ గానక యుండ నందనుఁ దెచ్చి,
పిన్ననిఁ జితివిూఁదఁ బెట్టంగఁ దగునె?
నెలఁతవు గాన మన్నించితి నిన్నుఁ;
దల ద్రెవ్వ వ్రేయుదుఁ దక్కొరుఁ డైన.
* పాద వేర్పఁ దగనంత చోటికి మాడ
మొదటనే తెచ్చి మాముందటఁ బెట్టి, 2150
పిదప దహింతురు పీనుఁగుఁ దెచ్చి.
మునిత యీ తగిన చొప్పున నీవుఁ దెచ్చి

బలియుఁడు = బలవంతుఁడు.

యీ కుమారునఁ గగ్గి యిమ్మిటు పోసఁగ
లే దన్నఁ, గాల్చి పో లేవు. నన్నేలు
నొడయుండు వీరబాహుని యాజ్ఞ లేక.
వెడలి పొమ్మనిన నవ్వెలఁది యిట్లనియెఁ.—
' బరహితచరిత నాపై నొకకొంత
కరుణ పేరుక సిరి గలదానిబలెనె
యాడిగెద వేల నన్నదలించి యిపుడు?
ఎడపక దీన నీ కేమి గూడెడిని? 2160
సకలదీవుల నేలు జనపతి పుత్రుఁ
డకట చేరెఁడు నేల కష్టించు గాఁడె?
* నీ వే మొనర్తు? పన్నిన ముని మాయ
నా వెంటఁ దలిగొని నలఁచి పో నీక,
పట్టి, యీరీతి నేలపై నిడి కాలఁ
జెట్టి ప్రాణము లాసవెట్టు మందఁగ?
నని యిట్లు చాయగా నాడిన మాట
విని, హరిశ్చంద్రభూవిభుఁ డాత్మఁ గలఁగి,
తగ విచారించి, 'యీతరుణి నా పత్ని
యగు' నని, మనసు సత్యవ్రత మగిడించి, 2170
' గట్టిగా నెఱుఁగ కీగతిఁ దలం పేల
పుట్టె విశ్వేశ నా బుద్ధి కో?' యనుచుఁ,
బరితాప మంది యప్పడఁతి నీక్షించి
మరి పల్కెఁ 'జోద్యంపు మాట లాడెదవు!
నన్నేను దీవుల నను మొల్ల నేలు
పట్టభద్రునిమూర్తి పట్టఁట బాలుఁ!

తతి = సమయము.

* 'నీ వేమి సేయు'

డామహీశుని దేవి వంట! నీవు విత్త
మేమియు లేదన్న నెటు నమ్మ వచ్చు!
నీ కెంత గలిగిన నిన్నదలించి
మాకుఁ గైకొనఁ రాదు మాడకు మిగులఁ. 2180
కాకొని యేలిక చెప్పిన చొప్ప
గాక నీ పెదతికము నాకుఁ బోత్తె?
పాటలగంధి నీపలు కియ్యకొనఁగఁ
గాటిపాపని కేల కరుణ నీమీఁద?
లే దన్న, నా కిచ్చు లెక్కకుఁ జెల్లఁ
గైకొందు, నిమ్ము నీ కట్టిన మినుకు.'

—వీరదాసు హరిశ్చంద్రుఁ జూపఁ చంద్రమతి యెఱుఁగుట.—

నావుడు; నల్క, యాయాతి చిత్తమున
భావించి 'తన పతిత్రీ పెంపునను
బొందగా నా దస్యపురుషుల కేఁ
గొడిక నై నా మెడ నున్న యీమినుకు. 2190
ఇతఁడె, హరిశ్చంద్రుఁడు. డీక నేమి శంక
మతిలోన.' ననుచు, నమ్మాన వార్ధీశుఁ
డున్న యగ్గలపు బిట్టుల్లంబు గలఁగి,
తన్నుఁ దా నెఱుఁగక ధరమీఁద వ్రాలి,
ధృతి నెట్టకేలకుఁ దెలిసి, 'హా! నాథ!
సతతదయాలోల సత్యసంశీల,
హా! హరిశ్చంద్ర! రా నయ్య; నీ పుత్త్రి

పట్టు=కుదురైన. పాటలగంధి=పాటలపుష్పమువంటి పరిమళము గలదానా. ఇయ్యకొనఁగ = అంగీకరించుటకు. కాటిపాపనికి = వల్లకాటిలోని వానికి. మినుకు = తాళిబొట్టు తన=నాయొక్క. ఒడికము=మనోహరము.

లోహితాస్యునిఁ బద్మలోచనుఁ జూడు.
ముందు నీతోడ లన్నై ముదమున నిద్రఁ
జెందినగతి నేఁడు చిత్తంబు పొక్కఁ 2200
బన్నిన చితివీఁడఁ బడి దీర్ఘనిద్ర
నున్నాఁడు, మేల్కొనఁ డొకమారి యైన.
నాపుత్త్రరత్నంబు నాపాటుఁ జూడ
నోపక వచ్చి తా నున్నవాఁ డిటఁ,
గాటిలోఁ గానని కన్నుల నున్న
చోట నిన్నిబ్భంగి శోకాబ్ధి ముంపఁ
దలఁచి మమ్మిటుఁ దెచ్చి దైవంబు నీకుఁ
దెలిపెనే!' యనుచు, నద్దినకరకులుని
యడుగులపైఁ బ్రాలి, యశ్రువు లురలి
మడుఁగు గట్టఁగఁ జంద్రమతి విలపించె.— 2210
'ఓ సార్వభౌమ, నీ వున్నయీ మంచె
భాసుర రత్నసభా మంటపంబె?
పటు భూత బేతాళ పంక్తులు వీర
భట పరివారక ప్రకరంబె నీకుఁ?
జెను పొందు చితి వహ్ని భీకర శిఖలు
ఘనతర కరదీపికా సహస్రములె?
చదలఁ గ్రిక్కిఱిసిన శవ ధూమ పుంజ
మది భవ త్కేళి నీ లాతపత్రంబె?
శూల కీలిత నర స్థూల శిరోజ
జాలంబు లాఖేట సముదయ చామరలె? 2220

ఆతపత్రంబె=గొడుగా. కానని=మబ్బుచూపని. శూల=కొఱుత- కలిత = దింపఁబడిన. స్థూల = పెద్ద — శిరోజ జాలంబులు = తల వెండ్రుకల మొత్తములు. ఆఖేట=వేఁట.

కెర మష్ఠ నరకిరఃకతినపాత్రములు
సరసత మంగళాచారసంధములె?
జ్వలన ప్రదేశ నిజ వ్యంజనములు
ధళధళ మను చిత్ర తాళవృంతములె?
ప్రజతండములు బరాబరి సేయ మత్త
గజములు నీవెంటఁ గదలి రా వేల?
మోజతోఁ బడివాగ నొప్పు సాంబ్రాణి
తేజీలు నీవెంటఁ దిగిచి రా వేల?
గలు నొప్ప దండెల వజ్రాల మించు
కొలఁకాను చున్నయాందోళిక లేవి? 2230
పసిఁడితీఁగల కీలుఁబంజుల డాలు
పసనైన ముత్యాల పల్లకీ లేదే?
యా తేజ మా రూప మా భుజాగర్వ
మా తెల్వి యా భాగ్య మా రాజసంబు
నెక్కడ నుడివోయె? నెక్కడ నడఁగె?
నెక్కడఁ దుద మొద లీమరగ్గ?
కక్కటా!' యని యేడ్చు నతిసఁ జిత్తంబు
వొక్కఁ, గౌఁగిటఁ జేర్చి, భూవల్లభుండు
మూర్ఛిఁ గొను మూర్ఛ మునిఁగి, యొక్కింత
తెప్పిలి, ధైర్యంబు దిగజాఱఁ - దన్నుఁ 2240
గప్పినపుత్రశోకంబున మునిఁగి,
వి ప్పారుకన్నుల వెస నశ్రు లొలుకఁ,

వ్యంజనములు=విసనకఱ్ఱలు. చిత్ర తాళవృంతములె=రన్నెలవిసనకఱ్ఱలా. బరాబరి=హెచ్చరిక. పడివాగ=స్వారిగుఱ్ఱపు నడక. సాంబ్రాణి తేజీలు=మేలుగుఱ్ఱములు. ఆందోళికలు = అందలములు. కీలుఁబంజుల= మగ దివటీలయొ. డాలు=కాంతిని. ఉడివోయెగా=క్షీణించి పోయెను.

గొడుకు రూపంబును గుణ విశేషంబు
నడుపును ముద్దును నగవుఁ దేజంబుఁ
బలుమాఱు నంకించి, పలవించు విభునిఁ
దెలుపుచుఁ జంద్రమతీదేవి పలికె.—
'భానుకులేశ, యీ పగిది నిద్దఱముఁ
బూని యేడ్చుచు నున్నఁ బొసఁగ దీ విూఁద.
వికరింపు; మిదె ప్రొద్దు వేగుజా మయ్యెఁ,
గడిసిన చిమ్మచీఁకటి వెల్లఁబాఱె, 2250
నినుఁ డుదయాద్రికి నేతేక మున్న
దన కున్న నేలికసానిచేఁ జావు.
చెప్ప నే లెఱుఁగ? గన్నఁ జింతించి, తగవు
దప్పక, నధిపుఁ డత్తెఱ్వ కిట్లనియెఁ.

—చంద్రమతి పూఁడ పాతికలఁ దేఁ బోవుట.—

'జెలువ యీబాలునిఁ జిచ్చునఁ ద్రోయ
గలసిన, నేలినవాని లాభంబుఁ
దప్పించి, సత్యంబు దప్పి, మోమోట
నిప్పని కియ్యకో నేరీతిఁ బొసఁగుఁ?
బొసఁగ వీ పలుకులు, వోయి నిన్నేలు
వసుధామయునిఁ గాంచి, వదలక వేఁడి, 3260
వలయు మాడయు మఱి వాతిపాతికయు
వల నొప్పఁ గొని రమ్ము వడి నిట. కనినఁ;—
దన ప్రాణనాథు సత్యవ్రతంబునకు
మనమున నలరి, యమ్మహిపతి కాంత
తనయు నక్కడఁ బెట్టి, తగ నప్పగించి,
మనుజేశునకు మ్రొక్కి మసలక మరలి,

అంకించి = పొగడి. వికరింపుము = విచారింపుము.

—కౌశికుఁడు చోరుని సృజించుట.—

పురవీథి నేఁగునప్పుడు;—కౌశికుండు
తిరలాభుఁ జంపింపఁ దలఁచి, యా తఱిని;
మొఱక వెండ్రుకలును ముదుఱు మీసములుఁ
గఱుసు నల్లని మేనుఁ గల చోరు నొకనిఁ 2270
దడయక పుట్టించి, ధాత్రీశశిశు
వసఁతిఁ జంపింప నుపాయంబుఁ గఱపి,
పోరిఁబోరిఁ బొమ్మన్నఁ; బోయి, తిల్యాణవి
చిఱు ముంష్ట బంతియు సెలకట్టె కత్తి
బలపంబు భ్రమరాలఁ బట్టిన క్రోవి
యొలికి లోపలి బూది యొగి మైల మంచు
కుఱునీలికాసెయుఁ గొంకి నాకసము
నొఱపుగాఁ బూని వాఁ డుష్కృతి నేఁగి,

—చోరుఁడు కాశీరాజ శిశువుఁ జంపి నగలం గొనుట.—

యావారణాసిపురాధీశు నగరు
వావిఁ గన్నంబు నడి వేసి చొచ్చి, 2280
మిసమిస మనుమఁ గ్రొమ్మెఱుఁగులు వాఱు
పసిఁడికుండలమేడపై, నంద మైన
తూఁగుటుయ్యెలలోనఁ దొలుకారుమెఱుఁగుఁ
దీఁగబాగున నొప్పి దీపించు దాది
చెలువ మై మించిన సిబ్బెంపుగబ్బి
చనుఁదపాలిండ్లలో వదనాంబుజంబు
గదియ నిద్రించు చక్కని రాచపట్టిఁ

భ్రమరాల క్రోవి = దీపమునీఁద పడు పురుగులు గల గొట్టము.
ఒలికి = సాద.

* గదలక మెదలక కాలితో సూఁగి,
కుదియంగ వెసఁ బట్టి, కుత్తుకఁ బిసికి,
తోరంపుదివియలతో మాఱు మండు 2290
హార మణీ శోభి తాభరణములఁ
గళవళం బందక కైకొని పోయి,

—చోరుఁడు నగలను చంద్రమతి కిచ్చుట.—

మలఁగుచు నాచంద్రమతి సముదెంచు
తెరువున కడ్డంబు దిగ్గన వచ్చి,
గమనంబు మాఁపి, దస్యుఁ డిట్టు లనియె.—
'నీ వేళ నీ వెంట నెవ్వరు లేక
† యీ వేల నీరీతి నేఁగెద వొంటి?
నలుగక చెప్పుమీ' మ్మన్నఁ;—జిత్తమునఁ
గలఁగుచు నిలిచి, యక్కమలదళాక్షి
వెగచి, యేడ్చుచుఁ, దన వృత్తాంత మెల్లఁ 2300
దగఁ జెప్పుటయు;—దొంగ దయ దాల్చి వాఁడు—
'నా చెల్లెలవు నీవు నలినదళాక్షి,
యీ పంటమునఁ గుంద నేల కొ మ్మ'నుచుఁ,
బన్నుగాఁ దనచేతి పసిబిడ్డ తొడవు
లన్నియు ముడి గట్టి యం దిచ్చునంత;—

—రాసుతుని మృతిని దాది ఱేనికి తెల్పుట.—

దాది మేల్కని, రాచతనయునిఁ గాంచి,
మదిలోన శోకంబు మానక యపుడు

తోరంపు = పెద్ద. కళవళంబు = కలఁతము. మలంగుచున్ = తిరుగుచు. తొడవులు = నగలు.

* 'కాలున.' † "వేల'

వసుదేంచి, యంతయు జననాథునకును
వినిపించినను;— గడు విస్మయంబంది,
కడువేగముగ బాలుఁగడకు నేతెంచి, 2310
కడకతోఁ దనదుఃఖము వెల్లివిరియఁ,
'గానకానవీనిని గుదియంగఁ బట్టి
పసరంగఁ జంపినవాఁ డెవ్వఁడొ!' యనుచు,
తల నొప్పఁగాఁ దలరులఁ బిల్పించి,
వెలయు వారలకు న్వవిధ మెఱిఁగింప;—

—.రాజునానచే తలారులు చంద్రమతిని వెదకుట.—

మెఱుఁగారు దువ్వలుకొప్పు మెఱుఁగులు దిశల
* నిఱిసిన చీఁకట్ల నెసలంగ జడియ.
కాలకింకరుల పోలికఁ దలరులు
కోలదివ్వెలవారఁ గొంచు నవ్వీథిఁ
'బడబడఁ డిడె దొంగపదపంక్తి చూపు 2320
పదలకుం డని రాఁగ; వారికి మున్నె

—.దొంగ చంద్రమతిని పట్టి తెచ్చుట.—

దొంగ నాచేతికి దొరకె, వీరా కేల
దొంగలు లై జాడ వెదకెద!' రనుచు,
వడిఁ జోరకులఁడు తలరులలోఁ గలసి,
తొడిఁబడఁ గృప మాలి తోయజనేత్ర
† వెడకేలు బిగఁగట్టి వెలువ నందంద

వెల్లివిరియఁ=ఉబుకఁగా. పసరంగ=నిలపింప. ఇఱిసిన = దట్టమయిన. ఎసలంగ=కొలఁగిపోవునట్లు జడియఁ=త్రోయఁగా. దొంగలు లై=వెట్టివాఁడ.

* 'ఇఱిసిన' † 'బిగఁ ...' ...

పిడికిళ్లఁ బొడుచుచు బిట్టు తిట్టుచును,
బ్రిదులక గొనిపోయి, భీషణుం డనెడి
మొదలి తలారి సమ్ముఖమునఁ బెట్టి
నూడిద పట్టి, తా నరుఁగ నాచోటఁ. 2330

—తలారి చంద్రమతిం గాశిరాజుమ్రోలం బెట్టుట.—

అప్పుడు భీషణుం డా చంద్రమతిని
నిప్పులు గన్నుల నిగుడ నీక్షించి,
కోఱమీసము నుల్చికొని, 'తన బాఁత
బాతీ పాష్టానము, నద్భుతాకృతి లేచి,
జంకించి చేవాలు జళిపించి, క్రేఁగు
నంకించి, శంకించి, 'యీపెద వధింప
నట్టు నా కేటికి? రాజు ముంగటనె
పెట్టెదఁ గాక'ని, పేరోలగమునఁ
* గొమకుకును బలిపించుకొను మహీపాలు
కడ నిల్పి, నకాళ్న కాంతుల మించు 2340
తొంగలించెడు బాలు తొడవుల మూట
ముంగల నిడినఁ;—'హా! ముద్దుల పట్టి!
హా! కుమారక!' యంచు నట నక్కునందు
దాకొన నెత్తి నేత్రముల నందంద
తొరఁగఁ నశ్రులఁ దొప్పదోఁగి, శోకాగ్ని
నేఁయుచు, విలపించు, చెట్టకేలకును

ప్రిదులక = తప్పించుకొనకుండునట్లు. నూడిద = కానుక. కోఱమీసము = పెద్దమీసము. తన బాసిన = నా మ్రోలనుండి. జంకించి = బెదరించి. తొంగలించెడు = వ్యాపించెడు. దాకొనఁ = కదియునట్లు.

* 'గొమకుకుఁ'

గాంతి సౌభాగ్యము దెచ్చుకొని, హరిశ్చంద్రు
కాంతాశిరోమణిఁ గనుఁగొని, పలికెఁ.—
"గటకటా! నిన్ను నెక్కడి దురాత్మకుఁడు
కుటిలుఁడై యిటు సేయఁ గోరి పుట్టించెఁ? 2350
దానవులకైన రెంపులోఁ బ్రాణములను
తొడికి ముద్దులపట్టెఁ దునుమ నేమిటికి?
నను వేఁడుకొనిన నంతయు మేలి మైఁ
వినుతభూషణములు వెలఁది నీ కిడనె?
సుకుమారు నత్యంతసుందరాకారు
నకట! చంపఁగఁ జేతు లాడెనే నీకుఁ!
'మానుషులకంటె నెప్పుడు నాఱుగుణము
లధికము సాహస మెక్కు డతివల కని
యనుచున్న నీతివాక్యము నిజ మయ్యె.
నీ మణితో దానవురాలవు గాక!' 2360

— కాశిరాజు చంద్రమతికి శిరచ్ఛేదము విధించుట —

* యని చాలఁ గోపించి, యప్పుడా భూపుఁ
డనుమాన మేల? చయ్యనఁ ధర్మ మెన్ని,
దీనితో భాషింప, దీనిఁ గన్గొనిన,
† నూనుఁ బాతక. మని, యుల్లంబులోన
నంతంత నడరు శోకావేశమునను
వింతగా 'భీమ విను' మని పలికెఁ.—
'§ బడఁతుక నాక నాపట్టి పాదముల
కడ నిల్పి యీ బాలఘాతిక శిరము

తొడికి=ఒడిసిపట్టి. అడరు = వ్యాపించు. నాక=అనక.

* 'యప్పుడా రాజు । ననుమాన' † 'మని యుప్పుడుఁ [illegible]' § '[illegible]'

వెసఁ ద్రుంపు మని చెప్పె వీరబాహుండు.
మసలకు; మిదియె ముమ్మాటికి సెలవు; 2370
'హా! మ్మొన్న;— నప్పుడా భూపాలుదేవి
*'ముమ్మరంబుగ మది ముప్పిరి గొనెను
వగపు లన్నియుఁ బాయ వర మిచ్చె దైవ.
†'అగల నేటికిఁ జావ' టని తలపోసి,
తల వాంచి, తన కల్లతనము దీపింప,
నిలిచి యూరక యుండె నేల వ్రాయుచును.
పొఁడిగా నత్తఱి భువనముల్ వొగడ
నేఁడు హరిశ్చంద్ర నృప శేఖరుండు
శ్రీకర నిజ రాజ్య సింహాసనంబు
నీ క్రియ విలసిల్ల నెక్కె నన్నట్లు 2380
లాలిత నిజ మండల స్ఫూర్తి మెఱయ
బాలభానుఁడు తూర్పు పర్వతం బెక్కె.

—చంద్రమతిని వధ్యభూమికిం గొనిపోవుట.—

నంత నాభీషణుఁ డగు తలారియును
బంత మేర్పడఁగ నా భానుని లేఁత
కాంతిఁ దోడ్కొని పోవఁగా, రాజవీథి
నంతంత పద్గతి యా పౌరసతులు
గని గూడి చూచి, 'యక్కట! దాది చన్న
నిముక నేరని చిన్ని నెత్తురుఁ గందు
బంగారుకంటిపాపని మాఁదఁ బిసికి,
ద్రింగ నెచ్చటనుండి మృత్యు వై వచ్చె! 2390

ముమ్మరంబుగన్ = అధికముగా. అగలన్ = దుఃఖింప. నిముకన్ = కుడువ.

* 'ముప్పిరి గొనఁగ' † 'నేటికిఁ జావు టని.'

వాఁడుదొంగలు దఱచైన యీ భువిని!
బోఁడిగా బిడ్డలఁ బొనుఁగిండ్ల నుంచి
నిదుర వోవఁగఁ బాసి నేఁటికో సుతకు.
ఇది మహాపద పుట్టె నీపట్టణమున.
వదలక నిటువంటివానికి నెల్ల
జెదరుగా దీనిఁ జంపిరఁ గాని పిదప
ధాకగా. దనువాడు; 'తగ దాఁటుదాని
నే కల్ల నేసిన నిటు పట్టిచంప;
నాలికి ద్రిప్పుచు మేఁ నొక చోటు గోసి
తలఁగి పో మ్మందురు తన భూమి వెడలి. 2400
యీ లోకకల్యాణికి మానవతికి
నే లీల నీ నింద నెసఁగెనో కాని,
పరికించి చూడ నేపట్టున నైనఁ
బరమాణు వంతపాపము గాన. మిన్నఁ
డులుకుచు దొంగ దా నొకచోట నుండు,
నొరయు నవిశ్వాస మొకచోట నుండు.
వాఁటదానికి వశ మమ్మ యీ మేటి
కోటలు దాఁటి, యీ గోడలు దాఁటి,
తాళంబు లెడలించి, తలుపులు దెఱచి,
కేళిమై రొప్ప బాగిలముల మొఱఁగి, 2410
దాది వాకట్టి, భూతలవాఘుపట్టి
వాదట నీరీతి న ట్ట్రొత్తి చంప?
నూహింప, నెవ్వఁడో యొకకన్న గాఁడు
సాహసంబునఁ దోయి, వంచి, యీ తోడవు

ధాక=అవలు. అవిశ్వాసము=అపనమ్మకము. అవటక=అక్క-
ఱలో. అట్ట్రొత్తి=మెడ పిసికి.

లనువొందఁ గొనిపోవ, నంత వారకులు
తనఁగూడ ముట్టినఁ దరలాక్షి వీఁడఁ
జొప్పు పుట్టంగ నా సొమ్ములు వైచి,
తప్పించుకొని పోయెఁ దనప్రాణభీతి.
నేరము దనమీఁద నెఱపిన, లజ్జ
గూరి, భూపాలుని కొలువులోపలను 2420
నిలిచి భాషింపఁగ నేరక చాల
నలుగక యున్న. దనువారు గొంద;
‘ ఇది బాలఘాతకి యిది యెన్ని మాయ
నిది వధూరత్న, దీని నెట్లాడ నెట్లో?
దోవ మేమెంటను దొడఁగెనో? యనుచు
దూషింప భూషింపఁ దుది నెంతపట్టు?
తప్పును నొప్పును దైవ మెఱుంగు.
నొప్పు నరోక చూచు చుం. టనువారు.
పలువు రీరీతిని బలుచందములను
బలుకంగ, నా వీరబాహు నికటకు 2430
వదలక కొనిపోయి, వసుధేశుఁ డాత్మఁ
జెదరక మును మూఁడు సెలవుల నొసఁగి
యాన తిచ్చినచంద మంతయుఁ దెలియ
వానికిఁ జెప్పి, యవ్వనజాక్షి నపుడు
బెడిదంపు బావురుఁ బిల్లివాతికిని
దొడిఁబడ రాచిల్కుఁ ద్రోయు వంద్యమునఁ
దగ నప్పనము సేసి, తలవరుల్ దాను
నుగిడి భీషణుఁ డేఁగా నునుజేశుఁ గొలున.
వీరబాహుండును విభువాజ్ఞ సేయఁ

చొప్పు=గుర్తు.

నోరు వియ్యన నతిక్రూరాస్త్రములఁ 2440
గ్రొవ్వాఁడి మృత్యువు కోఱలఁ బోలి
సున్వంపు మెఱుఁగులమాడ్కి మేలైన
చిత్తరంబులు నిమ్ము బెడిదంపువాలుఁ
గత్తులు గల ఘాతుకులఁ గింకరుల
వీక్షించి, 'యీ కల్ల వేషఁ బ్రేతభూమి
కక్షిగతి నేఁగి, యచ్చోట నున్న
వీరదాసను తెఱవీరునిచేతి

—— చంద్రమతిని వధింప వీరదాసుఁడు నియమించుట. ——

కీరవాణీమణి నిచ్చి, చంపింపుఁ
డౌనటయు;—వారలయ్యతివఁ దోడ్కొనుచుఁ
చని, వీరదాసుఁ డన్నట్లు సలిపి, 2450
పతియాజ్ఞయును వీరబాహుని పంపు
నతిచిత్రముగఁ జెప్ప;—నది విని యలికి,
వెఱఁ గంది 'బాపురే! విధిచేతఁ గడవ
తెఱవాఁడు దెవ్వాఁ డఖిలలోకముల!
నేఁటితోఁ గడముట్టెనే కాశికాంత
గాటంపుగా నల్లు కపటనాటకము!
కొఱచినవానిని - వెన్నిచ్చి నోడి
పఱచినవానిని - భయమునఁ బారి
గఱచినవానిని - గైదువుఁ బూని
మఱచినవానిని - మఱి దిక్కు లేక 2460
మఱుఁగుఁ జొచ్చినవాని - మదిలోనఁ గనుల

మున్వాంపు మెఱుఁగులమాడ్కి, - క్రొన్నలంపు మెఱుపుఁదీఁగలవంటి. చిత్తరంబులు = ప్రకాశములు. బెడిదంపు = భయంకరమైన. వాలుఁగత్తులు = వాఁడికత్తులు. అలికి = భయపడి.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

* [illegible] 2470

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

+ [illegible] 2480

§ [illegible]

[illegible]

* [illegible]

యాడిక తలఁ గూడె, నభిమాన మెడలె.
నటు గాన ననుఁ జంప నర్హ మీ వేళ.
కటకటా! నీ వేల కరుణ దాల్చెదవు!
తెక్కున నీ హస్తములచే బావ,
కిక్కడ నా జీవితేశుఁడ వైన
నీ చరణంబులు నెమ్మికోఁ గొల్చి,
నీ చేత మృతిఁ బొంది, నీ పొందు మీఁద
నే పొందఁగాఁ గంద. నెట్టి సౌఖ్యంబు
లీ పొందు గా. వింక నెవ సేయ నేల? 2490
నరులును మునులుఁ గిన్నరులును సురలు
నను దంది యిందును నందును బొగడఁ,
దల ద్రెంపు. మ'ని తెంపు దలకొనఁ బలికి,
జలజాక్షి తనచీర చెక్కు నదూర్చి,
ప్రాణేశు వలగొని పదముల కెఱఁగి,
పాణిపల్లవములు భక్తితో మొగిచి,
యనుదిన రక్త పంకాయణం బగుమఁ
గనుపట్టి జేవురుగట్టు చందమున
నున్న యా పద్మశిలోపరిస్థలిని
జెన్నారి, చిఱునవ్వు నెలవిఁ దళ్కొత్తఁ, 2450
బద్మాసనంబునఁ బసఁతి గూర్చుండి,
పద్మినీవల్లభుపైఁ జూడ్కు నిలిపి
‘ లోకలోచన, సర్వలోకైకవంద్య,
నాకు వేవేల జన్మంబులయందు

ఆడిక = నింద. ఏపు ఒంద గాఁ = అతిశయము గా. ఇందును నం దును = ఇహపరములందు. వలగొని = ప్రదక్షిణించి. ఎఱఁగి = నమస్కరించి. పద్మినీవల్లభు = సూర్యుని.

సతతపుణ్యుని హరిశ్చంద్ర భూవిభునిఁ
బతిగా నొసఁగుము. మా పార్థివేశ్వరుని
యాపద లన్నియు నడఁచి, సత్యంబు
దీపింపఁ జేయు మేలెఱుఁగున. ననుచు,
వినయంబు నెక్కొన వేఁడి చిత్తంబు
తనపతిపైఁ జేర్చి, తలఁ పొందు లేక 2460
నున్నంత బంధంబు లూడ్చి పోవైచి,
యన్నరేంద్రుఁడు జగదాశ్చర్య మెసఁగ,
బహు సరిత్సాగర పర్వత ద్వీప
మహిత మహామహీమండల భార
మునుపనఁ లీలఁ గేయూర విభాతి
ధరియించు నపసవ్య బాహుదండమున
సకల విరోధి రాజన్య కోటీర
నికర కీలిత మణి నికషణ దీప్త
శాత ధారాఖీల చటుల ఖడ్గంబు
భూతముల్ భీతిల్ల ముష్టి నమర్చి, 2470
చండ మార్తాండ దుస్సహ దుర్నిరీక్ష
మండలప్రభలతో మాఱొక్కని యుండు
మెఱుఁగు లుగ్రంబుగా మిన్నులఁ బర్వ
నొఱ వాయఁ బెఱికి, మహోగ్రతఁ బూని,
జళిపించి, జీవితేశ్వరి మెడ మోపి,
కలఁగక తెగ వ్రేయ గమకించునంతఁ; —

బంధంబులు=తగులములు. కేయూరవిభాతిన్=బాహుపురివలె. అపసవ్య=కుడి. కోటీర=కిరీట. నికషణ=ఒరయికచేత. దీప్త=మెఱుఁగెక్కిన. శాత=వాఁడి-ధారా=వాదరచేత-ఆఖీల = భయంకరమైన. ముష్టిన్=పిడికిట. జళిపించి=ఆడించి.

—[illegible]—

[illegible]

[illegible]

'[illegible]! [illegible]! [illegible]

[illegible]? [illegible] 2480

[illegible]

[illegible]?

[illegible] నీ వాలు

[illegible]?

[illegible]

[illegible]?

[illegible]

[illegible]

[illegible]

[illegible]? 2490

[illegible]

[illegible]

[illegible] నీవు

[illegible]?

[illegible]

[illegible]?

[illegible]?

[illegible]?

[illegible] = [illegible]. [illegible] = అతిశయించుచున్న. వాలు నీ వాలు = [illegible]. [illegible] = [illegible] - స్త్రీల [illegible]. [illegible] = [illegible].

పతి లేని గృహ మేల? సౌఖ్యంబు లేల?
పతి లేని సుతు లేల? సంపద లేల? 2500
పతియుఁ గల్గినఁ గల్గు సకలసౌఖ్యములు,
పతియుఁ గల్గినఁ గల్గు సకలభాగ్యములు,
పతి గల్గినను గల్గు [illegible]యు,
పతి గల్గినను గల్గు సద్గతిప్రాప్తి.
అటు గాన [illegible]
గటకటా! నీ [illegible]!
నా [illegible] పుణ్యకోటి,
నా [illegible] నాతి [illegible].
[illegible]
[illegible] మానవాక్కీర. 2510
నామాటఁ [illegible] నా [illegible]
నా [illegible].
నీ సుతు [illegible]
నీ సతి [illegible]
[illegible] నీపదము [illegible],
గడపట నీవు [illegible];—
[illegible] శ్రీరాముని [illegible]
[illegible] మునీంద్రునిఁ జూచి,
పకపక నవ్వి; 'యీ [illegible]
[illegible] చెప్పుచు [illegible]. 2520
యితరుని [illegible] యిది యని [illegible]
గతులు నీచేతఁ [illegible].
[illegible] నీ [illegible].

పదను = సమయము. [illegible] = [illegible] ముఖమునకు.

నా సరోజాక్షుండు నలుకు. నేనెంత?
మును నీవు చెప్పిన బుద్ధులె కాక,
కానఁ గ్రొత్త లేడివి వివరించి చూడ?
వీరబాహునినుండి విశ్వాసఁ మొదవఁ
గోరి నేఁ జేసిన ఘోర ప్రతిజ్ఞ
మఱచి, సత్యము మట్టుపఱచి, లోలోన
* జరిగి పో నిత్తునె స్వామికార్యంబు? 2530
సుతు నొల్ల, సతి నొల్ల, సురలోక మొల్ల,
బతిమాలి నీ విచ్చు పదవుల నొల్ల.
సత్యంబు గలిగినఁ జాలు. వేరేల?
సత్యమే జయ మని చాటు వేదములు.
విడువు ఖడ్గం బింక. వేంచేయు మిట్టి
యిడుమ నుండఁ జనదు మునీశ, నీవింక.'
నావుడు;—నింగిఁ గంది నరలోకనాథు
పొసఁగు సత్య సంపద కాత్మ గలఁగ,
బొంకింప నాసలఁ బో విడి మాని
పొంకంబు చెడి తలపోయుచు నుండె. 2540

—కత్తి చంద్రమతిమెడను పూవుల యగుట.—

నవ్వుచు దేవత లంబరవీథి
నుప్పొంగి వేడ్కల నువిదలుఁ దాను
బహురత్న దీప్తుల భాసిలుచున్న
మహనీయదివ్యవిమానంబు లెక్కి,
నింగిఁ గంది క్రిందుగా వీక్షించుచుండ;
నెఱతెంపుమై ధాత్రీతలేశ్వరుండు

సరోజాక్షుండు=విష్ణువు.

* 'జరిపిపోనిత్తున' అని యుండనేమో? జరుపు = పైకొనఁగా నోర్చి.

— [illegible] కాంతెని. [illegible]

భిదుగంబుకంటెను బెడిద మై చదల
నదరులు పెదర భయంకరలీల
వాలు వా లెత్తి యా వామాక్షికంఠ
నాళంబు తెగ వ్రేయు నది కఱుకఱ్ఱనక 2550
తాఁకినవ్రేటు పూ దండ యై చెన్నుఁ
గైకొని పూఁబోడి గళమున నున్నఁ;
దల యూఁచి, సతిఁ జూచి తనకేలి కత్తి,
ధళధళ మను ఖడ్గధార వీక్షించి,
'గారి దప్పెనో? కాక, ధవళాక్షి కిప్పు
డీ రీతి కాళకు నింద్రజాలంబొ?
వా తప్పినదొ? చేతివడి దప్పి చనెనొ?
మాత మీతోయు మీచోద్య? మీలీల
నసి నోవ వచ్చునా యసి నోక?' యనుచు,
కసఁ బూన్చి మఱియును వ్రేయఁ జూచుటయు;—

—విశ్వనాథాదులు ప్రత్యక్షమగుట.—

శ్రీవిశ్వనాథుఁ డాశ్రితపారిజాతుఁ
డావేళఁ గరుణ నిండారుచిత్తమున
వడి గాని మూఁడుగ్రోవలఁ బాలునేలు
తొడరి కెంజడలలోఁ దుంపురుల్ గురియఁ,
జెన్నుగా నొదలఁ జేరిన మించు

భిదురంబు=వజ్రాయుధము. బెడిదము=భయంకరము. చదలన్= ఆకాశమునందు. అదరులు=మిఱుంగుఱులు. గళమునన్=మెడయందు. వా=కత్తివాదర. ఈనోయము=ఈమాయ. అసినోక=కత్తియొక్క గతి. అసినోవ వచ్చునా=గురి తప్పి పోవచ్చునా. మూఁడుగ్రోవలఁ బాలునేలు=గంగ.

క్రొన్నెలతళ్కు చకోరాళిఁ బిలువ,
నుఱక పువ్వులవిల్తు నొకజాత్తుఁ గొన్న
చుఱుకుమాపులకన్ను చోద్యమై మెఱయఁ,
దనర నేనుఁగుమోము తనయునిఁ గన్న
ననజాక్షి దాపలివంక శోభిల్ల, 2570
మీఱి మువ్వన్నెల మెకము పైతోలు
చేలఁ గట్టినకాసెచెఱఁగు దూలాడఁ,
బోఁడిగా మెఱుఁగులపోల్కి దీపించు
మూఁడుముల్కులవాలు ముష్టిచే నమర
వెస ఖణిల్లున ఱంకె వేసి కుప్పించు
బసవరాయని నెక్కి, పార్శ్వభాగమునఁ
బాలును నీరు వేర్పఱుచువాహనపు
వేలుపు డగ్గఱి వింజామ రిడఁగఁ,
దివిరి నెమ్మదిఁ దూర్పు దెస వేలురాజు
ధవళాతపత్రంబు ధరియించి నడువ, 2580
మొట్టి వేల్పులఁ గొట్టి మొనవీఁచబిరుదు
పట్టంబువీరుండు పడవాలు గాఁగఁ,
గిన్నర గంధర్వ గీర్వాణ యక్ష
పన్నగవరులునుఁ బ్రమథులుఁ గొలువ,
శుక కుంభసంభవ సుబల కణ్వాది
సకల సన్ముని గణ సంస్తుతు లెసఁగ,
ననుపమ భూతి లి ప్తావదా తాంగ

మువ్వన్నెల మెకముతోలుచేల = పెద్దపులితోలు వస్త్రముతో. పాలు...వేలుపు=హంసవాహనుఁడైన బ్రహ్మ. బిరుదు పట్టంబు వీరుఁడు=గొప్ప కత్తిగలవాఁ డగు కుమారస్వామి. పడవాలు = సేనాపతి. కుంభసంభవ=అగస్త్య. అవదాత=తెల్లని.

జనిత నిర్మలకాంతి చంద్రికవలన
నయ మార నఖిల విజ్ఞాని విశాల
నయనోత్పలముల కానంద మెసంగఁ, 2590
బరమయోగీంద్రులు భావంబునందుఁ
బరికించి కానని పరమాత్మమూర్తి
యావేళఁ దనకుఁ బ్రత్యక్షమై 'వేఁడు
భూవర.' యనినఁ;—నద్భుతముఁ దత్తఱము
భయము సంభ్రమమును భక్తియు నయముఁ
బ్రియమును బెనఁగొనఁ, బెల్లుగా మేనఁ
బులకలు గొబ్బునఁ బొడమ, నానంద
కలితాశ్రుకణములు గన్నులఁ దొరఁగ,
నవనిఁ జాఁగిలి మ్రొక్కి, యడుగుల కెరఁగి,
సవినయంబుగఁ గరజలజముల్ మొగిచి, 2600
'కాలకంధర, లయకాలాగ్నిరుద్ర
కాలసంహార, మహాకాళీనివాస,
వాసుదేవప్రియ, వాసుకివలయ,
వాసవార్చిత, కృత్తివాస, మహేశ,
నాగశోభితమస్త, నాగాసురారి,
నాగ నాగాంతక నాగేంద్ర వంద్య,

చంద్రిక = వెన్నెల. కాలకంధర = నల్లని కుత్తుకగలవాఁడా. కాలసంహార=యముని గొట్టినవాఁడా. వాసవార్చిత = ఇంద్రునిచేతఁ బూజింపబడినవాఁడా. కృత్తివాస=తోలువలువవాఁడా. నాగశోభితమస్త=పాముచే ప్రకాశించుచున్న శిరముకలవాఁడా. నాగాసురారి= గజాసురుని శత్రువా. నాగనాగాంతకనాగేంద్రవంద్య=పాములకును ఆదిశేషునికి గరుడునికిని వాసుకికిని వందింపఁదగినవాఁడా.

కమలాసనస్తుత్య, కమలాప్తనేత్ర,
కమలారి సురసరిత్కమలకపర్ది
గిరిశరాసన, రౌప్యగిరి శృంగనిలయ,
గిరికన్యకాప్రియ, గిరిభేది జనక, 2610
వేదమస్తకముల వెలయునీదివ్య
పాదపద్మములు నా ఫాలంబు సోఁక
నరయఁ గృతార్థుండ నైతి లోకముల,
దురితంబు లన్నియుఁ దొలఁగింపఁ గంటి.'

—శివాదులు వరము లిచ్చుట.—

నని పెక్కుభంగుల నభినుతి సేయ,
జననాథుకలనఁ బ్రసన్నుఁడై శివుఁడు
'రాజేంద్ర, నీకంటెరాజు నాయేలు
నీజగంబులలోన నెవ్వఁడు లేఁడు.
మేలు నీసత్యంబు! మేలు నీ తెంపు!
మేలు నీధైర్యంబు! మెచ్చితి. నడుగు 2620
వరము లే మఁటు, వేఁడు వలసిన' ననుచుఁ,
గరమున మే నంటి గారవం బమరఁ

కమలాసనస్తుత్య = బ్రహ్మకు స్తోత్రము సేయఁదగినవాఁడా. కమలాప్తనేత్ర = సూర్యుఁడు కన్నుగాఁగలవాఁడా. కమలారి = చంద్రుఁడును - సురసరిత్కమల = గంగానది తామరలును - అనువాని తోడి - కపర్ది = జటాజూటముగలవాఁడా. గిరిశరాసన = కొండయే విల్లుగాఁగలవాఁడా. రౌప్యగిరిశృంగనిలయ = వెండికొండశిఖరము వాసస్థానముగాఁగలవాఁడా. గిరిభేదిజనక = క్రౌంచపర్వతమును భేదించిన కుమారుని తండ్రీ. వేదమస్తకములన్ = వేదశిరస్సులగు నుపనిషత్తులందు. జననాథుకలనన్ = రాజునందు. ఏమి అంటు = ఏమికావలసినను.

కలకంఠములచాయ గల తనకూర్మి
కలకంఠిపంక్తి గడకంటిమాపు
నిగిడింపుటయు, సిగ్గు నెక్కొని విభుఁడు
* మొగము వ్రాలఁగ వైచి మునుకక యున్న;
వానితలంపు భావంబున నెఱిఁగి
యానీలకంధరుం డనియె నవ్వుచును:—
‘ సొదల నీఱలఁది, యచ్చుగఁ దోలు గప్పి,
పొదివి నిచ్చలు బహుభూతముల్ గొలువ, 2630
నీ వల్లకాటిలో నిటువిహరింప,
నావంటివాఁడ వైనాఁడవు నీవు.
ఇది గాధిపుత్త్రు మహేంద్రజాలంబు.
విదితంబుగా నీకు వివరింతు వినుము.
మసనంబు గాదిది మఖశాల గాని,
యెసఁగు శల్యములు గా విధ్మముల్ గాని,
పడినపుఱ్ఱెలు గావు పాత్రలు గాని,
యడవునెత్తురులు గా వాజ్యంబు గాని,
మొలయుకొఱ్ఱులు గావు యూపముల్ గాని,
తలవెండ్రుకలు గావు దర్భలు గాని; 2640
వెఱవక నిన్నేలు వీరబాహుండు
మఱియూఁ గాలుఁడు గాని మాలఁడు గాఁడు,
వినుము నీకూర్మి దేవిని నేలువాఁడు
కలఁగక కపటమార్గమునఁ జరించు

కలకంఠ = కోకిలములు. కలకంఠి = మధురవాణి-సుందరి యనుట.
మునుకక = ఉత్తరము చెప్పక. సొదలనీఱు = చితియందలి బూడిద.
మసనంబు = వల్లకాఁడు. మఖశాల = యజ్ఞశాల.

---

* ‘మునుకకయున్న.’

కలిరాజు గాని తాఁ గాఁడు బ్రాహ్మణుఁడు.
మఱి నింక నీ కనుమాన మేమిటికి
ధృతిఁ జూడు. మ'ని దివ్యదృష్టి నిచ్చుటయు;
నంతయు విస్మయం బడఁగ వీక్షించి,
సంతోషమునఁ బొంది సతియును దాను
నొక్కట సాష్టాంగ మొనరించి, భక్తి 2650
నెక్కొనఁ 'బరమేశ, నీప్రసాదమున
నరిగె దుర్మోహమదాంధకారంబు,
పరఁగె సమ్యగ్జ్ఞాన భాస్కరోదయము;
ఈభవబంధము లిన్నియుఁ బాపి,
నీ భక్తుగా నేలి నీ సేవ యొసఁగి,
నన్ను మన్నింపవే నమ్రవిధేయ,
నన్ను రక్షింపవే నాగకేయూర;
నీకు మ్రొక్కఁగఁ గంటిఁ, నినుఁ జూడఁ గంటిఁ,
బ్రాకటంబుగ జన్మఫల మబ్బె నాకు.
నిందు నెమ్మది నిన్ను నిలుపుట దక్క 2660
నొందువరంబు నే నొల్ల నీ యాన.'
యనః— నప్పుడా రాజార్ధాంగలక్ష్మిఁ
దనకృపాదృష్టిఁ గాత్యాయని చూచి
'రా. చంద్రమతి పతివ్రత వౌదు వీవు
నీచరిత్రంబు వర్ణింప నచ్చెరువు?
సుదతి నీమంగళసూత్రంబు గాదె
పదివేలబాములఁ బాపె నీపతికి?
సౌభాగ్యవతివి గా సకలసామ్రాజ్య
వైభవంబుల మించి వసుధ నేలుచును
పెద్దగాలమునకుఁ బ్రియుఁడును నీవు 2670

నెద్దిక వచ్చి మాయొద్దనే యుండుఁ.'
డని సంస్తుతించి 'నీ వడిగినవరము
కొను మిత్తు' ననిన; నక్కొండరాచూలి
పదముల వ్రాలి, 'భూపాలబాలకుని
బ్రదికించి వానిందఁ బాపి రక్షింపు,
సకల జగన్మాత శాంభవి.' యనుడు,
వికసితవదనారవింద యై గిరిజ
'నీ చిత్తశుద్ధికి నెంతయు మెచ్చితిని.
రాచపాపఁడు మున్ను బ్రతుకు, లోహితుని
ప్రాణ మిచ్చితి, వారు పంపుమ.' ననిన; 2680
మాణిక్య కీలిత మంజు మంజీర
కంకణ కింకిణీ కాంచన వలయ
ఝంకృతు లొలయ, వజ్రపుటంటుజోడు
తళుకులు మెఱుఁగుటద్దంపుఁ జెక్కుల్లఁ
దళుకు దళుక్కని తఱచుగా మెఱయఁ,
గదలు బంగారు చిల్కుల రావిరేక
పొదలి వెన్నుదుట సొంపుగ నటియింప,
గోమేధికపుఁ బులిగోరు నేవళము
ప్రేమమై నురమునఁ బెనఁచి తూఁగాడఁ,
బాఁగ మంగగముల పచ్చని డాలు 2690
బెగసి ముద్దుల వ్రేళ్లఁ బెనఁగ, నేతెంచు
సుతు లోహితాస్యునిఁ జూడ నాచంద్ర
మతికిఁ జన్నులు సేఁపె. మమత నాయింతి
యానందబాష్పంబు లందంద రాల
గా నక్కుతో నొత్తి కౌఁగిటఁ జేర్చి,

*పులిగోరు నేవళము=పులిగోళ్లు గల హారము. డాలు=కాంతి.

—కౌశికుఁడు హరిశ్చంద్రునికి మరల రాజ్యము నిచ్చుట.—

ముద్దాడు చుండ;— నప్పుడు కౌశికుండు
తద్దయు లజ్జించి, తల వంచుకొనుచుఁ,
గడుఁ జిన్నఁబోయి, యాగ్రహ మెల్లఁ బోవ
విడిచి, శంకించుచు, వెఱఁగూని మునిఁగి,
'తప మను తనమూలధనము ప్రతిజ్ఞ 2700
నెపమునఁ జెడి పోయె నేఁడు నా కకట!
పాకశాసనుఁ డేల ప్రశ్న గావించె?
నాక్రియ మును లెల్ల న ట్లూరకుండఁ,
బాఱెడిబండ్లకుఁ బదములు సాఁచు
వీతిఁడిపగిది వివేకంబు మాలి,
పని లేనిజగడంబు పైకి రాఁ దిగిచి,
యనఘు వసిష్ఠ మహామునిసింహుఁ
గలఁచి నా దెస కేల గవియించుకొంటి?
వల దని సురలైన వారింపరైరి!
జగతిలోపల హరిశ్చంద్రభూవిభుఁడు 2710
పొగడొంద నేమి? తాఁ బొగడొందఁ డేమి?
బొంకకుండిన నేమి? బొంకిన నేమి?
కింకిరిపడి పరికింప నా కేల?
నేలకు నింగికి నెఱి సూత్ర పెట్టఁ
జాలెడు నా బుద్ధి సమసె నే' మనుచు,
వాగి క్రేటు దప్పటయును ద్రోహ రవెడు
పగిది, సన్నిధి నైన భర్గాది సురులఁ

వీతిడిపగిది=వెఱ్ఱివానివలె. కింకిరిపడి=అసూయపడి. ద్రోహరు=నరుపాప్రాగము.

కని మ్రొక్కి, పార్థివుఁ గౌఁగిటఁ జేర్చి,
మనమున హర్షించు మాటలు పలికి,
'బడలితి వెంతయు భానుకులేశ, 2720
జడమతిఁ బూని నీ సత్యంబు పెంపు
* సొలయక నొరసి నేఁ జూచుట కిట్లు
నలఁకువఁ బొందించి, నాతిని నిన్ను
వేవేల విధముల వెతలఁ గుందించి,
కావరంబునఁ జాలఁ గల్ల చేసితిని.
నోలతి నా తప్పు లోఁగొని, మనసు
జాలిఁ బో విడిచి, యీ సామ్రాజ్యలక్ష్మి
నెమ్మదిఁ గైకొని నెఱి మహీప్రజల
నిమ్ముల రక్షింపు మిఁక.' నన్న ;—నవ్వి
"యకట మునీంద్ర, యిట్లానతీఁ దగునె? 2730
సకల జగన్నుతి చదతుండ వీవు.
నీ కేటి తప్పులు? నిఖిల లోకముల
నీకతంబున మించె నేఁడు నాకీర్తి:
ఘనమైన నీ యనుగ్రహమునఁ గాదె
చనుదెంచె ననుఁ బ్రోవఁ జంద్రావతంసుఁ?
డీ దేవతలు మును లీ యోగివరులు
నీ దయఁ గాదె మన్నించిరి నన్నుఁ?
జల్లనినీకటాక్షంబు నామీఁద
నుల్లంబులో మోద ముప్పొంగఁ జేసెఁ,
బరితాపముల నెల్లఁ బాపె, సౌఖ్యములఁ 2740
బురికొల్పె. నింక నో మునిచంద్ర, నిన్ను
వెఱచుచు నొకమాట వేఁడెద నేను.

'* సొలవక.'

మఱచియు రాజ్యంబు మరలఁ గొమ్మనకు.
'మెలమిలో మున్నొక్కఁ డిచ్చినదైన,
బొలుపొందఁ దా దార వోసినదైన,
నూది మోపెడు నంత చోటు నాభూమి
లే దని కడపిన, లెక్కింప, వాఁడు
ఘనతర మగునరకమున వేయేండ్లు
మునుఁగుచుఁ గ్రిమిరూపమున వసియించు.'
ననుధర్మశాస్త్రవాక్యార్థంబు గొంత 2750
మనమునఁ దలపోయుమా మునినాథ.
యేకాతపత్రమై యొసఁగు నీవసుధ
నీ కిష్ట మగువారి నిలిపి యేలింపు."
మనుటయు 'మే లయ్యె నట్ల చేసెదను.
జననాథ నాకు నీ సకలరాజ్యంబు
నీచేత నేలింప నిక్కంబు వేడ్క
నా చిత్తమునఁ జాల ననిచిన దిపుడు.
బొంకితి నని పొమ్ము, పో కున్న నట్టి
శంకలు మాని నా జాడనే రమ్ము.
దేవేంద్రుఁ డాదిగా దేవసంఘములు 2760
నా వామదేవాదు లైనసన్మునులుఁ
జెవులార విన మున్ను చేసినప్రతిన
శివశివ! తప్పునే? చెచ్చెర నిన్ను
నిలఁ గొంతకాలంబు నేలింతు ననుచుఁ,

రు: నూధి మోపెడునంతచోటున్ = ఎంత కొంచెె భాగము నయినను. ఆభూమిన్ = ఆయిచ్చినభూమిలో. లే దని = ఇయ్య లే దని - లేక - ఇచ్చినదానిలోనిది కా దని. కడపినన్ = అపహరించినయెడల.

బలికితి వందారకఁ బాలింపు వసుధ
మఱి మీఁద దేవేంద్రుమాఱట గద్దె
నెఱి నెంతగాలంబు నిలుపుదు వంటి,
వంతకాలము నుండు మమరలోకమున.
వింత గా దీమాట. విశ్వేశువాన.'
నావుడు నొం డాడ నలికి భూనాథుఁ 2770
'దేవంటి నేదోష మెసఁగునొ' యనుచుఁ,
జింతించు చున్నంత;—శిష్యులు గొలువ
సంతోషచిత్తుఁ డై చయ్యన వచ్చి
తనతేజ మెల్లెడఁ దనర వసిష్ఠుఁ
డనుపమభక్తి భర్గాదిదేవతలఁ
గని, మ్రొక్కి, ప్రస్తుతిఁ గావించి, యుష్ణ
దినకులాధీశుని నీక్షింప; నృపుఁడు
మ్రొక్కి చేతులు మోడ్చి 'మునినాథ, నీవు
మిక్కిలి కరుణ నామీఁదఁ గావించి,
తొడిఁబడఁ బరుసంబుతో నిన్ను సోకి 2780
కదుకడి మేల్మి బంగార మైనట్లు
లీలని నన్నుఁ బరీక్షింపఁ జేసి
ఖ్యాతి నొందించితిఁ గాదె. నీ విపుడు
ఘన తపోధనుఁ డైన గాధేయు తలఁపు
మనమున నెఱిఁగి, సమ్మతిఁ బ్రోవ నిందు
వచ్చితిఁ గాన, జీవము వచ్చె నాకు.
నచ్చుగా మీతలం పాన తీ వలయు.'
ననిన;—హరిశ్చంద్రు నావసిష్ఠుండు
గనుఁగొని తనపెంపు గాన రాఁ బలికె.—

భర్గ=శివ. పరుసంబుతోఁ = స్పర్శవేదితో.

'జగతి నిక్ష్వాకువంశజులసత్కీర్తి 2790
మిగులంగ నీచేత మెఱుఁగు వాటిల్లె.
నా పురోహితుఁ డని నను బెద్దఁ జేసి
నా పూన్కి చెల్లించినాఁడ వీ వనఘ.
ఇట్టిసత్యవ్రత మిట్టియౌదార్య
మిట్టితెంపును గాన మెవ్వరియందు.
చెలిమినోఁ గౌశికుం డేపని పనిచె
నలవడఁ గావింపు మనియె వాఁడెఁపు.'
నావుడుఁ దనగురుసాధువాక్యములఁ
ద్రోవక గాధిపుత్త్రునిమాట నేయు
నమమతించె నరేంద్రుఁ, డట శివశక్ర 2800
వనజాసనుల మునివరుల పంపునను
దివ్యగంధంబుల దివ్యమాల్యముల
దివ్యభూషణముల దివ్యాంబరములఁ
గులపతితోఁ గూడఁ గువలయేశ్వరుని
చెలిమి నచ్చర లెల్ల నెమ్మిఁ గైసేయ
నాసమయమునఁ బూర్వాద్రిశృంగాభ
భాసురం బగు చున్న భద్రపీఠమున
రమణీయ మగు హేమరత్నకుంభముల
నమరనదీజలం బమరఁ దెప్పించి
శ్రీకరంబుగ నభిషేకంబు చేసి 2810
'శ్రీకంఠకరుణావిశేషంబువలన
ధరణీతలం బెల్లఁ దగ నేలు.' మనుచుఁ
గర మొప్పఁ బట్టంబు గట్టి రావేళఁ.
గమలాసనుం డాదిగా మునివరులు

సత్కీర్తి=మంచియశస్సును నందు. అమరనదీ=గంగా.

నముగ దీవించి మంత్రాక్షత లిడిరి.
తిరముగా ఘోషించె దేవదుందుభులు,
పొరిఁ బొరి వర్షించెఁ బుష్పవర్షములు,
పాడిరి గంధర్వభామిను లెలమి,
నాడిరి వేడుక నప్సరస్త్రీలు,
చల్లనై విభుమీఁదఁ జందనానిలము 2820
నుల్లంబు వికసింప నొయ్యన నొలసెఁ.
బరమేశుఁ డప్పు డాపార్థివేశ్వరునిఁ
బరఁగ దీవించి, 'నీపట్టణంబునకు
భూనుతవైభవంబున నేఁగు.' మనుచుఁ,
దానును సురలు నంతర్ధాన మాయె.

—. హరిశ్చంద్రుఁ డయోధ్య కేఁగుట .—

అంత నావృత్తాంత మానారదుండు
వింతగాఁ జెప్పిన విని సత్యకీర్తి,
యానందరసభరితాత్ముఁడై యపుడు
భూనాయకుని రాక పురిఁ జాటఁ బనిచె.
నావార్త వీనుల కమృతమై సోఁక 2830
వావిరిఁ దమతమవాడవాడలను
బురిగొన్న సంభ్రమంబునఁ బౌరులు
పరువడి బహువిధధవళమాలికలఁ
దనరు ముంగిళుల ముందటిహజారములఁ
గనుపట్ట నగరుపంకంబునఁ బూసి
సిరిగంధమున నోలిఁ జిగురొప్పఁ జల్లి,

పరువడిన్ = క్రమముగా. అగరుపంకంబునన్ = అగరుగంధపుఁ బూఁతతో. ధవళమాలికలన్ = ఇండ్లవరుసలయందు. గంధమునన్ = శ్రీగంధముతో.

సురుచిరకర్పూరసూత్రముల్ నిగుడఁ
బలుచనిచాఁదున బట్టెలు దీర్చి
ధళధళ మెఱయుచిత్తరువు వ్రాయించి,
కర మొప్పఁ గమ్మని కస్తూరి నలికి,
సరసమౌ పన్నీట జలకముల్ సల్లి,
యాలయంబుల నెల్ల వాణి ముత్తెముల
లీలమై రంగవల్లిక లొప్పఁ దీర్చి,
ప్రమద మారఁగ నెఱపట్టుఁబుట్టములఁ
గమనీయ మగు మేలుకట్లు గట్టించి,
తావు మంజిష్ఠ పుట్టములు తేరులను
ఠీవి మీఱఁగ సంఘటించి, కుంభములఁ
జెలు వారఁగా వన్నెచీరలు గట్టి,
కలువడంబులు గట్టి, కాంచనదండ
కలితపతాకలు గ్రందుగా నెత్తి, 285
విలసిల్లఁగాఁ బురవీథి మార్గముల
స్ఫురదురుకాంచనపూర్ణకుంభములఁ
బరువడి నెత్తి, పుష్పంబులు నెరపి
ప్రవిమలరత్న దర్పణతోరణముల,
రవిదీప్తులకును మార్పడ నమరించి;
కర మిట్లు పురము శృంగారించి. రంత.—
నరయంగ వివిధవాద్యంబులు మ్రోయఁ,
జేరులఁ గరులను దేశాలిభటుల
శూరుల వీరులఁ జాట్టాల హితుల

రంగవల్లికలు=ముగ్గులు. పుట్టముల్=వలువలనో. తావుమంజి(ష్ఠ) =చక్కనియెఱుపు. కలువడంబులు=బంగారు కలువపూదండలను. దేశాలి=నానాదేశపు(?)

దొరల సామంతుల దుర్గాధిపతుల 2860
సగుణుల సత్కవీశ్వరులఁ బాఠకుల
నందఱఁ దోడ్కొని, యాసత్యకీర్తి
వందిమాగధజయధ్వను లుల్లసిల్ల,
నెదురుగా నేఁగి, యాయినకులేశ్వరుని
పదపంకజములకు భక్తితో మ్రొక్కి
యొనరఁ జేతులు మోడ్చి, 'యో హరిశ్చంద్ర,
దినకరవంశ ప్రదీపక, నీకుఁ
బ్రతిసేసి కొనియాడ రాజులు గలరె?
సతత సత్యవ్రతాచార సంపదలఁ
దొడరి వసిష్ఠునితో వాయిడించి 2870
తడయక తన ఘోరతపము పెంపునను
బడయ దుర్లభ మైన బ్రహ్మఋషిత్వ
మడఁగంగఁ గైకొని యఖిలలోకములఁ
బొగ డొందు కౌశికముని వెఱఁగంద.
నెగడించి మించితి నీ సత్యమహిమ.
వసుమతీవల్లభ వన్నె కెక్కించె,
నెగడె నీకతమున నీవంశ మెల్ల.
సన్నుతం బైననీసామ్రాజ్య లక్ష్మిఁ
బన్నుగాఁ గైకొని ప్రజలఁ బాలింప
విచ్చేయుఁ డిఁక.' నని విన్నవించుటయు; — 2880
నచ్చుగా దరహాస మల్లన నెలయ
సమయోచితప్రియ సంభాషణములఁ
గోమరారఁగ మంత్రిముఖ్యుని నాదరించి,
సన్నుతకాంచనాచలమును బోలె
నున్నతం బై మించు నొకరథం బెక్కి,

చతురంగబలము లసంఖ్యలు గొలువ,
మితి లేని వాద్యముల్ మిన్నంది మ్రోయ,
మానిత మాగధ మధుర గానములు
వీనుల కింపుగా విలసిల్లి పొలయఁ,
దలకొని వందిబృందములు నుతింపఁ,
జెలఁగి పుణ్యాంగనల్ సేసలు చల్ల,
వెన్నెల వెదచల్లు వింజామరములఁ
బన్నుగా దగ్గతి భామలు వీవ,
వాలాయఁగన్నుల వారకామినులు
లీలమైఁ బసిఁడిపళ్లెరములలోనఁ
గమనీయ మణిదీపకళికలు మెఱయ
నమరించి-మెయి దీఁగె లల్లన పొలయ
ఘనకుచంబులు చిక్కఁ- గరములయుములు
గనుపట్ట-దరహాసకాంతులు నిగుడఁ-
గలికిచూపుల మించుగములు రాణింప -
నిలిచి నివాళింప, నిండారువేడ్కఁ
బురముఁ బ్రవేశించి, భూప్రజ లెల్ల
బరువడి జయ పెట్టఁ బార్థివేశ్వరుఁడు
వసుమతి నిజరాజ్య వైభవలీల
యొసగంగఁ జిరకాల మేలుచు నుండె.—
ననుచు మార్కండేయుఁ డాధర్మజునకుఁ
దెమపొంద మున్ను సెప్పిన మార్గమునను
సత్యసంధుఁడు హరిశ్చంద్రునిచరిత
నిత్యసత్కీర్తులు నెగడ రచించి
భ్రమరా ప్రసాద సంప్రాప్త కవిత్వ
సుమహిత సామ్రాజ్య సుఖపరాయణుఁడు

చతుర సాహిత్య లక్షణ చక్రవర్తి
ప్రతివాది మదగజ పంచాననుండు
మతిమంతుఁ డయ్యలమంత్రి పుంగవుని
సుతుఁడు గౌరనమంత్రి సుకవిశేఖరుఁడు
కవు లెన్న నుత్తరకథ రచియించె.
ఎవరు పఠించిన, నెవ్వరు వినిన,
జనులకుఁ బుణ్యముల్ సమకూడు సిరులు,
మునుముగా నాయుష్యములు గొనసాఁగు.
దాముఁ బుత్త్రులు నన్నదమ్ములు సఖులుఁ 2920
దామగతంప రై ధరణిఁ బెక్కేండ్లు
వేమాఱు నోములు వెలయఁ బండింప
సేమ మేర్పడ [illegible] జరియించుచుందురు.

హరిశ్చంద్రోపాఖ్యానము

పంచాననుండు = సింగమైనవాఁడు. పుణ్యముల్ సిరులు = పుణ్యము లయినసంపదలు. మునుముగాక = దీర్ఘముగా.

శోధనపత్రము.

పుట.	పంక్తి.	అసాధువు.	సాధు
15	285	జ్జగల.	జజ్జల.
20	400	మాఱి.	మరి.
228	శీర్షిక.	పట్టిచ్చు ఇటు.	పట్టి ఇచ